Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 | సంచిక : 09 | పేజీలు 8 | వెల : 5 | బుధవారం 25 జూన్ 2025

ఉత్తేజిత దినపత్రిక
ఎడిటర్ : చంద్ర శేఖర్ యం
అక్షరాన్నే ఆయుధంగా మలుచుకున్న పత్రిక




వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

16వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉత్తేజిత దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

జన వాక్కులే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉత్తేజిత దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| | |
|---|---|
| బ్యాక్ కవర్ పేజీ మల్టీకలర్ : 50,000/- | బ్లాక్ & వైట్ పేజీ |
| ఇన్నర్ మల్టీకలర్ పేజీ : 20,000/- | బ్యాక్ పేజీ : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజీ : 70,000/- | ఇన్నర్ పేజీ : 20,000/- |
| | ఫ్రంట్ పేజీ : 30,000/- |

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉత్తేజిత తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.





# బనకచర్లతో తెలంగాణకు నష్టం లేదు

దీనిపై దుష్ప్రచారాన్ని అడ్డుకోవాలి

తెలంగాణ వాడుకోగా మిగిలిన నీటినే వాడుకుంటాం

తెలంగాణ అనేక ప్రాజెక్టులు కడుతున్న అడ్డుకోవడం లేదు

కేబినేట్‌లో సిఎం చంద్రబాబు వెల్లడి

అమరావతి: పోలవరం బనకచర్లపై తెలంగాణ నేతలు అందరూ మాట్లాడుతున్నారని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. తెలంగాణ కేబినెట్‌లో బనకచర్లపై వాళ్లు డిస్కస్ చేశారని అన్నారు. ఏపీ కూడా మన వాదనలు వినిపించాలని సూచించారు. తెలంగాణ వాళ్లు అనుమతి లేని ప్రాజెక్ట్‌లను కూడా కడుతున్నారని సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. ఇంకా చాలా ప్రాజెక్ట్‌లను వాళ్లు కడుతున్నారని తెలిపారు. తెలంగాణ వాడుకోగా మిగిలిన నీళ్లను మాత్రమే కదా ఏపీ వాడుకునేదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. తెలంగాణ నేతలు బనకచర్లపై రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. వరద జలాలను మనం వాడుకుంటామని.. ఈ విషయాన్ని ప్రజలకు అర్థమయ్యే రీతిలో కూటమి నేతలు చెప్పాలని ఆదేశించారు. పోలవరం - బనకచర్ల ప్రాజెక్ట్‌పై మనం దశల వారిగా ముందుకు వెళ్తామని సూచించారు. ఆ తర్వాత కేందప్రభుత్వం ఏం చెబుతుందో దాని ఆధారంగా మనం నిర్ణయం తీసుకుందామని వివరించారు. ఈ ప్రాజెక్ట్‌లు ఎప్పుడూ శంకుస్థాపన చేస్తామనేది త్వరగా నిర్ణయించాలని మంత్రి లోకేష్ అన్నారు. పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్ట్‌కి అవసరమైతే కేంద్ర ప్రభుత్వ జోక్యం కూడా అవసరమని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ విషయం అర్థమయ్యేలా చెప్పేందుకు అవసరమైతే కేంద్రం ద్వారా ఓ సమావేశం ఏర్పాటు చేద్దామని చెప్పారు. సున్నితమైన పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్ట్‌పై నేతలు పూర్తి అవగాహనతో జాగ్రత్తగా మాట్లాడాలని దిశానిర్దేశర చేశారు. పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టుపై తెలంగాణకు ఉన్న అనుమానాలను నివృత్తి చేయాలని సీఎం చంద్రబాబు మంత్రులు, నేతలకు సూచించారు. ఈ ప్రాజెక్టు ద్వారా వరద జలాలే వాడుకుంటున్నట్లు చెప్పారు. ఈ ప్రాజెక్టు వల్ల తెలంగాణకు ఎలాంటి నష్టమూ లేదని అన్నారు. సచివాలయంలో రాష్ట్రమంత్రివర్గ సమావేశం ముగిసింది. మొత్తం 42 అజెండా అంశాలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అనంతరం రాజకీయ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. 'తెలంగాణలో అనుమతులు లేకుండా ఎన్నో ప్రాజెక్టులు చేపట్టినా అభ్యంతరం చెప్పలేదు. పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టుపై నేతలంతా మాట్లాడాలి. కేవలం రాజకీయం కోసమే తెలంగాణలో కొందరు అభ్యంతరాలు చెబుతున్నారు. ప్రజలకు వాస్తవాలు వివరించాల్సిన బాధ్యత మంత్రులు, నాయకులపై ఉంది.' అని అన్నారు. అమరావతిలో మలివిడత భూసేకరణపై మంత్రివర్గంలో చర్చ జరిగింది. తొలివిడత నిబంధనలే మలివిడతకూ వర్తింపజేయాలని నిర్ణయించారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాలను ఇన్‌ఛార్జి మంత్రి నేతృత్వంలో జిల్లాస్థాయిలో నిర్వహించాలని కేబినెట్ నిర్ణయించింది. ఆ తర్వాత నియోజకవర్గ స్థాయిలో కార్యక్రమాల నిర్వహణకు ఆమోదం తెలిపారు. ఏడాదిలోగా రెవెన్యూ సమస్యలన్నీ పరిష్కరించాలని సీఎం తేల్చి చెప్పారు. సాంకేతిక సమస్యల సాకుతో దాటవేత ధోరణి సరికాదని, ఇబ్బందులుంటే తనతో మాట్లాడవచ్చన్నారు. రెవెన్యూ సమస్యలపై తరచూ అడుగుతూనే ఉంటానని గట్టిగా చెప్పారు. కూటమి ఏడాది విజయాలు ఇంటింటికీ తీసుకెళ్లే కార్యాచరణ రూపొందించామన్న సీఎం.. జులై 1 నుంచి ఎమ్మెల్యేలు ఆ బాధ్యత తీసుకోవాలన్నారు. జిల్లా స్థాయిలో ఏడాది పాలనపై జిల్లా ఇన్‌చార్జి మంత్రి సమావేశం పెట్టాలని కోరారు.



2లో..

## జగన్ కారణంగానే సింగయ్య మృతి

వీడియో నిజాలను తప్పపట్టడం దారుణం

కాంగ్రెస్ బలోపేతం అందరికీ అవసరం

జిల్లా పర్యటనలో పిసిసి చీఫ్ షర్మిల



## సైబర్ నేరగాళ్ల ఉచ్చులో టెక్కీ

తిరుపతి: సైబర్ నేరగాళ్లు రోజురోజుకు రెచ్చిపోతున్నారు. పోలీసులు ప్రజల్లో అవగాహన పెంచుతూ అప్రమత్తం చేస్తున్నప్పటికీ సైబర్ నేరగాళ్ల వలకు చిక్కుతున్నవారి సంఖ్య పెరుగుతూనే ఉంది. తిరుపతిలో ఓ సాఫ్ట్ వేర్ ఉద్యోగి సైబర్ నేరగాళ్ల వలలో పడి భారీగా సొమ్ము పోగొట్టుకున్నాడు. ఇందుకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి. తిరుపతి రురల్ పోలీస్ స్టేషన్ పరిధిలో వర్క్ ఫ్రమ్ హోమ్ లో భాగంగా ఇంటి నుంచే పని చేస్తున్న ఓ సాఫ్ట్ వేర్ ఉద్యోగి సైబర్ నేరగాళ్ల మాయమాటలు నమ్మి రూ. 2 లక్షల 18 వేలు పోగొట్టుకున్నాడు. మొదట పార్ట్ టైం జాబ్ అంటూ బాధితుడికి వాట్సాప్ లో మెసేజ్ చేశారు కేటుగాళ్లు. కొన్ని లింకులు పంపి వాటికి రేటింగ్ ఇస్తే డబ్బులు ఇస్తామంటూ నమ్మించారు.అలా కొంత డబ్బులు ఇచ్చి తర్వాత పెట్టుబడి పెడితే లాభాలు వస్తాయంటూ ఆశ చూపారు కేటుగాళ్ళు.

2లో..

## రాజధాని అమరావతిలో మరో 44వేల ఎకరాల సేకరణ

గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్.. విద్యా సంస్థలు.. ఆస్పత్రుల నిర్మాణం

భూమి ఇచ్చే వారికి మెరుగైన ప్యాకేజీ ఇచ్చేలా చర్యలు

జీఏడీ టవర్.. హెచ్‌వోడీ టవర్.. నిర్మాణాలు

ఎన్సీసీ షాపూర్‌జీ పల్లంజీకి, ఎల్ అండ్ టీకి టెండర్ ఆర్డర్

అమరావతిలో స్టార్ హోటల్ నిర్మాణానికి ఆమోదం

స్వర్ణాంధ్ర పి4పై త్వరలో కమిటీలు ఏర్పాటు

పోలవరం ప్రాజెక్ట్ 2027లో పూర్తి అయ్యేలా చర్యలు

కేబినేట్‌లో పలు నిర్ణయాలు..వెల్లడించిన మంత్రి పార్థసారథి



2లో..

## వైకాపా నేత మనవడికి జగన్ అన్న ప్రాసనం

వైసిపి కార్యాలయంలో సందడిగా వేడుక

## గాంధీభవన్‌లో వాడీవేడిగా పిపిసి సమావేశం

లోక్ల బాడీ ఎన్నికలపై ప్రధానంగా చర్చ



2లో..

# రైతులే మా ప్రథమ ప్రాధాన్యం

వ్యవసాయాన్ని పండగ చేసి చూపిస్తున్నాం

9 రోజుల్లో 9 వేలకోట్ల మొత్తాన్ని రైతుల ఖాతాల్లో జమ

కెసిఆర్ ఎగ్గొట్టిన 7వేల కోట్లను కూడా జమచేసి చూపాం

సన్నవడ్లకు 500 బోనస్ ఇస్తామని ఇచ్చిన ఘనత మా ప్రభుత్వానిదే

బనకచర్లకు తలూపిందే కెసిఆర్...దీనిపై అసెంబ్లీలో చర్చకు రావాలి

రైతునేస్తం సభలో సిఎం రేవంత్ రెడ్డి ఉద్వేగపేరిత ప్రసంగం

కేసీఆర్ ఎగ్గొట్టిన రూ. 7 వేల కోట్ల రైతు భరోసా తమ ప్రభుత్వం ఇచ్చిందని అన్నారు. 70 లక్షల మంది రైతుల కళ్ళల్లో సంతోషం చూస్తున్నామని.. రైతుభరోసా కోసం 9 రోజుల్లో రూ. 9 వేల కోట్లు నిధులు రిలీజ్ చేయడం రికార్డ్ అని అన్నారు. 70 లక్షల మంది రైతులకు రైతు భరోసా ఇచ్చామని.. కోటి 49 లక్షల ఎకరాలకు రైతు భరోసా ఇచ్చామని అన్నారు.



## కెసిఆర్ కనుసన్నల్లోనే ఫోన్ ట్యాపింగ్

తమ ఫోన్లు ట్యాప్ చేసినట్లు వాంఙ్మూలం

నత్తనడకన సాగుతోన్న ట్యాపింగ్ కేసు

బిఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య మ్యాచ్ ఫిక్సింగ్

బిజెపి ఎంపి ఈటెల రాజేందర్ ఆరోపణ



2లో..



2లో..

## పెరగనున్న రైల్వే టిక్కెట్ ధరలు

జూలై 1నుంచే అమల్లోకి కొత్త రేట్లు

## కృష్ణా, గోదావరి జలాలపై కుట్రలు



2లో..

ఎపి సిఎం తీరు నమ్మదగినదిగా లేదు

బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి విమర్శలు

## పెరగనున్న రైల్వే టిక్కెట్ ధరలు

### జూలై 1నుంచే అమల్లోకి కొత్త రేట్లు

న్యూఢిల్లీ:రైల్వే ప్రయాణికులకు ఇది షాకింగ్ న్యూస్. జూలై 1వ తేదీ నుంచి రైల్వే టికెట్ ధరలు పెరగనున్నాయి. నాన్ ఎసి మెయిల్/ఎక్స్‌ప్రెస్ ట్రైన్ టికెట్ ధరపై కిలోమీటర్‌కు పైసా, ఎసి తరగతి టికెట్ ధర కిలోమీటర్‌కు రెండు పైసలు పెరుగనుంది. ఈ విషయాన్ని కొన్ని మీడియా సంస్థలు వెల్లడించాయి. దీనిపై అధికారిక ప్రకటన ఇంకా రావాల్సి ఉంది. చాలా రోజుల తర్వాత రైల్వే టికెట్ ధరలు సవరిస్తున్నారు. తత్కాల్ టికెట్ బుక్ చేసుకోవాలంటే.. ఆధార్ అథంటికేషన్ తప్పనిసరని రైల్వే శాఖ ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ మార్పు జూలై 1 నుంచి అమలులోకి రానుంది. దీంతో పాటే సమరించిన టికెట్ ధరలు కూడా అమలులోకి వస్తాయని తెలుస్తోంది. సబర్బన్ టికెట్ ధరలు, 500 కిలోమీటర్ల వరకూ సెకండ్ క్లాస్ ప్రయాణానికి ఈ పెంపు వర్తించదు.. 500 కిలోమీటర్లు దాటితే పైసా చొప్పున చెల్లించాలి. సెలవారీ టికెట్ ధరల్లోనూ ఎలాంటి మార్పు ఉండబోదని సంబంధిత వర్గాలు తెలిపాయి.

## జగన్ కారణంగానే సింగయ్య మృతి

నెల్లూరు: మాజీ సీఎం జగన్ పర్యటనలో సింగయ్య మృతి చెందడం దారుణమని, దీనికి జగన్ బాధ్యత వహించాలని పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల అన్నారు.. జగన్ సైడ్ బోర్డు మీద నిలబడి ప్రయాణం చేయడమే తప్పని... జగన్ షేక్ హ్యాండ్ ఇస్తున్న సమయంలోనే సంఘటన జరిగిందన్నారు. ఫేక్ వీడియో అనడం దురదృష్టకరమన్నారు. జిల్లాలో వైఎస్ షర్మిలా రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆకుతోట గిరిజనకాలనీ నుంచి ఇందిరా భవన్ వరకు ర్యాలీగా వెళ్లారు. గాంధీబొమ్మ సెంటర్ వద్ద వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు షర్మిల. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఏపీలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కావడం అందరికీ అవసరమన్నారు. జగన్ ప్రతీ విషయంలోనూ ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. అధికారంలో ఉన్నప్పుడు జనంలోకి వచ్చిన పరిస్థితి లేదని... ఇప్పుడేమో జనసమీకరణతో బలప్రదర్శన చేస్తున్నారని ్ర÷ర్ అయ్యారు. 'జగన్‌కు నిబంధనలు, ఆంక్షలు ఉండవు.
మూడు బండ్లు అంటే, ముప్పై బండ్లతో వెళతారు. జగన్ మోదీ దత్తపుత్రుడనా? కార్ల కింద మనుషులని నలుపుకుంటూ పోతూ, మానవత్వం గురించి మాట్లాడుతారా? జగన్‌కు అసెంబ్లీకి వెళ్లి సమాధానం చెప్పే దమ్ము లేదు. రుషికొండలని ఎందుకు గుండుగొరిగారు? మద్యపాన నిషేధం చేస్తామని ఎందుకు కుంభకోణానికి పాల్పడ్డారు?' అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. కాంగ్రెస్‌ను నిలబెట్టడానికి తన అవసరం ఉందని పంపించారని తెలిపారు. తనకు, జగన్‌కు ఉన్న విభేదాలు, రాష్ట్ర సమస్యలతో పోల్చితే చాలా చిన్నవన్నారు. జగన్ సీఎం అయిన వెంటనే తమకు విభేదాలు వచ్చాయన్నారు. బీజేపీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ ఒక్కటే పోరాడగలదని స్పష్టం చేశారు. జగన్, వైఎస్ కుమారుడు అయినా మోదీకి దత్తపుత్రుడిగా ప్రతి బిల్లులోనూ బీజేపీకి మద్దతిచ్చారన్నారు. అదానీ, అంబానీలతో పాటు ఎవరికి ఏ మేలు కావాలన్నా చేశారని.. మెడలు వంచుతానని చెప్పి.. తానే మెడలు వంచారంటూ వ్యాఖ్యలు చేశారు. మన రాష్ట్రానికి ఏ మేలూ చేయని పార్టీ బీజేపీ అని విమర్శించారు. పదిహేనేళ్లుగా ఏపీ ప్రజలను బీజేపీ వెన్నుపోటు పొడుస్తుందన్నారు. ఇప్పుడు పోలవరానికి డబ్బులు ఇస్తామంటున్నారని... అయితే పార్లమెంటులో ఒక్క ఎంపీ కూడా పోలవరం ఎత్తు 45 ఉండాలని ప్రశ్నించే వారేలేరన్నారు. న్యూఢిల్లీని మించిన రాజధానిని నిర్మిస్తామన్నారని తెలిపారు. అన్నదాత సుఖీభవ కింద రైతుకి రూ.20వేలు ఇస్తామని, ఇప్పటికీ ఇవ్వలేదని విమర్శించారు. 80 లక్షల మంది రైతులు ఉంటే, 45 లక్షలకు కుదించారన్నారు. కర్నాటక, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాలు మహిళలకు ఉచిత బస్సు బ్రహ్మాండంగా అమలు చేస్తుంటే, ఏపీలో ఇప్పటికీ అమలు కాలేదన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు 50 ఏళ్లకే ఫించను ఇస్తామన్నారని అన్నారు. 'మిమ్మల్ని ప్రశ్నిస్తున్న మా నాలుకలు మందమా? ప్రజలని మోసం చేస్తున్న మీ నాలుకలు మందమా? వెంటనే అన్ని పథకాలు, హామీలని నెరవేర్చాలని' వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. కాగా.. గాంధీబొమ్మ సెంటర్ వద్ద వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన షర్మిల.. పక్కనే ఉన్న మహాత్మాగాంధీ విగ్రహానికి నివాళులర్పించడాన్ని ఏపీసీసీ చీఫ్‌తో పాటు కాంగ్రెస్ నేతలు మరవడం చర్చకు దారి తీసింది.

## కృష్ణా, గోదావరి జలాలపై కుట్రలు

హైదరాబాద్:గోదావరి,కృష్ణ జలాల వినియోగానికి సంబంధించిన అంశంలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు వ్యవహరిస్తున్న తీరును బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి తీవ్రంగా తప్పుబట్టారు. నీటి వాటా విషయంలో ఏపీ సీఎం చంద్రబాబు తెలంగాణకు నష్టం చేయాలని కుట్ర పూరితంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఈ కీలక అంశంపై రాష్ట్ర ప్రభుత్వానికి చురుగ్గా స్పందించాల్సిన అవసరం ఉన్నా, కేబినెట్ సమావేశంలో దీనిపై ఎలాంటి చర్చ జరగకపోవడం బాధాకరమన్నారు. తెలంగాణ భవన్‌లో జగదీష్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్రం ఎదుర్కొంటున్న కీలక సమస్యలపై తీవ్ర స్థాయిలో ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఇప్పటికే కృష్ణా జలాల విషయంలో ఆంధ్రప్రదేశ్ దోచుకున్న తీరును గుర్తు చేసిన ఆయన, ఇప్పుడు అదే పరిస్థితి గోదావరి జలాలపై పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ విషయంలో రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు ఒక్కటై గోదావరి జలాలను కాపాడాల్సిన అవసరం ఉందని అన్నారు. బీజేపీ నేతలూ నిర్లక్ష్యంగా మాట్లాడకూడదని, కేంద్రంలో మంత్రి స్థాయిలో ఉన్న వారు కూడా వాస్తవ పరిణామాలు తెలుసుకోకుండా వ్యాఖ్యలు చేయడం హాస్యాస్పదమన్నారు. గోదావరి–కావేరీ లింక్ అంశాన్ని గొడవగా మార్చి, తన ప్రయోజనాలకు అనుగుణంగా వాడుకోవాలని చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని విమర్శించిన జగదీష్ రెడ్డి, అపెక్స్ కమిటీ సమావేశం కోసమే ప్రయత్నించాలే తప్ప, చంద్రబాబుతో ప్రత్యక్ష సమావేశం అనే ఆలోచనే తప్పు అని అన్నారు. చంద్రబాబుతో చర్చలకు వెళ్లడం అంటే దాసోహంగా మారిపోయినట్టేనని,

తెలంగాణ ప్రభుత్వాన్ని ఈ విషయంలో గట్టిగా స్పందించాలంటూ డిమాండ్ చేశారు. కేసీఆర్ చేసిన సూచనలతో ఇప్పటి పరిస్థితులను పోల్చుతూ, అప్పట్లో కేసీఆర్ సముద్రంలో వృథాగా పోతున్న నీటిని రెండు రాష్ట్రాలు కలిసి ఎలా వినియోగించుకోవాలో ఆలోచించాలని లేఖ రాశారని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు చంద్రబాబు చేస్తున్న ప్రయత్నం పూర్తిగా వక్రదిశలోనిదని, ఆయన లక్ష్యం తెలంగాణ ప్రజల హక్కులను పక్కదారి పట్టించడమేనన్నారు. రైతుల సంక్షేమం పేరుతో ప్రభుత్వం చేస్తున్న సంబరాలపై కూడా జగదీష్ రెడ్డి కఠినంగా స్పందించారు. 'రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేసినందుకా సంబరాలు? రైతు భరోసా మూడు విడతలు వాయిదా వేసినందుకా సంబరాలు?' అని ప్రశ్నించారు. రైతులు అంటే కేవలం కొన్ని రాజకీయ నేతల కుటుంబాలేనా అని మండిపడ్డారు. తెలంగాణ ప్రజలు నమ్మి గెలిపించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పుడు ఆంధ్ర ప్రయోజనాలను కాపాడేలా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ, రాష్ట్ర ప్రజల హక్కులను కాపాడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు.

# రాజధాని అమరావతిలో మరో 44వేల ఎకరాల సేకరణ

అమరావతి: రాజధాని రెండో విడత భూసేకరణను కేబినేట్ ఆమోదించింది. రాజధానిలో మరో 44వేల ఎకరాల సేకరణకు మంత్రి మండలి నిర్ణయం తీసుకుంది. స్వర్ణాంధ్ర పి4పై త్వరలో కమిటీలు ఏర్పాటు చేయడానికి ఓకే చెప్పింది. టెన్నిస్ ప్లేయర్ సాకేత్‌కు గ్రూప్-1 ఉద్యోగం ఇవ్వాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన ఏపీ కేబినెట్ సమావేశంలో పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.. కీలక నిర్ణయాలకు ఆమోముద్ర వేశారు.. మంత్రివర్గ సమావేశం ముగిసిన తర్వాత.. మీడియాతో మాట్లాడిన మంత్రి కొలుసు పార్థసారథి.. కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయాలను వెల్లడించారు.. ఈ ఏడాదిలో 25 కేబినెట్ సమావేశాలు జరిగాయి.. కొన్ని వందల నిర్ణయాలు ఇప్పటి వరకు తీసుకున్నాం.. ఏపీ సీఆర్డీఏ ల్యాండ్ పూలింగ్ స్కీమ్ ప్రకారం మరో విడత భూ సమీకరణకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. అమరావతిలో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్.. విద్యా సంస్థలు.. ఆస్పత్రులు అందించే విధంగా భవిష్యత్ అవసరాల కోసం.. ల్యాండ్ పూలింగ్ జరుగుతుందన్నారు.. 2015లో కూడా 35 వేల ఎకరాల ల్యాండ్ పూలింగ్ జరిగింది.. అసైన్‌మెంట్, భూముల విషయంలో స్థానిక అధికారులతో విచారణ తర్వాత భూ సమీకరణ జరుగుతుందన్నారు. అన్ని నియమ నిబంధనలు ప్రకారం.. ఆధార్, పాస్‌పోర్ట్ వివరాల ఆధారంగా ల్యాండ్ పూలింగ్ జరుగుతుంది.. రైతులకు సంబంధించి ల్యాండ్ పూలింగ్ కు ఇచ్చే వారికి మెరుగైన ప్యాకేజ్ అందిస్తున్నాం అన్నారు.. అమరావతిలో జీఏడీ టవర్.. హెచ్‌వోడీ టవర్.. ఎన్సీసీ షాపూర్‌జీ పల్లంజీకి, ఎల్ అండ్ టీకి టెండర్ ఆర్డర్ ఇవ్వడానికి కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు..



ఇక, మున్సిపల్ శాఖలో 40 టౌన్ ప్లానర్ పోస్టుల మంజూరుకు కేబినెట్ ఆమోదం తెలిపింది.. భవన నిర్మాణంలో ఉన్న సమస్యలకు పరిష్కారం కోసం మున్సిపల్ నిబంధనల సవరణకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. టెన్నిస్ క్రీడాకారుడు మైనేని సాకేత్ కు డిప్యూటీ కలెక్టర్ ఉద్యోగం ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. గండికోట ప్రాంతంలో టూరిజం అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకునేలా సీఎం చంద్రబాబు ఆదేశాలు ఇచ్చారు. కరోన వల్ల నిర్మాణ సంస్థల పనులు నిలిచి పోయాయి.. కరోన వల్ల వ్యాపారం దెబ్బ తిన్న కాంట్రాక్టర్లకు పనులకు సంబంధించిన టెండర్లలో ప్రాధాన్యత ఇచ్చేలా కేబినెట్ నిర్ణయం తీసుకుందన్నారు.. పోలవరం ప్రాజెక్ట్ 2027లో పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు అధికారులను సూచించారని తెలిపారు. . ఇక, బనకచర్ల ప్రాజెక్ట్ కు సంబంధించి చర్చ జరిగింది. రెండు రాష్ట్రాలకు నష్టం జరగకుండా వృథాగా పోయే నీటిని రెండు రాష్ట్రాల సంక్షేమం దృష్టిలో పెట్టుకుని నిర్ణయం తీసుకోవాలని సీఎం ఆలోచన. ఎవరికి నష్టం చెయ్యాలని. హక్కులు తీసుకోవాలని ఆలోచన లేదని స్పష్టం చేశారు.. అమరావతిలో కన్వెన్షన్ సెంటర్ ఏర్పాటుకు సీఎం సూచన చేశారు.. విజయవాడలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం ప్రాంతంలో సాంస్కృతిక శాఖకు బాధ్యతలు అప్పగిస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. అమరావతిలో స్టార్ హోటల్ నిర్మాణానికి ఎస్ఐపీబీ ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడించారు.. రెవెన్యూ సమస్యలను ఏడాదిలోపు పరిష్కరించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఎక్కువగా రెవెన్యూ సంబంధిత సమస్యలు వస్తున్నాయని చెప్పుకొచ్చారు. అన్నక్యాంటీన్లను ప్రతి నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేయాలని నిర్దేశిరచారు. అన్న క్యాంటీన్లను మానిటర్ చేయడానికి, ఎవరైనా విరాళాలు ఇస్తే తీసుకోవడానికి ఒక కమిటీని వేయాలని చంద్రబాబు సూచించారు. అనకాపల్లిలో ఆర్సెల్ మిట్టల్ స్టీల్‌కు సెప్టెంబర్‌లో శంకుస్థాపన చేసే విధంగా చూడాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. పంటలకు గిట్టుబాటు ధరలు కల్పిస్తున్నామని చెప్పుకొచ్చారు. జాతీయ స్థాయిలో కొన్ని పంటలకు డిమాండ్ లేకపోవడంతో మనం మార్కెట్‌లోనే కొంటున్నామని స్పష్టం చేశారు. పొగాకుకు మార్కెట్‌లో ధర తక్కువగా ఉండటంతో రూ. 250 కోట్లు కేటాయించామని అన్నారు. పొగాకును మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేస్తున్నామని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు. ధరల స్థిరీకరణ నిధి ద్వారా పొగాకు, మామిడి, కోకో పంటల రైతులను ఆదుకుంటున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. తేమ శాతం ఎక్కువ ఉందనే కారణంతో పొగాకుకు మార్కెట్‌లో డిమాండ్ తక్కువ ఉన్నా మనం చొరవ తీసుకుని రైతులను ఆదుకుంటున్నామని అన్నారు. చేసిన మంచిని చెప్పుకోవటంలో మంత్రులు, ఎమ్మెల్యేలు ఎందుకు విఫలమవుతున్నారని ప్రశ్నించారు. రైతుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని వివరిస్తూనే ప్రత్యామ్నాయ పంటల వైపు రైతును ప్రోత్సహించాలని సూచించారు. డిమాండ్‌కు తగ్గట్లుగా వాణిజ్య పంటలు వేసేలా రైతులను చైతన్య పరచాలని అన్నారు. ధరల స్థిరీకరణ నిధి ద్వారా పొగాకును ఇంత పెద్దమొత్తంలో కొనుగోలు చేయటం దేశ చరిత్రలో ఇదే ప్రథమమని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు. వాణిజ్య పంటలని కొనుగోలు చేసింది కూడా ఏపీనేనని గుర్తుచేశారు. ప్రజలకు ఈ విషయం మాత్రం ఎందుకు చెప్పుకోలేక పోతున్నామని నేతలను అడిగారు. అమరావతిలో వివిధ కార్యక్రమాల నిర్వహణకు ప్రభుత్వ పరంగా కన్వెన్షన్ కేంద్రం ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. రాష్ట్రంలో 6497 మినీ అంగన్‌వాడీ కేంద్రాలను అంగన్‌వాడీ కేంద్రాలుగా అప్‌గ్రేడ్ చేస్తామని అన్నారు. టెంపుల్ టూరిజంతో పాటు ఏపీలో పర్యాటక అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. మచిలీపట్నం బీచ్ ఫెస్టివల్ సక్సెస్‌పై నేతలను సీఎం చంద్రబాబు ప్రశంసించారు. ఈ తరహా కార్యక్రమాలు పెద్దఎత్తున నిర్వహిస్తూ రాష్ట్రంలో పర్యాటకాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు ముఖ్యమంత్రి చంద్రబాబు. సీఆర్డీఏ పరిధిలో కొత్తగా తీసుకునే భూముల్లో ప్రభుత్వానికి సంబంధించి... 2019కు ముందు ఆరేళ్ల అనుభవ దారు ఎవరు ఉంటారో వారికే నష్టపరిహారం ఇవ్వాలని సీఎం చంద్రబాబు సూచించారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వాళ్లు రాజధానిలో లా యూనివర్సిటీ ఏర్పాటు చేయడానికి సంబంధిత భూమి వాళ్లకు లీజ్‌కు ఇవ్వాలని మంత్రి మండలి నిర్ణయం తీసుకుంది. బిల్డింగ్ రూల్స్‌ను మరింత సరళతరం చేయాలని కేబినెట్ నిర్ణయించింది. గుజరాత్‌లో మాదిరిగా బిల్డింగ్ రూల్స్‌ను సరళతరం చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. రాజధాని అమరావతిలో కన్వెన్షన్ సెంటర్ ఏర్పాటుకి వెంటనే ఎ÷–లాన్ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు.

# రైతులే మా ప్రథమ ప్రాధాన్యం



హైదరాబాద్:రైతు భరోసా కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. వ్యవసాయం అంటే.. రైతును రాజును చేయడం అని తెలుసన్నారు. రైతులకు అండగా నిలిచి, వారికి చేదోడువాదోడుగా కార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు. వ్యవసాయాన్ని దండగ అనే స్థాయి నుంచి పండగ చేసేందుకే వైఎస్ఆర్ ఆనాడు ఉచిత విద్యుత్ అందించారని చెప్పారు. రైతుల ఆశీర్వాదం వల్లనే చిన్న వయస్సులో సీఎం అయ్యానని, రైతాంగం అభివృద్ధికి సాయశక్తులా కృషి చేస్తానని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన రైతు భరోసా నిధుల పంపిణీ కార్యక్రమం మంగళవారంతో పూర్తయింది. 9 రోజుల్లో 9 వేలకోట్ల మొత్తాన్ని రైతుల ఖాతాల్లో జమ చేశారు. రైతుభరోసా కార్యక్రమం విజయవంతంగా పూర్తయిన సందర్భంగా సచివాలయం ఎదురుగా రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద 'రైతు నేస్తం'కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడారు. కేసీఆర్ ఎగ్గొట్టిన రూ. 7 వేల కోట్ల రైతు భరోసా తమ ప్రభుత్వం ఇచ్చిందని అన్నారు. 70 లక్షల మంది రైతుల కళ్ళల్లో సంతోషం చూస్తున్నామని.. రైతుభరోసా కోసం 9 రోజుల్లో రూ. 9 వేల కోట్లు నిధులు రిలీజ్ చేయడం రికార్డ్ అని అన్నారు. 70 లక్షల మంది రైతులకు రైతు భరోసా ఇచ్చామని.. కోటి 49 లక్షల ఎకరాలకు రైతు భరోసా ఇచ్చామని అన్నారు. తెలంగాణ చరిత్ర అంతా రైతులదే అని... భూమి చుట్టూనే మన పోరాటాలు, జీవితాలు ముడిపడ్డాయని అన్నారు. రైతులను ఆదుకున్న చరిత్ర కాంగ్రెస్‌దే అని అన్నారు. మా ప్రజాప్రభుత్వంలో మొదటి ప్రాధాన్యం రైతులే. రైతుల తర్వాత మహిళలు, యువత మా ప్రాధాన్యం. రైతులకు రుణమాఫీ చేస్తామని ఎన్నికల్లో మాట ఇచ్చాం.. నిలబెట్టుకున్నాం అని సిఎం అన్నారు.. 25 లక్షల మందికిపైగా రైతులకు రుణమాఫీ చేశాం. గత ముఖ్యమంత్రి వరి వేసుకుంటే ఉరి వేసుకోవడమే అని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సన్నవడ్లు పండిస్తే బోనస్ ఇస్తామని చెప్పాం. అంతేకాకుండా 48 గంటల్లో డబ్బు జమ చేశాం. దేశంలోనే అత్యధికంగా వరి పండించే రాష్ట్రమని గర్వంగా చెప్పుకొంటున్నాం. గత ముఖ్యమంత్రి కేసీఆర్ రూ.8 లక్షల కోట్లకుపైగా అప్పులు మా నెత్తిన పెట్టి వెళ్లారు. రూ.లక్ష కోట్లతో కాళేశ్వరం కట్టడం.. కూలడం కూడా జరిగిపోయింది. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుకు ఫామ్‌హౌస్‌లు ఎలా వచ్చాయి? రాష్ట్రం దివాలా తీస్తే వాళ్లంతా ఎలా సంపన్నులయ్యారు? కేసీఆర్ వేలాది ప్రభుత్వ పాఠశాలలు మూత వేయించారు. కానీ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత 60 వేల ఉద్యోగాలు ఇచ్చాం. గ్రామాల్లో అమ్మ ఆదర్శ పాఠశాలలు తీసుకువచ్చామని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ ధ్యేయం. మహిళలు సౌర విద్యుత్ ఉత్పత్తి చేసేలా చర్యలు చేపట్టాం. వెయ్యి మెగావాట్ల సౌర విద్యుత్‌పై విద్యుత్‌శాఖతో ఒప్పందం కుదుర్చుకున్నాం. మహిళలకు రూ.21వేల కోట్ల వడ్డీలేని రుణాలు ఇచ్చి ఆదుకున్నాం. మహిళా స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల విక్రయానికి చర్యలు చేపట్టాం.
శిల్పారామంలో 150 షాపుల ఏర్పాటుకు స్థలం కేటాయించాం. వెయ్యి బస్సులు కొని ఆర్టీసీకి మహిళలు అ÷–దదెకు ఇచ్చేలా చర్యలు చేపట్టాం. 8 వేల ఐకేపీ కేంద్రాలను మహిళల చేతుల్లో పెట్టాం. పాఠశాలల్లో ఆహార పదార్థాల సరఫరా బాధ్యతను స్వయం సహాయక సంఘాలకు అప్పగించాం. పదేళ్ల భారాస పాలన, 18 నెలల కాంగ్రెస్ పాలనపై చర్చ పెట్టాలి.' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. గోదావరి జలాలపై అసెంబ్లీలో చర్చకు కేసీఆర్ సిద్ధమా?అని సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. 'అసెంబ్లీలో చర్చ కోసం స్పీకర్‌కు లేఖ రాయాలి. కేసీఆర్ చెప్పిన తేదీన అసెంబ్లీలో చర్చ చేపట్టే బాధ్యతను మంత్రి శ్రీధర్‌బాబు తీసుకుంటారు. ఆధారాలు, సంతకాలతో అసెంబ్లీలో చర్చకు వస్తా. కేసీఆర్ సిద్ధమా?ఒకరోజు గోదావరి జలాలు, రెండో రోజు కృష్ణా జలాలపై చర్చిద్దాం. గతంలో సంతకాలు చేసిన కాగితాలు అసెంబ్లీ ముందు ఉంచుతా' అని సీఎం అన్నారు.రైతునేస్తం సభలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి కేసీఆర్ ను ఉద్దేశించి ఘాటైన వ్యాఖ్యలు చేశారు. 2016లో బానకచర్లకు పునాది వేసింది కేసీఆరే అని.. రోజమ్మ రొయ్యల పులుసు తిని నీళ్లు అప్పగించింది ఎవరని సీఎం రేవంత్ ప్రశ్నించారు. ఎవరు తెలంగాణకు ద్రోహం చేశారో చర్చిద్దామంటూ సవాల్ విసిరారు. మా పాలన, మీ పాలనపై కేసీఆర్ చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. కృష్ణానదిపై కేసీఆర్ ఏ ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదని అన్నారు. గోదావరి బనకచర్ల విషయంలో తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని.. చంద్రబాబుతో ఉండేవాడిని అయితే.. అక్కడే ఉండేవాడినని అన్నారు. బనకచర్లపై అసెంబ్లీలో చర్చకు కేసీఆర్ సిద్ధమా అని ప్రశ్నించారు సీఎం రేవంత్. అసెంబ్లీకి వచ్చి చర్చలో పాల్గొనే దమ్ము కేసీఆర్ కు ఉందా అని అన్నారు. నీటి హక్కుల విషయంలో తెలంగాణకు మరణశాసనం రాసిందే కేసీఆర్ అని మండిపడ్డారు.

## కెసిఆర్ కనుసన్నల్లోనే ఫోన్ ట్యాపింగ్

హైదరాబాద్: దమ్ము, ధైర్యం లేక తమ ఫోన్లను ట్యాపింగ్ చేశారని ఎంపి ఈటల రాజేందర్ మండిపడ్డారు. బిఆర్ఎస్ హయాంలో తమ ఫోన్లు ట్యాప్ చేశారని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ వల్ల రాష్ట్రంలో భాజపా చాలా చోట్ల ఓడిపోయిందని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..ఫోన్ ట్యాపింగ్ కేసులో దర్యాప్తు నత్తనడక సాగుతోందని, బిజెపి, కాంగ్రెస్ మధ్య లోపాయికారి ఒప్పందం ఉందని విమర్శించారు. అందుకే ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో వేగం లేదని అన్నారు. ప్రభాకర్ రావు నిబంధనలు అతిక్రమించి మాజీ సిఎం కెసిఆర్ కోసం పని చేశారని ఈటల రాజేందర్ ఆరోపించారు. ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు ఎవరి ఆదేశాలతో ఫోన్లు ట్యాపింగ్ చేశారని మల్కాజిగిరి భాజపా ఎంపీ ఈటల రాజేందర్ ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ ముందు వాంగ్మూలం ఇచ్చిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 'మా పార్టీ నాయకుల మధ్య జరిగిన సంభాషణను కూడా కాల్ డేటాలో చూపించారు. హుజూరాబాద్‌లో, 2023లో గజ్వేల్‌లో పోటీ చేసినప్పుడు దుర్మార్గమైన పద్ధతిలో నా ఫోన్ ట్యాప్ చేశారు. మునుగోడు ఉప ఎన్నిక వచ్చినప్పుడు మేం.. ఎవరితో మాట్లాడుతున్నాం, ఏం చేస్తున్నామనేది ట్యాపింగ్ ద్వారా తెలుసుకున్నారు. ధైర్యంగా ఎదుర్కోలేని వారే ఇలాంటి అక్రమాలకు పాల్పడతారని మండిపడ్డారు. ప్రభాకర్‌రావు ఐపీఎస్ అధికారి కాదు. అయినా, ఎస్ఐబీ చీఫ్‌గా నియమించారు. విశ్రాంత అధికారిని అక్రమంగా నియమించారు. మార్గదర్శకాలను తుంగలో తొక్కారు. ఫోన్లు ట్యాప్ చేయడం ప్రజాస్వామ్య విరుద్ధం. జడ్జిలు, మంత్రులు, పార్టీ ముఖ్యనేతల ఫోన్లు ట్యాప్ చేశారు. గతంలో ఇంటెలిజెన్స్ మొత్తం కేసీఆర్ వద్దే ఉండేది. కాళేశ్వరంపై కమిటీ నివేదికను ఇంకా బయటపెట్టలేదు. ఫోన్ ట్యాపింగ్‌పై విచారణ కమిషన్ వేసి ఏడాదిన్నర కావొస్తుంది. భారాస, కాంగ్రెస్ లాలూచీపడకపోతే విచారణ నివేదికలు ఎందుకు భయటపెట్టడంలేదో సీఎం రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలని ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో తన రెండు ఫోన్లు ట్యాప్ చేశారని సిట్ అధికారులు చెప్పారని భాజపా నేత ప్రేమేందర్ రెడ్డి మీడియాకు వెల్లడించారు. రాజకీయ పార్టీ నేతలు, ఉద్యమకారులు, జర్నలిస్టులు, సినీ ప్రముఖుల ఫోన్ కాల్స్ వినడం దారుణమన్నారు. 'భాజపాను దెబ్బతీయడానికే ఫోన్ ట్యాపింగ్‌కి పాల్పడ్డారు. ఫోన్ ట్యాపింగ్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో విచారణ జరపాలి. బాధితులు వేల సంఖ్యలో ఉన్నారు. కానీ, కొద్ది మందిని మాత్రమే సాక్షులుగా పిలుస్తున్నారు. దేశ రక్షణ, భద్రత కోసం చేయాల్సిన ఫోన్ ట్యాపింగ్‌ను రాజకీయం కోసం వాడుకున్నారు.

## గాంధీభవన్‌లో వాడీవేడిగా పిఎసి సమావేశం



హైదరాబాద్: గాంధీ భవన్ లో మంగళవారం పీఏసీ మీటింగ్ వాడీవేడిగా జరిగింది. తెలంగాణ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్, సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టీ విక్రమార్కతో పాటు మంత్రులు, పీసీసీ కార్యవర్గం పాల్గొన్న ఈ సమావేశంలో కీలక అంశాలపై చర్చించారు. ఈ మీటింగ్ లో ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికలు, పార్టీ నిర్మాణంపై చర్చించినట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. బూత్ లెవెల్ నుంచి పార్టీ పటిష్టతకు పని చేయాలని.. అందుకు స్పష్టమైన కార్యాచరణతో ముందుకు వెళ్ళాలనీ పీసీసీ కి సూచన చేసినట్లు తెలిపారు. ఏడాదిన్నర కాలంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలపై చర్చించామని అన్నారు. ఈ కాలాన్ని గో÷–డలెన్ పీరియడ్ గా పీఏసీ అభినందనలు తెలిపిందని చెప్పారు. పంట నష్ట పరిహారాన్ని గత ప్రభుత్వం పదేళ్ళు పట్టించుకోలేదని.. కానీ ప్రజా పాలనలో రైతులకు పంట నష్టపరిహారం ఇచ్చామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం పథకాలు అమలు చేస్తున్నామని.. ఈ ప్రభుత్వ పథకాలు ఇంటింటికి తీసుకెళ్లాలని నిర్ణయించినట్లు తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళు గా రెండింటిని సమంగా ముందుకు తీసుకెళ్తున్నామని భట్టీ తెలిపారు.
పీఏసీ మీటింగ్ లో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సంబంధించిన సన్నాహాలను తెలంగాణ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షీ నటరాజన్ అడిగి తెలుసుకున్నారు. ఉప ఎన్నికపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ ఉప ఎన్నికలో కచ్చితంగా గెలవాల్సిందేనని ఆమె సూచించారు. జూబ్లీహిల్స్ ఎన్నికల కోసం గ్రేటర్ పరిధిలోని నాయకులందర్నీ సమన్వయం చేయాల్సిందిగా మంత్రి పొన్నం ప్రభాకర్ కు బాధ్యతలు అప్పగించారు.
జూబ్లీహిల్స్ బై ఎలక్షన్స్ కు ఎవరిని నియమిస్తున్నారని అడిగిన ప్రశ్నకు.. ఇంకా అభ్యర్థిని ఖరారు చేయలేదని సీఎం రేవంత్ చెప్పారు. ఈ సందర్భంగా అభ్యర్థి ఎంపికపై ఎవరూ మాట్లాడకూడదని ఆదేశించారు. పార్టీ నిర్ణయించి అభ్యర్థిని ప్రకటించే వరకు ఎవరూ కామెంట్స్ చేయొద్దని సూచించారు.
పీఏసీ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికలపై హాట్ హాట్ గా చర్చ జరిగింది. వీలైనంత త్వరగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని మంత్రులు కోరారు. స్థానిక ప్రజాప్రతినిధులు లేకపోవడంతో తమపై ఒత్తిడి పెరుగుతుందని చెప్పారు. ప్రతి చిన్న పనికి మంత్రుల వద్దకు రావడంతో పని భారం పెరుగుతుందని తెలిపారు. వీలైనంత త్వరలో స్థానిక ఎన్నికలు నిర్వహిద్దామని.. పార్టీ బలోపేతం, స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు బాధ్యతలు మంత్రులు తీసుకోవాలని ఈ సందర్భంగా సీఎం సూచించారు.


# మోడీ పదేళ్ల పాలనలో ఆర్థికాభివృద్ధి డొల్ల

**ఏడుశాతం అభివృద్ధి పేరుతో గొప్పలు**

**90శాతం మందికి దక్కని ఆర్థికప్రయోజనాలు**

**ప్రభుత్వ గణాంకాలకు అందనంతగా ధరల పెరుగుదల**

**న్యూఢిల్లీ:** ఆర్థికాభివృద్ధిలో భారతదేశం ఏడు శాతం వృద్ధితో ప్రపంచంలోనే అగ్రగామి గా ఉందని మోడీ ప్రభుత్వం గొప్పలు చెప్పుకొంటున్నా ..90 శాతం మంది ప్రజలకు దీని ప్రయోజనాలు అందడం లేదన్నది కఠోర వాస్తవం. ప్రజలు ఎదుర్కొంటున్న అసలైన ధరల పెరుగుదల ప్రభుత్వ గణాంకాలకు అందనంతగా ఉందన్నది మరో వాస్తవం. భారత ఆర్థిక వ్యవస్థ తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొం టోందని వివిధ ప్రభుత్వ శాఖలు ఇటీవల విడుదల చేసిన వివిధ గణాంకాలు విదితం జేస్తున్నాయి. రూపాయి విలువ క్షీణించడం, పెరుగుతున్న ద్రవ్యోల్బణం, స్టాక్ మార్కెట్ నుండి విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ, విపరీతమైన విదేశీ రుణాలు, విదేశీ వాణిజ్యలోటు వంటివి మన ఆర్థిక వ్యవస్థ దుస్థితిని వెల్లడించడమే కాదు.. క్షీణతను సూచిస్తున్నాయి. అమెరికా డాలర్‌తో పోలిస్తే రూపాయి అత్యధికంగా నష్టపోయింది. డాలర్ విలువ రూ.84.07 పైసలు. ఆ మారకపు విలువను కొనసాగించేందుకు రిజర్వ్ బ్యాంక్ తన నిల్వల నుంచి పెద్ద
మొత్తంలో డాలర్లను విడుదల చేస్తోంది. ఇది విదేశీ మారక నిల్వలను కూడా తగ్గిస్తుంది. మోడీ ప్రభుత్వం 2014 మేలో అధికారంలోకి వచ్చినప్పుడు డాలర్ మారకం విలువ రూ.59.44 పైసలు కాగా పదేళ్లలో దాదాపు రూ.25 పడిపోయి రూ.84కి దిగజారింది. విదేశీ వాణిజ్య లోటు కూడా పెరుగుతోంది. ఆగస్టులో వాణిజ్య లోటు 2,970 డాలర్లకు పెరిగింది. గతేడాది ఆగస్టులో ఇది 2,421 కోట్లు. భారతదేశ ఎగుమతులు చాలా బలహీన స్థితిలో ఉన్నాయి.



పెరుగుతున్న ద్రవ్యోల్బణం ప్రజల కొనుగోలు శక్తిని కూడా తగ్గిస్తుంది.
భారత ఆర్థిక వ్యవస్థ స్థిరత్వంపై విదేశీ పెట్టుబడిదారులు విశ్వాసం కోల్పోయారు. విదేశీ మదుపరులు తమ పెట్టుబడులను భారతీయ స్టాక్ మార్కెట్ నుంచి ఉపసంహరించు కుంటున్నారు. విదేశీ మదుపరులు ఈ నెలలో ఇప్పటివరకు రూ.85,000 కోట్ల విలువైన షేర్లను విక్రయించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంలో, భారతీయ కంపెనీల ఆర్థిక పరిస్థితి బలహీనంగా ఉండడంతో విదేశీ పెట్టుబడిదారులు దూరమవుతున్నారు. ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు చైనా ఉద్దీపన ప్యాకేజీని ప్రకటించడం భారత మార్కెట్‌ను కూడా తాకింది. ప్రపంచ ఆర్థిక మాంద్యం కారణంగా 2008లో భారతీయ స్టాక్ మార్కెట్ నుండి విదేశీ పెట్టుబడులు ఉపసంహరించబడ్డాయి. అప్పట్లో అది పెద్ద ప్రభావం చూపింది. రూపాయి విలువ క్షీణతకు అది కూడా కారణమైంది. సెప్టెంబర్‌లో వస్తు, సేవల పన్ను వసూళ్లే ఇందుకు నిదర్శనం. 40 నెలల్లో అత్యల్ప వృద్ధి రేటు (-) 6.5 శాతం నమోదైంది. ప్రస్తుత ద్రవ్యోల్బణం రేటుతో పోలిస్తే సెప్టెంబర్‌లో జీఎస్‌టి ఆదాయం పెద్దగా పెరగలేదు. బొగ్గు, విద్యుత్, ముడి చమురు ప్రాసెసింగ్, మైనింగ్ వంటి ఎనిమిది కీలక రంగాల్లో ఉత్పత్తిపై ఆధారపడిన పారిశ్రామికోత్పత్తి సూచీ ఆగస్టులో ప్రతికూల వృద్ధిని నమోదు చేసింది. గత ఏడాదితో పోలిస్తే సెప్టెంబర్‌లో కార్ల విక్రయాలు 19 శాతం తగ్గాయి. సేవల రంగ సూచీ కూడా 10 నెలల కనిష్టానికి చేరింది. ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో గృహ రుణాల పంపిణీ తొమ్మిది శాతం పడిపోయింది. బలమైన మరియు చలనశీలమైన ఆర్థిక వ్యవస్థకు అవసరమైన ఇటువంటి అంశాలు క్షీణిస్తున్నాయి. పేలవమైన ఆర్థిక విధానాల ఫలితంగా మధ్యతరగతి, దిగువ తరగతులవారి ఆదాయం తగ్గింది. దేశం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య కొనుగోలు శక్తి లేకపోవడం. కొనుగోలు శక్తి కోవిడ్ పూర్వ స్థాయికి చేరుకోలేదని చాలా సూచికలు చూపిస్తున్నాయి. కొనుగోలు శక్తిని
పెంచుకోవాలంటే దిగువన ఉన్న 50 శాతం మంది చేతిలో ఎక్కువ డబ్బు రావాలి. కానీ కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ
గ్రామీణ ఉపాధి హామీ చట్టం, ఇతర సంక్షేమ పథకాల కేటాయింపులు పెంచడం లేదు. దానికి బదులుగా, కార్పొరేట్‌లకు పన్ను మినహాయింపులతో సహా భారీ సబ్సిడీలు ఇస్తోంది. మాంద్యం నుంచి ఆర్థిక వ్యవస్థను కాపాడేందుకు ప్రత్యేక ప్యాకేజీలను అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధం కావాలి. పెరుగుతున్న నిరుద్యోగం, వేతన పెరుగుదల లేకపోవడం ప్రజల కొనుగోలు శక్తిని క్షీణింపజేసింది. ఏడు శాతం వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ స్తబ్దుగా ఉందనడానికి ఇంతకన్నానిదర్శనం అక్కర్లేదు. .

## కులగణన ద్వారా అన్ని కులాలకు న్యాయం

హైదరాబాద్: కులగణన ద్వారా అన్ని కులాలకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ అగ్రనేత, పార్లమెంటులో విపక్షనేత రాహుల్ అన్నారు. కులాల వారీగా జనాభా లెక్కిస్తే తరాలుగా నష్టపోతున్న వారికి తగిన ప్రాతినిధ్యం దొరుకుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కులగణన గురించి ప్రస్తావించగానే దేశాన్ని విభజించేస్తున్నామని ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలను తిప్పి కొట్టారు.
తెలంగాణలో కులగణన దేశానికి ఆదర్శంగా నిలవబోతున్నదని రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ బోయిన్‌పల్లిలోని గాంధీ ఐడియాలజీ కేంద్రంలో కులగణనకు సంబంధించి పౌరహక్కులు, మేధావులతో నిర్వహించిన సభలో రాహుల్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సహా పలువురు మంత్రులు, మేధావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. దేశసంపద సమానంగా పంచాలంటే..దేశం మొత్తం కులగణన సర్వే చాలా కీలకం అన్నారు. కులగణన సర్వే ఎందుకు కీలకమో వివరించారు. దేశంలో కుల వివక్ష కొనసాగుతుందని.. కులం విషయంలో ఓ విజన్ తో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. అన్ని మతాలపై మన విజన్ తో వెళ్లడం తప్పనిసరి అన్నారు. దేశాన్ని విభజించే కుట్ర చేస్తున్నానని ప్రధాని మోదీ అంటున్నారు.. దేశం గురించి నిజం చెబితే దేశాన్ని విభజించడం అవుతుందా అని రాహుల్ గాంధీ ప్రశ్నించారు. కుల గణన సర్వే ద్వారా కులాల లెక్క తెల్చవచ్చు.. దేశవ్యాప్తంగా కులగణనపై పార్లమెంట్ చర్చపెట్టింది తానేనని రాహుల్ గాంధీ అన్నారు. భారతదేశంలో కులవ్యవస్థ చాల బలంగా ఉందని అన్నారు. ఇది కాదనలేని వాస్తవమని అన్నారు. అగ్రకులాలకు ఎప్పుడూ కుల వ్యవస్థ అనేది కనిపించదని చెప్పారు. కులగణన ద్వారా ఏళ్లుగా నష్టపోతున్న వారికి న్యాయం జరుగుతుందని అన్నారు. కుల వ్యవస్థ అన్ని రంగాల్లో ఉందని.. రాజకీయ, న్యాయ వ్యవస్థలోనూ అది బలంగా పాతుకుపోయిందని చెప్పుకొచ్చారు. కుల వ్యవస్థ అనేది కొంత మంది ఆత్మ విశ్వాసం దెబ్బతీస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీని వల్ల యువత సైతం ముందుకు వెళ్లలేని పరిస్థితులు ఏర్పడుతున్నాయని రాహుల్ గాంధీ చెప్పారు. తెలంగాణలో జరిగే కులగణన దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని రాహుల్ గాంధీ అన్నారు. కులగణనలో ఏ ప్రశ్నలు అడగాలనేది అధికారులు నిర్ణయించకూడదని, సామాన్యులే నిర్ణయించాలని చెప్పారు. కులవివక్ష, కులవ్యవస్థ ఉన్నప్పుడు అసమానతలు కూడా ఎక్కువగా ఉంటాయన్నారు. దేశంలో కుల వ్యవస్థ, కుల వివక్ష ఉందని అంగీకరిద్దాం. నేను దేశాన్ని విభజించే ప్రయత్నం చేస్తున్నానని ఆరోపణలు చేస్తున్నారు. దేశం గురించి నిజం చెబితే దేశాన్ని విభజించడమా? కులగణన ద్వారా దళితులు, ఓబీసీలు, మహిళల సంఖ్యపై స్పష్టత వస్తుంది. కులగణన తర్వాత ఎవరి దగ్గర ఎంత ఆర్థిక వనరులున్నాయో తెలుసుకుందాం.

# ఐదేళ్ల విధ్వంసం నుంచి గట్టెక్కే ప్రయత్నం

**విదేశీ పెట్టుడులు..పారిశ్రామిక అభివృద్ధి లక్ష్యం**

**ఒక్కో మెట్టు ఎక్కేలా ముందుకు సాగుతున్న బాబు**

**ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడి**



అమరావతి: విభజనతో నష్టపోయిన ఆంధ్రప్రదేశ్ ..ఒక ఎత్తయితే, గత ఐదేళ్ల జగన్ పాలనలో నష్టపోయింది కూడా అంతకు మించి అన్నట్లుగా ఉంది. ఒక్కో వ్యవస్థను పట్టాలకు ఎక్కించే
ప్రయత్నాల్లో కూటమి ప్రభుత్వం ఉంది. తెలుగుదేశం కూటిమి ప్రభుత్వం ఆ దిశగా ప్రణాళికలు రూపొందించి చర్యలు చేపట్టింది. సున్నాతో పరిపాలన ప్రారంభించి కూడా సన్‌రైజ్ ఆంధ్రప్రదేశ్ పేరుతో భాగస్వామ్య సదస్సుల్లో లక్షల కోట్ల విలువైన ఒప్పందాలతో ఐదేళ్ల క్రితంవరకు ఆంధ్రప్రదేశ్ ఒక వెలుగు వెలిగింది. పారిశ్రామికాభివృద్ధిలో రాష్ట్రం తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో దేశంలో మూడో స్థానంలో ఉండగా, ఐదేళ్ల జగన్ పాలనలో అట్టడుగుకు దిగజారింది. జగన్ దావోస్ పర్యటన కూడా వినోదాలకే తప్ప రాష్ట్రావృద్ధికి దోహదపడలేదు. పెట్టుబడులు రాబట్టేందుకు చేసింది శూన్యం. దావోస్ టూర్ ఖర్చులకు సరిపడా ఇన్వెస్ట్‌మెంట్స్ కూడా తేని ముఖ్యమంత్రిగా జగన్‌దే రికార్డు. గత ఐదేళ్లలో విశాఖ-చెన్నై
పారిశ్రామిక కారిడార్‌కు వచ్చిన పెట్టుబడులెన్ని, నెలకొల్పిన పరిశ్రమలెన్ని, కల్పించిన ఉద్యోగాలెన్ని? వైఎస్సార్ జగనన్న మెగా ఇండస్ట్రియల్ హబ్ ఏమైంది? స్కీమ్‌లకు తన పేరు, తండ్రి పేరు పెట్టుకోడంలో ఉన్న శ్రద్ధ, తపన, వాటిని ఫలవంతం చేయడంలో లేకపోవడం కారణంగా ఎపి ఆర్థిక స్థితి అంతకంతకూ దిగజారింది. బడుగు బలహీన వర్గాల పారిశ్రామికవేత్తలను ఎదగనీయకుండా పాలనసాగింది. స్వయం ఉపాధిని పూర్తిగా అటకెక్కించారు. టిడిపి హయాంలో ఇచ్చిన రుణాల బలవంతపు వసూళ్లపైనే జగన్ ప్రభుత్వం దృష్టి సారించింది. చంద్రబాబు హయాంలో పారిశ్రామిక, సేవా రంగాలు జెట్ స్పీడ్‌తో పరుగులు తీస్తే, జగన్ రెడ్డి వచ్చాక తిరోగమన దిశగా సాగాయని ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు.
టిడిపి హయాంలో ఎకనామిక్ గ్రోత్ ఇంజిన్లను గుర్తించి వాటిపైనే పూర్తిగా దృష్టిపెట్టి జిఎస్‌డిపి పెంపునకు కృషి చేసింది. దానివల్లే వరుసగా నాలుగేళ్లు డబుల్ డిజిట్ గ్రోత్ సాధ్యమైంది. కానీ జగన్ పాలనలో ఆయా గ్రోత్ ఇంజన్లన్నీ రివర్స్ చేసి, నెగటివ్ ట్రెండ్ తెచ్చారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, ముస్లిం మైనార్టీల జీవన ప్రమాణాలు పూర్తిగా దిగజారాయి. మైనస్ గ్రోత్, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, సున్నా పెట్టుబడులతో బడుగుల సంక్షేమం సంక్షోభంలో చిక్కుకుంది. జగన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల ఆకర్షణలో రాష్ట్రం 13వ స్థానానికి పడిపోయింది. గత ఐదేళ్ల కాలంలో రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించి భయానక వాతావరణం నెలకొనడం, ప్రతి పనిలో నీకది నాకిది అనే ఫార్ములాకు భయపడి పారిశ్రామికవేత్తలు పారిపోయారని పయ్యావుల అన్నారు. దేశంలోనే అతిపెద్ద ఎఫ్‌డిఐ రూ.13,500 కోట్ల పెట్టుబడితో 18వేల మందికి ఉద్యోగాల కల్పనతో అనంతపురంలో కియా కార్ల తయారీ పరిశ్రమను తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో నెలకొల్పితే వైసీపీ ఎంపీ, మంత్రుల బెదిరింపుల కారణంగా కియా ఆగ్జిలరీ యూనిట్లు ఇతర రాష్ట్రాలకు తరలిపోయాయన్నారు. కర్నూలులో సోలార్, విండ్ పవర్ ప్లాంట్లను తెలుగుదేశం ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తే వాళ్ళను వైసీపీ నాయకులు తుపాకులతో బెదిరించి సోలార్ ప్యానళ్లను ధ్వంసం చేశారు. అమరావతిలో 139 సంస్థలకు భూములు కేటాయిస్తే రాజధాని పనులు ఆపేసి ఆయా సంస్థలు రాకుండా అడ్డుకొన్నారు. రాజకీయ కక్షసాధింపు చర్యలతో పరిశ్రమలు రాష్ట్రం నుండి వెళ్లి పోగా, కొత్తగా రాష్ట్రానికి పారిశ్రామికవేత్తలు రావాలంటేనే వణికి పోయాన్నారు. అందుకే మళ్లీ అందరిలో నమ్మకం కలిగించి ముందుకు సాగుతున్నామని మంత్రి కేశవ్ అన్నారు. వైసిపి పాలనలో ఒక్క సమ్మిట్ నిర్వహించకపోగా టిడిపి ప్రభుత్వం తెచ్చిన పెట్టుబడులను వెళ్లగొట్టి 32 లక్షల మంది యువతకు ఉద్యోగాలు రాకుండా చేసిన ఘనత జగన్ రెడ్డిదన్నారు. ఆంధ్రప్రదేశ్ వివిధ రంగాల్లో పెట్టుబడులు ఆకర్షించేందుకు పాలనలో చూపిన సమర్థత, నిరంతర శ్రమ, సరళీకృత విధానాలు, పలు సంస్కరణలు సులభతర వాణిజ్యంలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకోవడానికి దోహదపడ్డాయి. రాష్ట్రంలో వనరులు, పరిశ్రమల ఏర్పాటులో కల్పించే సౌలభ్యాలను, ప్రోత్సాహకాలను, నాయకుడి చిత్తశుద్ధి, సమర్థతలను బట్టి పారిశ్రామికవేత్తలు పరిశ్రమల ఏర్పాటుకు సుముఖత చూపిస్తారు. పెట్టుబడుల సాధనకు
ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో అన్ని విధాలా కృషి జరిగింది. ఎవరు ఏమన్నా రాష్ట్రం సమగ్రాభివృద్ధి చెందాలంటే బయటి నుంచి పెట్టుబడులు
రావాలి. రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఉందని పెట్టుబడిదారులు భావించాలి. అందుకే కూటమి నేత చంద్రబాబునాయుడు అలుపెరగకుండా పనిచేస్తున్నారని, మళ్లీ
విశ్వాసం కల్పించేలా
పెట్టుబడులను ఆకర్శించడం జరుగుతోందని ఆర్థికమంత్రి అన్నారు.

## అశాస్త్రీయ విభజన....కేంద్రం చోద్యం !

ఉమ్మడి ఎపి విభజన వల్ల రెండు కుటుంబాలు బాగుపడ్డాయి. దాదాపు ఓ పదిహేను లక్షల కోట్ల అప్పులు రెండు రాష్ట్రాల నెత్తిన పడ్డాయి. బాగుపడ్డది మాత్రం కెసిఆర్ కుటుంబం, జగన్ కుటుంబం మాత్రమే. విభజన సమయంలో కాంగ్రెస్ పార్టీ అనుసరించిన దుందుడుకు చర్యల కారణంగా అనేకానేక సమస్యలు ఏర్పడ్డాయి. పదేళ్లు దాటినా సమస్యలు కొలిక్కి రావడం లేదు. విభజన సమయంలో శాస్త్రీయత లోపించింది. ఆస్తులు, అప్పులు ఎలా పంచుకోవాలన్నదానిపైనా స్పష్టత లేకుండా చేశారు. తాంబూలాలు ఇచ్చాం తన్నుకు చావండి అన్న చందాన విభజన చేసి వదిలి పెట్టారు. ఈ పదేళల్లో పాలకులు ఇష్టం వచ్చినట్లుగా అప్పులు చేసినా, కేంద్రం దృష్టి పెట్టలేదు. పట్టించుకోలేదు. నిలదీయలేదు. అప్పులు చేసారని పెదవి విరిచారు. అనుమతించిన ఢిల్లీ పెద్దలే ఇప్పుడు చోద్యం చూస్తున్నారు. తరవాత అధికారంలోకి వచ్చిన మోడీ నేతృత్వంలోని బిజెపి కూడా చిత్తశుద్ధితో పనిచేయడం లేదు. సమస్యలు ముదురుతున్నాయే తప్ప పరిష్కారం కావడం లేదు. విభజన చట్టం ప్రకారం.. కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ నేతృత్వంలో.. ఒక స్వతంత్ర వ్యవస్థను ఏర్పాటు చేసి..దానికి కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు అని పేరు పెట్టి.. మార్గదర్శకాలు జారీచేసినా.. ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా సాగదీస్తున్నారు. దీంతో.. ఏయేటికాయేడు కృష్ణానదీ జలాల పంపకం సంక్లిష్టంగానే మారుతూనే ఉంది. దశాబ్దం గడిచినా.. ముఖ్యమంత్రులు మారినా చిక్కుముళ్లు వీడింది లేదు. తెలుగు రాష్ట్రం రెండుగా విడిపోయిందే నీళ్లు నిధులు నియామకాల పంచాయితీ మీద. ఇందులో మొదటిది నీళ్లు. విభజన జరిగితే నీటి యుద్దాలు ఖాయమని, మనతో మనమే కొట్లాడుకుంటామని అప్పట్లో వచ్చిన విమర్శలను విభజనవాదులు పట్టించు కోలేదు. సరికదా కేంద్రం చోద్యం చూస్తోంది. దీనికి గోదావరి,కృష్ణా జలలాల వివాదమే నిదర్శనం. ఇరు రాష్ట్రాలకు ఆమోద యోగ్యంగా ఈ వివాదం పరిష్కరించడంలో కేంద్రజలశక్తి సంఘం పూర్తిగా విఫల మయ్యింది. పూతమందు లాగా అప్పటికప్పుడు ఏదో ఒక పరిష్కారం చూపి తప్పించు కుంటోంది. ఇది అన్ని రాష్ట్రాల విషయంలో అలాగే ఉంటుంది. స్పష్టమైన జలవిధానం అవలంబించడంలో మోడీ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యింది. ఇంకా చెప్పాలంటే జాతీయ జలవిధానం, నదుల అనుసంధానం అంశాలను పెద్దగా పట్టించుకోవడం లేదు. రెండురాష్ట్రాల మీదుగా ప్రవహిస్తున్న కృష్ణా, గోదావరి నదుల్లో నీళ్ల వాటాలు తేలక..పాలి పంచాయితీల్లాగా సాగుతున్నాయి. వివాదాల పరిష్కారం కోసం కెఆర్‌ఎంబీ, జీఆర్‌ఎంబీ పేర్లతో మేనేజ్‌మెంట్ బోర్డులు ఏర్పాటు చేసినా.. అవన్నీ ఉన్నా లేనట్టు.. ఉత్సవ విగ్రహాలుగానే మిగిలి పోతున్నాయి. ఎవరి రాష్ట్ర ప్రయోజనాలను వాళ్లు ఏకరూవు పెట్టుకుంటూ.. వాళ్ల వాళ్ల రాష్ట్రాల్లో ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నాయి. దీంతో సమస్య సజీవంగా ఉంటూ వస్తోంది. ముఖ్యంగా తెలంగాణ గడ్డమీద నీటి కటకట తీవ్రస్థాయిలో ఉంది. ఆరున్నర లక్షల ఎకరాల్లో రైతులు పంటలు వేసుకున్నారు. సాగర్ ఎడమకాల్వకు ఇంకా నాలుగు తడులు కావాలి. హైదరాబాద్ సహా అనేక జిల్లాల్లో తాగునీటి అవసరాలు తీరనేలేదు. దీంతో సహజంగానే కృష్ణా నదీజలాల విషయంలో ప్రభుత్వంపై ఒత్తిడి పెరుగుతోంది. ఇప్పుడే కాదు.. ఖరీఫ్, రబీ సీజన్లు మొదలయ్యే వేసవికాలం వస్తుందంటే చాలు ఏటా ఇవే ఒత్తిళ్లు ఉంటున్నాయి. కెఆర్‌ఎంబీ దగ్గర పంచాయతీలతో రెండు రాష్ట్రాల మధ్య అగాధం పెరుగు తూనే ఉంది.. కృష్ణా నదిలో నీళ్లు తక్కువ, దానిమీద కట్టిన ప్రాజెక్టులు ఎక్కువ. ఎగువున ఉన్న కర్నాటక అనేక ప్రాజెక్టులు కట్టడం వల్ల చుక్కనీరు రాని దుస్థితి ఉంది. ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టుల్లో నిండిన తరవాత అధిక వర్షాలు వచ్చినప్పుడే దిగువకు నీరు విడుదల చేస్తున్నారు. ఈ విషయంలో కర్నాటక
జలదోపిడీ చేస్తున్నా కేంద్రం నిలదీయలేక పోతోంది. ఇకపోతే గోదావరి నదిలో నీళ్లు ఎక్కువ.. కట్టిన ప్రాజెక్టులు తక్కువ. పోలవరం చేపట్టినా అది పూర్తి కాలేదు. తెలంగాణలో కాళేశ్వరం కట్టినా..అది నీటిని నిల్వ చేసుకునే ప్రాజెక్ట్ కాదు. దీంతో గోదావరి నీటిని పుష్కలంగా వాడుకునే వీలున్నా ఏటా వేలాది టిఎంసిలు వృథాగా సముద్రం పాలవుతున్నాయి. వీటిని ఉపయోగించుకునేలా ప్రణాళికలు లేవు. ఉన్నా ప్రాజెక్టులకు డబ్బులు లేవు. డబ్బులన్నీ పెన్షన్లు, ఉచిత పథకాలకే సరిపోతున్నాయి.

# కుదిపేస్తున్న ధరల దాడి..ద్రవ్యోల్బణం !

దేశంలో ద్రవ్యోల్బణ పరిస్థితులను నివారించడంలో పటిష్టమైన చర్యలు తీసుకోవడం లేదు. రూపాయి మారకం విలువ నానాటికి దిగజారుతోంది. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం 84 రూపాయలు దాటింది.ధరలు స్వారీ చేస్తున్నాయి. ప్రధానంగా బియ్యం,ఉప్పు,పప్పుల ధరలు విపరీతంగా పెరుగుతున్నా అజమాయిషీ చేయడంలేదు. ధరలను కంట్రోల్ చేయడం తమ పని కాదన్న రీతిలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నాయి. ధరలను అదుపు చేసే యంత్రాంగం లేకుండా పోయింది. పాలకులకు ఇది పని కాదన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. మరీ ముఖ్యంగా మోడీ పాలనలో గత పదేళ్లుగా అన్నిరకాల వస్తువుల ధరలు, మందుల ధరలు దాడి చేస్తున్నా పట్టించుకోవడం లేదు. జిఎస్టీ గురించి సమీక్షించకుండా నిరంకుశం గా వ్యవహరిస్తున్నారు. దీనికితోడు నిత్యావసర ధరలతో పాటు, నిత్యం వాడే మందుల ధరలు కూడా ఇబ్బడి ముబ్బడిగా పెరిగాయి. ఇవన్నీ వాటంతట అవే పెరుగుతున్నాయని అనుకోవడానికి లేదు. అయినా నియంత్రించే వ్యవస్థ లేకుండా పోయింది. వ్యాపారులపై అజమాయిషీ లేకపోవడంతో ధరలతో దాడి చేస్తున్నారు. పేదవాడు మరింత పేద వాడుగా, ధనవంతులు మరింత ధనవంతులగా మారుతున్నారు. పేదరిక నిర్మూలన గురించి మాట్లాడుతున్న మోడీ సర్కార్ ఈ పరిస్థితులను సమీక్షించడం లేదు. ఎక్కడ పేదరికం పోయిందో చెప్పడం లేదు. పేదరికం పోతే పేదలకు ఉచిత బియ్యం పంపిణీ ఎందుకు చేస్తున్నారో చెప్పడం లేదు. వ్యవసాయోత్పత్తులను పెంచి, రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడం ద్వారా దేశంలోని పేదలకు అన్నం పెట్టాలన్న ప్రణాళికలకు అడుగులు పడడం లేదు. సహజంగానే వ్యవసాయిక దేశమైన భారత్‌లో ఉన్న నేలలు అన్ని పంటలకు అనువుగా ఉన్నాయి. సహజవనరులు కూడా ఉన్నాయి. పరిమితంగా ఉన్న వనరులను సమర్థవంతంగా ఉపయోగించడం వంటి విధానాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పాటించట్లేదు. పథకాల పేరుతో పంచడం తప్ప, ఆదాయం పెంచే మార్గాలను అన్వేషించడం లేదు. నీటి వనరులను సద్వినయోగం చేసే దిశగా సాగడం లేదు. వ్యవసాయోత్పత్తులు పెరుగుతున్నా వాటిని ప్రజలకు చేరవేయడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయి. అలాగే వ్యవసాయ అనుబంధ రంగాలను ప్రోత్సహించి..వేదేశీ మారక ద్రవ్యం సంపాదించేలా ప్రణాళికలు లేకుండా పోయాయి. వ్యవసాయ అభివృద్ధి, పరిశ్రమల అభివృద్ధి కుంటుపడటమే ధరలు నానాటికీ పెరగడానికి కారణంగా చూడాలి. ఇబ్బడిముబ్బడిగా ఉచిత పథకాలు, డబ్బుల పందేరంతో ప్రజలను సోమరులుగా తయారు చేస్తున్నారు. అన్నింటికీ ప్రభుత్వాలపై ఆధారపడేలా చేస్తున్నారు. పేదరికానికి మూలం ప్రభుత్వ విధానాలే అన్నది గుర్తించడం లేదు. ప్రజలను దేశ ఉత్పత్తిలో భాగస్వాములుగా చేయడం అన్నది పక్కన పెట్టేశారు. ప్రజలను చైతన్యవంతులుగా, విజ్ఞానవంతులుగా, ఆలోచనా పరులుగా, అవగాహనాపరులుగా చేస్తే తమకు ముప్పు అన్న ఆలోచనలో రాజకీయ పార్టీల నేతలు, పాలకులు ఉన్నారు. భారతదేశంలో ఆర్థిక, సామాజిక, రంగాల అభివృద్ధి జరుగుతుందని అనుకుంటున్నా అది ఎంతన్నది ...మన ఆర్థికాభివృద్ధిని లెక్కలేసుకుంటే కొంతేనని తేలుతుంది. భారతదేశ ఆర్థిక వ్యవస్థ నానాటికీ దిగజారి చివరకు ఎటుదారితీస్తుందోఅన్న భయం కలుగుతోంది. దారిద్య్ర సూచికలో భారతదేశం 107వ స్థానానికి పడిపోయింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో దేశ స్థితిని దారిద్య్రం వైపు, దివాళాకోరుతనం వైపు చూడడానికి ఒక అవకాశం కలిగింది. ఈ విధంగా భారతదేశం దిగజారిపోవడానికి కారణం పాలకవర్గం తీసుకుంటున్న తిరోగమన చర్యలే అని చెప్పక తప్పదు. కార్పొరేట్ శక్తులు, బ్యాంకులకు డబ్బులు ఎగవేసిన వాళ్ళు, అవినీతి అధికారులు, దోపిడీని కొనసాగిస్తున్న రాజకీయ నాయకులే అత్యధికం. భారతదేశం ఎందుకు ఆర్థికంగా సంక్షోభంలో వుందని పరిశీలిస్తే పాలకుల తిరోగమన విధానాలు కారణంగా చెప్పుకోవాలి. వ్యవసాయ పశుగుణాభివృద్ధి ద్వారా భారతదేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే అవకాశాలను ఎవరు కూడా పట్టించు కోవడం లేదు. గ్రామీణ అర్థిక వ్యవస్థకు ఊతంగా ఉండే వ్యవసాయ రంగాన్ని,పాడి పరిశ్రమను శాస్త్రీయంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వాలు కృషి చేయడం లేదు. రైతులను, రైతు కూలీలను నిరంతరం సంక్షోభంలో ముంచుతున్నారు. దేశంలో వ్యవసాయ భూమి విస్తరించట్లేదు. పేద ప్రజలకు భూములు ఇవ్వడంలేదు. పాలకవర్గాలు వీటన్నింటినీ విస్మరించడం వల్లే ఈ రోజున పేదరికం పెరిగిపోతోంది. వ్యవసాయాన్ని అభివృద్ధి చేసే వివిధ ప్రణాళికలు కేవలం కాగితాలకే పరిమితం అయ్యాయి. వ్యవసాయ రంగంలో అధిక ఉత్పత్తి సాధించడం, ఆహార వస్తువుల ధరలస్థిరీకరణ సాధించడం,పేద ప్రజలకు ఆహార భద్రత కలిగించడం,
వ్యవసాయదారులు, వినియోగదారుల ప్రయోజనాల మధ్య సమతూకం సాధించడం వంటివి ముందుకు సాగడం లేదు. ముఖ్యంగా సంస్కరణలు వృద్ధిరేటును పెంచినప్పటికి నిరుద్యోగ నిర్మూలనకు పెద్దగా తోడ్పడలేదు. ముఖ్యంగా సంఘటిత రంగంలో ఉపాధి తగ్గిపోతున్నది. రెగ్యులర్ ఎంప్లాయీస్ తగ్గుతూ క్యాజువల్ లేబర్ పెరుగుతున్నారు. క్యాజువల్ లేబర్‌ను, ప్రభుత్వ ఉద్యోగులను రెగ్యులర్ ఉద్యోగులుగా మార్చకపోవడం వలన వారు అభద్రతలో వున్నారు.సమగ్రాభివృద్ధి చెందాలి అంటే పారిశ్రామిక అభివృద్ధి ద్వారానే సాధ్యమని గుర్తించి ముందుకు సాగాలి. వ్యవసాయఅభివృద్ధికి చర్యలు తీసుకోవాలి. విప్లవాత్మక చర్యలకు పూను కోవాలి.

ఉత్తేజిత దినపత్రిక

# దళితుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న జగన్

**- సింగయ్య మృతికి జగనే కారణం**

**- టిడిపి నేత: కదిరికోట ఆదెన్న**

ఎమ్మిగనూరు.



వైసీపీ అధినేత వై.యస్. జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా దళితుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని, దళితుల ఆత్మ ఘోషలతో... మరోసారి జగన్ పతనం ఖాయమని టిడిపి నాయకులు కదిరికోట ఆదెన్న పేర్కొన్నారు. ఆయన మంగళవారం పాత్రికేయులతో మాట్లాడుతూ... 2019లో అధికారం చేపట్టిన తర్వాత తొలి ఏడాది లో కరోనా సమయంలో దళితుడైన డాక్టర్ సుధాకర్ ను మానసికంగా వేధించి అతని మరణానికి జగనే కారణమవడంతో డాక్టర్ సుధాకర్ ఆత్మ ఘోషించిన ఫలితంగానే 2024 లో అధికారం కోల్పోయారని తెలిపారు. 2025 లో వైసిపి ప్రతిపక్షపాత్ర తొలి ఏడాదిలో పల్నాడు జిల్లా, రెంటపాళ్ళ పర్యటనలో... మాజీ సీఎం జగన్ కారు కిందపడి మృతి చెందిన దళితుడైన సింగయ్య ఆత్మఘోషతో 2029 ఎన్నికల్లో ఒక్క సీటు రాకుండా భూస్థాపితం కావడం ఖాయమన్నారు. దళితుల ఆత్మల ఘోషలే జగన్ పతనానికి నాంది పలుకుతున్నాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తన కారు టైర్ కింద సొంత పార్టీ కార్యకర్త పడి నలిగిపోతుంటే... కారు ఆపకుండా ముళ్ళ పొదల్లోకి ఈడ్చి పడేయించిన జగన్ కు మానవత్వం లోపించింద న్నారు. చంద్రన్న నేతృత్వంలోని కూటమి ఏడాది పాలన సుపరిపాలనగా ప్రశాంత వాతావరణం అన్ని వర్గాల ప్రజలలో ఏర్పడిందన్నారు. నేడు చంద్రన్న పాలన - చల్లని పాలనగా కొనసాగుతుందన్నారు. సింగయ్య మృతి పై పూర్తిస్థాయి విచారణ చేపట్టి బాధ్యులందరిపై చర్యలు తీసుకోవాలని కదిరికోట ఆదెన్న డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టిడిపి సీనియర్ నాయకులు, మాజీ విద్యా కమిటీ చైర్మన్ రోజా ఆర్ట్స్ ఉసేని తదితరులు పాల్గొన్నారు.



## 19వ రోజు బుట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో DSC అభ్యర్థులకు మధ్యాహ్న భోజన వసతి విజయవంతం

కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి జూన్ ఎమ్మిగనూరు జూన్ 24 మంగళవారం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో %ఞాజ% అభ్యర్థుల కోసం నిత్యం నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన వసతి ఈరోజుతో 19వ రోజుకు చేరుకుంది. అభ్యర్థుల శ్రమను ఆదరిస్తూ, వారి ఆరోగ్యం దృష్టిలో ఉంచుకుని ఫౌండేషన్ అధినేత శ్రీ బుట్టా శివ నీలకంఠ గారి సూచనల మేరకు ఈ కార్యక్రమం ప్రతిరోజూ విజయవంతంగా కొనసాగుతోంది. ఈరోజు ముఖ్య అతిథిగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు శ్రీ బజారి రెడ్డి హాజరై, అభ్యర్థులకు భోజనం వడ్డించారు. కార్యక్రమంలో నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షులు ,మునిసిపల్ వైస్ చైర్మన్ డి. నజీర్ అహమ్మద్, ఎమ్మిగనూరు మండల యువ నాయకులు బి. బసిరెడ్డి, పట్టణ మహిళా నాయకురాలు లతా రెడ్డి తదితరులు పాల్గొని, సేవా కార్యక్రమానికి మద్దతు తెలియజేశారు.

# విద్యా సమస్యలపై ఉద్యమాలకు శ్రీకారం

**వామపక్ష విద్యార్థి సంఘం నేత పి.మర్రిస్వామి పి.డి.ఎస్.యు విద్యార్థి సంఘంలో చేరిక**

**పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు రఫీ**


ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు జూన్ 24




నందికొట్కూరు డివిజన్ పరిధిలోని వామపక్ష విద్యార్థి సంఘం జిల్లా సీనియర్ నాయకులు కామ్రేడ్ పి.మర్రి స్వామి మంగళవారంనందికొట్కూరు పట్టణంలోని విజ్ఞాన్ జూనియర్ కాలేజ్ నందు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘంలో పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎండి రఫీ,సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా పిడి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్ .ఎండి రఫీ, మాట్లాడుతూ నందికొట్కూరు డివిజన్ పరిధిలోని విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమించిన కామ్రేడ్ పి.మర్రిస్వామిని నంద్యాల జిల్లా కార్యదర్శి గా ఎన్నుకోవడం జరిగింది. విప్లవ విద్యార్థి సంఘం పి.డి.ఎస్.యు లో చేరడం అభినందనీయం అనితెలియ జేశారు .కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యావ్యతిరేక విధానాలను త్రిప్పి కొట్టేందుకు విద్యార్థులు సంఘటితమై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కామ్రేడ్ మర్రి స్వామి మాట్లాడుతూ నిరంతరం విద్యారంగ సమస్యల పరిష్కారానికై ఉద్యమిస్తున్న విప్లవ విద్యార్థి సంఘం పిడిఎస్.యు లో చేరుతున్నానని తెలియజేశారు. శాస్త్రీయ విద్యా సాధన కోసం ,విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం నేటి నుండి పి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో ఉద్యమాలకు శ్రీకారం చేపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం జిల్లా కన్వీనర్ నవీన్ కుమార్ పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో శివలింగానికి ఘట్టాభిషేకం...

ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు





కాలభైరవు కరుణతో వరునుడా కరుణించు అంటూ ప్రకృతిని ప్రసన్న పరచేందుకు, రైతన్నల ఆశలను నెరవేర్చేందుకు, ఆధ్యాత్మిక శరణు ద్వారా వర్షాభిలాషతో నందికొట్కూరు పట్టణంలో ఉన్న శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి దేవాలయం లో శివలింగానికి ఘట్టాభిషేక మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, ఆకులతో, పుష్పాలతో శోభాయమానమైన అలంకరణలు చేయడం జరిగింది. కాల భైరవుని కరుణ కోరుతూ ఆలయం వేదికగా భక్తుల అంతరాత్మ నుండి వెలువడిన ప్రార్థనలు అంబరాన్ని తాకాయి. ఈ కార్యక్రమంలో కర్రెద్దుల కేదారేశ్వరప్పభాకాపురం సాంబశివప్పగాజుల, గంగప్ప,సాపూరు నాగరాజు,కర్నూలు చంద్రశేఖర్,భూమా వీరేష్,చెప్పారపు విశ్వేశ్వర కుమార్,విజయ భాస్కర్,బిక్షావర్తి మఠం మల్లికార్జునయ్యా,( పురో హితుడు)మల్లికార్జున, ( పురో హితుడు)గుజ్జుల గౌరీశ్వర్ నాయుడు యువతి యువకులు చిన్న పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# ముచ్చుమర్రి పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన సీఐ సుబ్రహ్మణ్యం.

ఉత్తేజిత. ప్రతినిధి నందికొట్కూర్ ,జూన్: 24



: నంద్యాల జిల్లా ముచ్చుమర్రి పోలీస్ స్టేషన్ మంగళవారం నందికొట్కూరు సబ్ ఇన్స్పెక్టర్ టి సుబ్రహ్మణ్యం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ జి సుబ్బారావు ను స్టేషన్ పరిధిలోని శాంతిభద్రతలపై ఆరా తీశారు. అనంతరం స్టేషన్ రికార్డు ల ను పరిశీలించారు. పోలీస్ సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు. రికార్డుల నిర్వహణ పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మండల పరిధిలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా గట్టి చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిని గుర్తించి పోలీసులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజల కు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించాలన్నారు. ప్రజలు పోలీసులకు శాంతిభద్రతలు కాపాడే విషయంలో తమ సహకారం అందించాలన్నారు.

# హమ్మయ్య యుద్ధం ముగిసింది !

ఇది యుద్ధాల కాలం. ఎవరు ఎప్పుడు ఎవరిపై దాడి చేస్తారో తలియని కాలమిది. ఉక్రెయిన్ రష్యాల మధ్య మాత్రం యుద్ధం ఇంకా కొనసాగుతోంది. గత నాలుగైదేళ్లుగా పరస్పరం ఆయుధాలతో తలపడుతూనే ఉన్నారు. ఇజ్రాయిల్ పాలస్తీన మధ్య యుద్ధం నిరంతరంగా సాగుతూనే ఉంటుంది. ఈ క్రమంలో భారత్‌లో ఉగ్రవాదుల దాడికి ప్రతీకారంగా భారత్ పాక్‌లోని ఉగ్రస్థావరాలపై దాడి చేసింది. కానీ పాక్ ప్రతిగా ఇండియాపై దాడికి తెగించింది. దీంతో భారత్ ధీటుగా స్పందించి, పాక్ రెక్కలు విరిచింది. దీంతో దిక్కుతోచని పాక్ కాళ్ల బేరానికి వచ్చింది. యుద్ధం ఆపాలన్న వినితపై మరోమాట లేకుండా భారత్ కాల్పుల విరమణకు అంగీకరించింది. దీంతో జరగాల్సిన యుద్ధం ఆగిపోయింది. అయితే ఈ యుద్ధాన్ని తానే ఆపించానని ప్రగల్భాలు పలికిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు భంగపాటు తప్పలేదు. కాల్పుల విరమణలో ట్రంప్ పాత్ర లేదని ప్రదాని మోడీ తేల్చేశారు. ఇకపోతే ఇది ముగిసిన కొన్నాళ్లకే ఇజ్రాయిల్ ఇరాన్‌పై దాడి చేసింది. ఇరాన్ కూడా ప్రతిదాడులతో తెగబడింది. చివరకు అమెరికా కూడా రంగంలోకి దిగి ఇరాన్‌పై ప్రతాపం చూపింది. చివరకు పక్షం రోజులకు కాల్పుల విరమణకు ఇరు దేశాలు అంగీకరించాయి. ఇక్కడా తానే యుద్ధాన్ని ఆపాలని కోరినట్లుగా ట్రంప్ ప్రకటించారు. మొత్తంగా పశ్చిమాసియాలో యద్ధభయం ముగిసింది. లేకుంటే చమురు ధరలపై విపరీత ప్రభావం పడేది. అలాగే ప్రపంచ ఆర్థిక వ్యవస్థపైనా ఇది ప్రభవం చూపేది. ఆయుధ సంపత్తి కలిగిన దేశాలు తమ ఆయుధానలు పరీక్షించు కోవడానికి ఇలాంటి ప్రయత్నాలు చేస్తున్నాయి. రష్యా దాడులు మాత్రం ఆపడంలేదు. ఉక్రెయిన మాదేనంటూ రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రకటన చేశాడు. నిజానికి ఆయా దేశాల నేతల యుద్ధకాంక్షల వల్ల సామాన్యులు నలిగి పోతున్నారు. పూర్వం కూడా రాజులు ఇలాగే నిరంతరంగా యుద్ధాలతో కాలం గడిపేవారు. రాజ్యాలను కొల్లగొట్టేవారు. ఇప్పుడు మరో రూపంలో సామ్రాజ్యవాదం కొనసాగుతోంది. తమ పెత్తనాన్ని అంగీకరించడం లేదన్న ఏకైక కారణంతో ఉక్రెయిన్‌పై రష్యా దాడికి తెగించింది. ఇరాన్ అణ్వస్త్ర ప్రయోగాలు చేస్తోందన్న కారణంతో ఇజ్రాయిల్, అమెరికాలు దాడికి తెగించాయి. ఈ దాడలతో ఇరాన్‌కు జరగాల్సిన నష్టం జరిగింది. అయితే పెద్దన్న పాత్రను పదిలపర్చుకోవాలన్న అమెరికా ఈ తరహా దాడులను ప్రోత్సహించడం సరికాదు. ఇజ్రాయెల్–ఇరాన్ యుద్ధంలో, పరోక్షంగా అన్నీతానై ఇజ్రాయెల్‌తో కథనడిపించిన అమెరికా, ప్రత్యక్షంగా దిగాలా వద్దా అన్న నిర్ణయాన్ని ఓ రెండువారాల్లో తీసుకుంటానని ట్రంప్ ప్రకటించాడు. జి7 సదస్సు నుంచి అర్థాంతరంగా అమెరికా చేరుకున్నారు. వచ్చీ రాగానే పథక రచన చేసి గత ఆదివారం ఇరాన్‌పై బాంబుల వర్షం కురిపించారు. అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో తనను తాను యుద్ధవ్యతిరేకిగా ప్రచారం చేసుకున్న ట్రంప్ స్వయంగా యుద్ధానికి సై అన్నాడు. అయితే ఇరాన్ దెబ్బతినడంతో ఇక లాభం లేదనుకుని యుద్ధాన్ని ముగిస్తున్నట్లుగా ప్రకటించారు. అమెరికా నిరంతర యుద్ధాల్లో మునిగితేలడంతో ప్రపంచంలో అశాంతి చెలరేగిందంటూ ఆరోపిస్తూ వచ్చిన ట్రంప్ , తాను అధికారంలోకి రాగానే అన్ని యుద్ధాలనీ ఆపేసి ప్రపంచానికి శాంతినిస్తానన్నాడు. ఆర్నెల్లకాలంలోనే ఆయన తన అసలు రంగును బయటపెట్టాడు. ఆదివారం తెల్లవారుజామున ఏడు బి2 స్పిరిట్ బాంబర్లు ఇరాన్‌లోకి ప్రవేశించి, మూడు అణుస్థావరాలమీద బంకర్ బస్టర్ బాంబులు కురిపించాయి. ఇజ్రాయెల్ చేద్దామనుకున్న పనిని తానే స్వయంగా పూర్తిచేశారు. ఫర్డో, నతాంజ్ పాటు, శుద్ధిచేసిన యురేనియంను భారీ ఎత్తున నిల్వచేసిన ఇసఫహాన్ అణుకేంద్రాన్ని నాశనం చేయడానికి అదనంగా సబ్‌మెరైన్లనుంచి ప్రయోగించిన టామాహాక్ క్రూయిజ్‌మిసైళ్ళను ఉపయోగించారని వార్తలు వచ్చాయి. బీటూ బాంబర్లు, వందలాది యుద్ధవిమానాలు, సబ్‌మెరైన్లతో సహా

సర్వశక్తులనూ వాడి అమెరికా జరిపిన ఈ దాడిలో ఇరాన్ అణుస్థావరాలు ధ్వంసమైపోయాయి. పూర్తిగా, సమూలంగా వాటిని తుడిచిపెట్టేసినట్టు ట్రంప్ ప్రకటించాడు. చివరకు ఫలితం తేలింది కనుక యుద్ధం ముగిస్తున్నట్లు ప్రకటించాడు. అణ్వస్త్రవ్యాప్తి నిరోధక ఒప్పందం ఎన్‌పిటీలో భాగస్వామి కాకుండా, భారీగా అణ్వాయుధాలు పోగేసుకున్న ఇజ్రాయెల్, ఆ ఒప్పందంమీద సంతకం చేసిన ఇరాన్ దగ్గర అణ్వాయుధాలు పోగుబడివున్నాయన్న ఆరోపణతో, ఇరాన్‌ను నిరాయుధం చేయడమే తన లక్ష్యంగా ప్రకటించి జూన్ 13న ఈ యుద్ధంలోకి దిగింది. కదనరంగంలోకి అమెరికా ప్రత్యక్షప్రవేశంతో ఆ మూడు అణుకేంద్రాలను నాశనం చేయడమనే లక్ష్యం పరిపూర్ణమైంది. అందుకే వెంటనే యుద్ధం ఆగిపోవాలి. ప్రపంచం ఇక కంటినిండా నిద్రపోవచ్చునని ప్రకటించి యుద్ధ విరమణను ప్రకటించేశాడు. అణుస్థావరాల నాశనంతో ఇరాన్ కాళ్ళబేరానికి వస్తుందని ట్రంప్ నమ్ముతున్నారు. శాంతిచర్చలకు, ఒప్పందాలకు కాలం చెల్లిందని, ఇక ప్రతీకారమే మిగిలిందని ప్రకటించిన ఇరాన్ కూడా శాంతిని కోరుకుంటూ యుద్ధ విరమణకు ముందుకు రావడం ఆహ్వానించదగ్గ పరిణామం. ఎందుకంటే ఇందులో ఎవరు పట్టుదలకు పోయినా మారణహోమం తప్పదు. ప్రతీకారం తీర్చుకుంటామని ఇరాన్ హెచ్చరించినా ఆపని చేసే శక్తి లేదనే చెప్పాలి. దోహాలో ఉన్న అమెరికా స్థావరంపై దాడి చేసినా అది కూడా నామమాత్రమనే చెప్పుకోవాలి. ఇరాన్‌కు అత్యంత సమీపంలోనే అది గట్టిగాదెబ్బతీయగల దూరంలోనే అమెరికా స్థావరాలు అనేకం ఉన్నాయి. అయినా సాహసం చేయలేకపోయింది. హోర్ముజ్ జలసంధి మూతబడే ప్రమాదం ఉందంటూ వార్తలు రావడంతో స్టాక్‌మార్కెట్లు తలకిందులయ్యాయి. చమురుధరలు అమాంతంగా పెరిగాయి. ఎగబాకుతున్నాయి. ఇరాన్‌కు మాటసాయం చేస్తున్న దేశాలు ఆయుధాలతో ఆదుకుంటాయన్న నమ్మకం లేకుండా పోయింది. ఈ క్రమంలో ప్రపంచానికి ఇంధనాన్ని సమకూర్చే ఈ కీలకమైన ప్రాంతం యుద్ధజ్వాలల్లో కొనసాగడం సరికాదు.

# రైతులకు మార్కెట్ సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది ...





**మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాదరెడ్డి...**

ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు

మండల పరిధిలోని రైతులకు అధిక దిగుబడి వచ్చే నాణ్యమైన విత్తనాలు పంపిణీ చేయాలని సంబంధిత అధికారులను కోరారు. మంగళవారం నందికొట్కూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తగ్గుతుంటే కనీస బాధ్యత మీకు లేదా అంటూ గ్రామ సర్పంచ్ కురువ ఎల్లయ్య ఎం పి డి వో ను ప్రశ్నించారు. మంగళవారం నందికొట్కూర్ నియోజకవర్గం మిడుతూరు మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం జరిగింది. వివిధ శాఖల అధికారులు తమ నివేదికలను చదివారు. మండల వ్యవసాయ అధికారి పీరు నాయక్ మాట్లాడుతుండగా సహకార సొసైటీలో రాబోయే రబీకి ముందుగానే నాణ్యమైన విత్తనాలు ఫర్టిలైజర్ ఎక్కువ స్టాక్ ఉంచుకోవాలని రైతులకు కావలసిన వాటిని మార్కెట్ తరపున సహకారం అందిస్తామని ఏఎంసీ చైర్మన్ ప్రసాద్ రెడ్డి ఎంఏఓకు సూచించారు. కరెంట్ కోతలతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఈ సమస్యను సరిచేయాలని విద్యుత్ శాఖ ఏఈ క్రాంతి కుమార్ కు సూచించారు. మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఉన్న రోడ్డు అధ్వానంగా ఉందని అదేవిధంగా పీరు సాహెబ్ పేట రోడ్డు మరియు మిడుతూరు గార్గేయపురం రోడ్డు గుంతల మయంగా ఉండటంతో ప్రయాణికులు ప్రమాదాలకు గురి అవుతున్నారని రోడ్లను బాగు చేయాలని మీరు మండలంలో పర్యటించారు ఎప్పుడో వస్తారు వెళ్తారంటూ ఆర్అండ్ భీ ఏఈ మనోధర్ ను ప్రజా ప్రతినిధులు నిలదీశారు. జలకనూరు గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో గతంలో 110 మంది విద్యార్థులు ఉంటే ప్రస్తుతం 47 మంది మాత్రమే ఉన్నారని అందరూ ప్రైవేటు పాఠశాలల

వైపు మొగ్గు చూపుతున్నారని కనీసం పాఠశాలల వైపు చూడాల్సిన బాధ్యత మీకు లేదా అంటూ ఎంఈఓ ఫైజున్నిసా బేగంపై గ్రామ సర్పంచ్ ప్రశ్నించారు .రాస్తా లేని పొలాలకు రస్తా ఇవ్వమని జీవో వచ్చింది గత ఆరు నెలలుగా తిరుగుతునన్నా పొలాల రస్తాలకు దారి చూపడం లేదని గ్రామంలో లేనిపోని సమస్యలు తహసిల్దార్ సృష్టిస్తున్నారంటూ తలముడిపి సర్పంచ్ వెంకటేశ్వర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ పి దశరథ రామయ్య మరియు మండల అధికారులు పాల్గొన్నారు.



## కంచగచ్చబౌలి భూములపై విచారణ వాయిదా

**హైదరాబాద్:** కంచ గచ్చిబౌలి భూములపై తెలంగాణ హైకోర్టులో సోమవారం విచారణ జరిగింది. తదుపరి విచారణను సీజే ధర్మాసనం 3 వారాలకు వాయిదా వేసింది. కంచ గచ్చిబౌలి భూములను గతంలో టీజీఐఐసీకి రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. భూమిని అభివృద్ధి చేసి ఐటీ కంపెనీలకు కేటాయించేలా టీజీఐఐసీ ప్రణాళికను సిద్ధం చేసింది. ఈక్రమంలో భూములను జేసీబీలతో చదును చేసింది. దీన్ని అడ్డుకోవాలంటూ హైకోర్టులో వేర్వేరుగా 4 ప్రజాప్రయోజన వ్యాజ్యాలు దాఖలయ్యాయి. వాదనల సందర్భంగా.. టీజీఐఐసీకి భూమిని అప్పగిస్తూ జారీ చేసిన జీవోను రద్దు చేయాలని పిటిషనర్లు కోరారు. సుప్రీంకోర్టులో దీనిపై విచారణ ఉండటంతో.. హైకోర్టు 3 వారాలకు వాయిదా వేసింది.

# భారాస హయాంలో నిధులివ్వకుండానే పనులు

**బడ్జెట్ వినియోగంలో పారదర్శకత తీసుకురావడంతోపాటు కేటాయింపులకు తగ్గట్లుగా నిధులను ఖర్చు చేసేలా... అన్ని శాఖల్లో అవసరమైన మార్పులు తీసుకొస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క వెల్లడించారు.**

హైదరాబాద్: బడ్జెట్ వినియోగంలో పారదర్శకత తీసుకురావడంతోపాటు కేటాయింపులకు తగ్గట్లుగా నిధులను ఖర్చు చేసేలా... అన్ని శాఖల్లో అవసరమైన మార్పులు తీసుకొస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క వెల్లడించారు. భారాస హయాంలో కేటాయింపులతో సంబంధం లేకుండా భారీగా పనులు మంజూరు చేయడం, వాటిని ఏళ్ల తరబడి సాగదీయడం, కొన్నింటిని కాగితాల్లో తప్ప ప్రారంభించకపోవడం, మరికొన్ని శాఖల్లో కేటాయింపులకు మించి ఖర్చు చేయడం, ఇంకొన్నింట్లో అసలు ఖర్చే చేయకపోవడం వంటి కారణాలతో రాష్ట్రంలో ఆర్థిక అరాచకత్వం ఏర్పడిందన్నారు. దీన్ని సంస్కరించి, గాడిలో పెట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. బడ్జెట్ పరిమితులను పరిగణనలోకి తీసుకొని పనులకు ప్రాధాన్యాన్ని నిర్ణయించడం, చాలావరకు పూర్తయిన పనులను గుర్తించడం, వాటిని ముగించేందుకు తీసుకోవాల్సిన చర్యలను సిఫార్సు చేసేందుకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఛైర్మన్‌గా, నీటిపారుదల, రోడ్లు-



**అప్పటి పెండింగ్ పనుల విలువ రూ.1.75 లక్షల కోట్లు వీటన్నింటినీ మంత్రివర్గ ఉపసంఘం పరిశీలిస్తుంది**

భవనాలు, పరిశ్రమల శాఖల మంత్రులు సభ్యులుగా ప్రభుత్వం సబ్ కమిటీని నియమించింది.పూర్తయిన వాటికి తాజాగా అనుమతివ్వాల్సిన పరిస్థితి

"గత ప్రభుత్వ హయాంలో... కొన్ని పనులను ఐదారేళ్ల కిందట మంజూరు చేసినా ప్రారంభించలేదు. ఇవి ప్రాధాన్యమైనవో కావో తెలియదు. ఆర్థిక శాఖ అనుమతి లేకుండానే మంజూరు చేసి, పని పూర్తిచేసి బిల్లులు చెల్లించలేని పరిస్థితి సైతం ఉంది. ఉదాహరణకు నిజామాబాద్ జిల్లాలో రూ.79 కోట్లతో ఒక ఎత్తిపోతల పథకాన్ని మంజూరు చేసి, నిర్మాణం పూర్తిచేశారు. బిల్లు మాత్రం చెల్లించలేదు. ఇప్పుడా బిల్లు చెల్లించాలని దస్త్రం రాగా... పరిశీలిస్తే ఆర్థికశాఖ అనుమతే లేనట్లు తేలింది. ఇలాంటి పనులను మొదట కొత్తగా మంజూరు(ర్యాటిఫై) చేసి, తర్వాత బిల్లులు చెల్లించాల్సిన పరిస్థితి నెలకొంది. సాగునీటి రంగంలో, ఆర్అండ్‌బీలో 80–90% వరకు పూర్తయిన పనులు చాలా సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్నాయి. ఇలాంటి వాటిని పూర్తి చేయడానికి ప్రాధాన్యమిచ్చేలా సిఫార్సులు చేయనున్నాం. మధిర నియోజకవర్గంలో వైరా నదిపై వంతెన నిర్మించారు. కానీ, కిందకు దిగే అనుసంధానం(లింక్) పూర్తికాకపోవడంతో వినియోగంలోకి రాలేదు. గిరిజన గురుకుల సంక్షేమ భవనాల్లో కొన్ని 90% వరకు పూర్తయ్యాయి. తక్కువ నిధులతో పూర్తయ్యే ఇలాంటి పనులన్నీ పూర్తి చేస్తాం" అని భట్టి తెలిపారు. ఆ భారం మాపై పడింది.."బడ్జెట్‌లో 1:3 నిష్పత్తిలో నిధులు మంజూరు చేస్తేనే పనులు కొనసాగుతూ...పూర్తవుతుంటాయి. అయితే గత ప్రభుత్వం ఒక విధానమంటూ లేకుండా వ్యవహరించింది. ఆర్థిక శాఖ అనుమతి లేకుండానే వివిధ పనులను మంజూరు చేయడంతోపాటు పూర్తి చేశారు. 2023 డిసెంబరు నాటికి గత ప్రభుత్వం మంజూరు చేసి, బిల్లులు పెండింగ్‌లో పెట్టిన పనుల విలువ రూ.1.75 లక్షల కోట్లు. ఇప్పుడు వీటికి చెల్లింపులు చేయాల్సిన భారం మాపై పడింది. చేసిన ఖర్చులోనూ శాఖల మధ్య సమతౌల్యమే లేదు. కొన్ని శాఖల్లో 105% ఖర్చు చేస్తే, కొన్నింట్లో 40% కూడా చేయలేదు. ఇలా సమతౌల్యం దెబ్బతినకూడదని, బడ్జెట్‌ను మించి ఎక్కువ పనులను మంజూరు చేసి... ఆనక వాటిని చేపట్టలేని పరిస్థితి రాకూడదని, మొత్తంగా పనులు, నిధులు, ఖర్చులపై ఒక విధానపరమైన నిర్ణయం తీసుకోవడానికే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి... ఉపసంఘాన్ని ఏర్పాటు చేశారు" అని భట్టి వెల్లడించారు.

# గోవాలో అదిరిపోయే ఫెసిలిటీలతో..!

వర్క్ ఫ్రమ్ హోమ్ తెలుసు.. వర్క్ ఫ్రమ్ ఆఫీస్ తెలుసు.. మరి వర్కేషన్ గురించి మీకు తెలుసా? వర్క్ ప్లస్ వెకేషన్. అంటే వెకేషన్‌కు వెళ్లి అక్కడే ఎంజాయ్ చేస్తూ వర్క్ చేయడం అన్నమాట. కరోనా పుణ్యమా అని ఈ కాన్సెప్ట్‌కు డిమాండ్ ఎక్కువైంది. టూరిజం సంస్థలు ఇప్పుడు ఉద్యోగులు, ట్రావెలర్స్‌కు అన్ని వసతులు కల్పిస్తూ వర్కేషన్ ప్లాన్ చేస్తున్నాయి. ఇప్పుడు గోవా కూడా బెస్ట్ వర్కేషన్ స్పాట్‌గా మారనుంది. కొవిడ్ సమయంలో ఎక్కువ కేసులు పెరగడం.. ఆంక్షలు ఎక్కువ ఉన్న నేపథ్యంలో వర్క్ ఫ్రమ్ హోమ్‌కు డిమాండ్ పెరిగిన సంగతి తెలిసిందే. అయితే అదే సమయంలో చాలా మంది ఉద్యోగులు.. కొత్తగా వర్కేషన్ కాన్సెప్ట్‌కు తెరతీశారు. దూరంగా వెకేషన్‌కు వెళ్లి వర్క్ చేయడాన్ని వర్కేషన్ అని పిలుస్తున్నారు. వర్క్ అండ్ వెకేషన్.. రెండూ కలిపి వర్కేషన్ అన్నమాట. ఇక ఉద్యోగుల్లో ఒత్తిడి తగ్గించి.. ఉత్సాహాన్ని మరింత పెంచే ఈ కాన్సెప్ట్‌కు కొంత కాలంగా డిమాండ్ పెరిగిందని చెప్పొచ్చు. దీంతో మరింత పాపులర్ కాగా.. వర్కేషన్స్ కోసం పలు టూరిజం సంస్థలు కావాల్సినటువంటి అన్ని ఏర్పాట్లు చేస్తున్నాయి. మంచి ఆఫర్లు కూడా ప్రకటిస్తున్నాయి. వర్కేషన్ అంటే ఎక్కడో దూరంగా ఉన్నటువంటి మంచి మంచి ప్రాంతాల్లో ప్రకృతిని ఆస్వాదిస్తూ పని చేయొచ్చు. హిమాచల్ ప్రదేశ్, మేఘాలయ, కేరళ, గోవాల్లోని బెస్ట్ స్పాట్స్‌కు వెళ్లి కూడా చేయొచ్చు. ఇక ఇప్పుడు వర్కేషన్ కాన్సెప్ట్‌కు మరింత ప్రచారం కల్పించే దిశగా గోవా ప్రభుత్వం అడుగులు వేస్తోంది.

గోవాకు వచ్చే సందర్శకుల కోసం వారు పని చేసుకునే విధంగా కో-వర్కింగ్ స్పేస్‌లు ఏర్పాటు చేసేందుకు ప్లాన్ చేస్తున్నట్లు అక్కడి పర్యటక శాఖ ప్రకటించింది. ఇందుకోసం మోర్జిమ్, ఆశ్విమ్ బీచ్‌ల్లోనూ వసతులు కల్పించనున్నట్లు తెలిపింది. ఇలా వర్కేషన్‌కు ప్రోత్సహిస్తే దానికి అనుగుణంగానే రాష్ట్ర పర్యటకానికి కూడా ఊతమందించినట్లు అవుతుందని ఆశిస్తున్నట్లు చెప్పారు టూరిజం కార్యదర్శి సంజీవ్ అహూజా. ముఖ్యంగా విదేశాల నుంచి టూరిస్టులు ఎక్కువగా వచ్చి ఇక్కడ వర్కేషన్ చేస్తారని అనుకుంటున్నట్లు వివరించారు. ముఖ్యంగా ఇలా గోవా బీచ్‌లకు వచ్చి వాటిని ఎంజాయ్ చేస్తూ.. పని చేసుకునేందుకు వీలుగా కొత్తగా నోమడ్ వీసాల్ని (సంచార వీసా) జారీ చేసే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు అహూజా చెప్పారు. ఆయా బీచ్‌ల్లో అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తామని.. ఇప్పటికే ఆ పనులు వేగవంతం చేసినట్లు స్పష్టం చేశారు. వర్కేషన్ కోసం వచ్చేవారి కోసం నోమడ్ వీసాల్ని అందించే దిశగా కృషి చేయాలని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం.. కేంద్ర హోం శాఖ, విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు లేఖ రాసినట్లు చెప్పారు. వర్కేషన్ కోసం ఇప్పటికే పెద్దవాళ్ల వర్క్ ఫ్రం హోం

సహా వారి పిల్లల ఆన్‌లైన్ క్లాసులకు ఇబ్బందుల్లేకుండా.. హై స్పీడ్ ఇంటర్నెట్ కనెక్టివిటీ, గ్యాడ్జెట్స్, పవర్ ఇలా అన్ని రకాల వసతులు కల్పిస్తున్నాయి కొన్ని టూరిజం కంపెనీలు. మెడికల్, ఫస్ట్ ఎయిడ్ సదుపాయాలు, ఫ్రెష్ అండ్ హెల్తీ ఫుడ్ వంటివి వర్కేషన్‌లో ఉంటాయి. గోవా సహా ఉత్తరాఖండ్‌లోని ముస్సోరి, డెహ్రాడూన్, నైనిటాల్ వంటి ప్రాంతాలు.. హిమాచల్ ప్రదేశ్‌లోని బిర్..



## తమ పౌరులకు అమెరికా హెచ్చరికలు

ఉక్రెయిన్‌తో గత రెండేళ్లుగా దండయాత్ర సాగిస్తోన్న రష్యాపై అంతర్జాతీయ సమాజం ఆంక్షలు విధించింది. అయినా సరే పుతిన్ మాత్రం వెనక్కి తగ్గడం లేదు. ఈ ఆంక్షలను బేఖాతరు చేస్తూ యుద్ధాన్ని కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో రష్యా రాజధాని మాస్కో నగరంలో ఉగ్రదాడులకు ప్లాన్ చేసినట్టు అమెరికా నిఘా వర్గాలు పసిగట్టాయి. దీంతో అక్కడ తమ పౌరుల భద్రత కోసం అడ్వైజరీ జారీచేసింది. వచ్చే రెండు రోజుల్లో భారీ పేలుళ్ల జరుగుతాయని అంచనా వేసింది.



రష్యాలోని తమ పౌరులకు అమెరికా హెచ్చరికలు చేసింది. మాస్కోలోని రద్దీ ప్రాంతాలు, జన సమూహాలకు దూరంగా ఉండాలని, తీవ్రవాదులు దాడికి ప్లాన్ చేశారని రష్యాలోని అమెరికా రాయబార కార్యాలయం హెచ్చరించింది. తక్షణమే రష్యాను విడిచిపెట్టాలని పదేపదే కోరిన రాయబార కార్యాలయం.. ముప్పు స్వభావం గురించి పూర్తి వివరాలను మాత్రం వెల్లడించలేదు. అయితే, గుమిగూడి ఉండొద్దని, చుట్టూ పరిసరాల గురించి గమనించాలని సూచించింది.

మాస్కోలో జనసమూహాలు,కచేరీలను లక్ష్యంగా చేసుకుని దాడులకు తీవ్రవాదులు కుట్రలు చేశారన్న నివేదికలను పర్యవేక్షిస్తోంది.. రాబోయే 48 గంటల్లో పెద్ద సమావేశాలకు దూరంగా ఉండాలని అమెరికా పౌరులకు సూచిస్తున్నాం' అని రాయబార కార్యాలయం తన వెబ్‌సైట్‌లోని పేర్కొంది. ఉక్రెయిన్‌పై దండయాత్ర.. 1962 క్యూబా సంక్షోభం తర్వాత పశ్చిమ దేశాలతో రష్యా సంబంధాలలో లోతైన సంక్షోభాన్ని రేకెత్తించింది. ఉక్రెయిన్‌కు సాయంగా పశ్చిమ దేశాలు తమ సైనికులను పంపితే అణు యుద్ధాన్ని ఎదుర్కొక తప్పదని పుతిన్ హెచ్చరించారు. అమెరికాతో సంబంధాలు ఎన్నడూ లేనంత అధ్వాన్నంగా ఉన్నట్టు మాస్కో పేర్కొంది. ఉక్రెయిన్‌కు ఆర్థిక, ఆయుధాలు, తెలివితేటలతో మద్దతు ఇవ్వడం ద్వారా అమెరికా రష్యాకు వ్యతిరేకంగా పోరాడుతోందని మండిపడింది.

## ప్రాణాలు తీస్తున్న ప్యారెట్ ఫీవర్.. లక్షణాలు ఏంటంటే?

ఇప్పుడు ఈ వ్యాధి ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర భయాందోళనలు రేకెత్తిస్తోంది. యూరప్ దేశాల్లో ఈ ప్యారెట్ ఫీవర్ పేరు చెబితేనే అక్కడివారు గజగజ వణికిపోతున్నారు. ఈ ప్యారెట్ ఫీవర్ కారణంగా ఇప్పటివరకు యూరప్ దేశాల్లో ఐదుగురు ప్రాణాలు కోల్పోయినట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఇంతకీ అసలు ఈ ప్యారెట్ ఫీవర్ అంటే ఏంటి. దాని లక్షణాలు ఎలా ఉంటాయి. అది ఎలా వ్యాప్తి చెందుతుంది అనే విషయాలు ఈ స్టోరీలో తెలుసుకుందాం. కరోనా మహమ్మారి కొన్నేళ్లుగా ప్రపంచాన్ని గడగడలాడిస్తోంది. ప్రపంచంలో ఉన్న అన్ని దేశాలు ఈ కొవిడ్ వైరస్ ధాటికి అతలాకుతలం అయ్యాయి. ఈ క్రమంలోనే తాజాగా మరో వ్యాధి భయభ్రాంతులకు గురి చేస్తోంది. ప్యారెట్ ఫీవర్ అనే వ్యాధి ప్రస్తుతం యూరప్ దేశాలకు చుక్కలు చూపిస్తోంది. బ్యాక్టీరియా ఇన్‌ఫెక్షన్ వల్ల వ్యాప్తి చెందే ఈ ప్యారెట్ ఫీవర్ కారణంగా యూరప్ దేశాల్లో ఇప్పటివరకు మృతుల సంఖ్య ఐదుకు చేరింది. ఇక ఈ ప్యారెట్ ఫీవర్ కేసుల సంఖ్య కూడా భారీగా పెరుగుతుండటంతో ప్రపంచ దేశాలు తీవ్ర కలవరపాటుకు గురవుతున్నాయి. ఐరోపా దేశాలైన ఆస్ట్రియా, డెన్మార్క్, జర్మనీ, స్వీడన్, నెదర్లాండ్స్ దేశాల్లో ఈ ప్యారెట్ ఫీవర్ కేసుల సంఖ్య క్రమంగా పెరుగుతున్నట్లు నివేదికలు తెలుపుతున్నాయి. ఇప్పటివరకు ఐదుగురు ప్రాణాలు కోల్పోయినట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ–డబ్ల్యూహెచ్ఓ తాజాగా వెల్లడించింది. ఈ ప్యారెట్ ఫీవర్ వ్యాధి వ్యాప్తిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని పేర్కొంది. క్లామిడియా పిట్టాసి అనే బ్యాక్టీరియా వల్ల పిట్టకోసిస్ అనే వ్యాధి వస్తుంది. ఈ పిట్టకోసిస్ వ్యాధినే ప్యారెట్ ఫీవర్‌గా పిలుస్తున్నారు. పౌల్ట్రీ, అడవి, పెంపుడు పక్షుల వల్ల ఈ ప్యారెట్ ఫీవర్ వ్యాప్తి చెందుతుంది. ఇన్‌ఫెక్షన్ సోకిన పక్షుల్లో వ్యాధి లక్షణాలు కనిపించకపోయినప్పటికీ ఈ ప్యారెట్ ఫీవర్ సంక్రమించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయితే ఈ ప్యారెట్ ఫీవర్ వ్యాప్తి యూరోపియన్ దేశాల్లోనే ఎక్కువగా ఉన్నట్లు తెలిపారు. గత 5 ఏళ్లుగా యూరప్ దేశాల్లో పదుల సంఖ్యలో కేసులు నమోదైనట్లు ఆయా దేశాల్లో లెక్కలు చెబుతున్నాయి. కానీ ఈ కేసుల కంటే నిజానికి ఈ సంఖ్య మరింత



ఎక్కువగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలోనే అమెరికా వ్యాధి నియంత్రణ, నిర్మూలన కేంద్రం రంగంలోకి దిగింది. ఈ ప్యారెట్ ఫీవర్ సోకిన పక్షులు స్రవించే వ్యర్థాలతోపాటు వాటి నుంచి వచ్చే ధూళి కణాలను పీల్చడం వల్ల ఈ వ్యాధి మనుషులకు సోకే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇవి మాత్రమే కాకుండా పక్షులు కరవడం వల్ల కూడా నేరుగా మానవులకు ఈ ప్యారెట్ ఫీవర్ వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు. ఆ ప్యారెట్ ఫీవర్ సోకిన జంతువులను తినడం ద్వారా ఈ వ్యాధి వ్యాప్తి చెందదని స్పష్టం చేశారు. ఇక మనుషులకు సోకిన తర్వాత ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందడం సాధ్యమే అయిన ప్పటికీ.. ఇప్పటివరకు ఇలాంటి సంఘటనలు జరిగిన దాఖ లాలు లేవని పలు అధ్యయ నాలు వెల్లడిస్తున్నాయి. ఇక ఈ ప్యారెట్ ఫీవర్ సోకిన వారికి వ్యాధి లక్షణాలు సాధారణం గానే కనిపిస్తాయి. అయితే 5 రోజుల నుంచి 14 రోజుల తర్వాతే ఈ లక్షణాలు బయటికి వస్తాయి. తల, కండ రాల నొప్పి, పొడి దగ్గు, జ్వరం, చలిగా ఉండ టం వంటి లక్షణాలు ఉంటాయని డాక్టర్లు వెల్లడించారు. ఇక ఈ ప్యారెట్ ఫీవర్ చికిత్సలో యాంటీ బయాటిక్స్ సమర్థవంతంగా పనిచేస్తా యని గుర్తించారు. అయితే ఈ ప్యారెట్ ఫీవర్ కారణంగా మరణించడం చాలా అరుదు అని చెబుతున్న ప్పటికీ.. ఇప్పటివరకు ఐదుగురు ప్రాణాలు కోల్పోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.


## మోదీ మహిళా దినోత్సవ కానుక



దేశీయ దిగ్గజ ఐటీ సంస్థ ఇన్ఫోసిస్ సహ–వ్యవస్థాప కుడు నారాయణ మూర్తి సతీమణి సుధామూర్తికి మరో అరుదైన అవకాశం దక్కింది. ఇన్ఫోసిస్ మాజీ ఛైర్మన్‌గా.. రచయిత గా తనకంటూ ఓ ప్రత్యేకత చాటుకున్నారు సుధా మూర్తి. తాజాగా, పెద్దల సభకు ఆమెను నామినేట్ చేస్తూ రాష్ట్రపతి ఆమోదం తెలిపారు. ఈ విషయాన్ని ప్రధాని మోదీ స్వయంగా తెలియజేశారు. తన కుమార్తె అక్షతామూర్తి మూడు నెలల పాపగా ఉన్నప్పుడు తల్లిదండ్రుల వద్ద ఉంచాల్సి వచ్చింది. ఇన్ఫోసిస్ మాజీ ఛైర్మన్, రచయిత్రి సుధామూర్తిని రాజ్యసభకు నామినేట్ చేస్తూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా ఈ విషయాన్ని వెల్లడించారు. సుధామూర్తి నియామకానికి రాష్ట్రపతి ఆమోదం తెలిపినట్టు తెలిపారు. ఈ మేరకు సామాజిక మాధ్య మం ట్విట్టర్ (ఎక్స్) వేదికగా ప్రధాని తెలియజేశారు. సుధామూర్తిపై ఈ సంద ర్భంగా ప్రధాని మోదీ ప్రశంసలు కురిపించారు. సామాజిక సేవ, విద్యలో ఆమె చేసిన సేవలను మోదీ కొనియాడారు. 'సుధామూర్తిని రాజ్యసభకు రాష్ట్రపతి నామినేట్ చేశారనే వార్త చెప్పడానికి సంతోషిస్తున్నాను.. సామాజిక సేవ, దాతృత్వం, విద్యతో సహా విభిన్న రంగాలకు సుధా జీ చేసిన కృషి అపారమైనది.. స్ఫూర్తిదాయకం. ఆమె రాజ్యసభలో ఉండటం మన 'నారీ శక్తికి శక్తివంతమైన నిదర్శనం.. . దేశ సమర్థతని, మహిళల శక్తిని పెంచాలన్న మా లక్ష్యానికి ఇదో గొప్ప ఉదాహరణ' అని మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఇక, ఇన్ఫోసిస్ ఎదుగుదలలో సుధామూర్తి శ్రమ ఎంతగానో ఉంది. ఆ సంస్థకు ఛైర్మన్ హోదాలోనూ పనిచేశారు. ప్రస్తుతం 83.92 బిలియన్ డాలర్ల విలువ కలిగిన స్థాయికి చేరిన ఇన్ఫోసిస్ ప్రారంభంలో చాలా సవాళ్ళను ఎదుర్కొన్నట్లు, దాని కోసం అనేక త్యాగాలను చేయాల్సి వచ్చినట్లు సుధామూర్తి ఇటీవల ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. తమ కుమార్తె అక్షతా మూర్తిని మూడు నెలల చంటిబిడ్డను తమ తల్లిండంద్రుల దగ్గర వదిలిపెట్టాల్సి వచ్చిందని వెల్లడించారు. ఒక కంపెనీ స్థాపించినప్పుడు.. ఎదురయ్యే కష్టమైన ఎన్నో సవాళ్ళను ఎదుర్కోవాల్సిన అవసరం ఉందని సుధామూర్తి చెప్పారు. పిల్లల పెంపకం విషయం లోనూ చాలా జాగ్రత్తగా ఉండాలని ఒక సంద ర్భంలో సూచించారు. 'ఎవరి కలలు వారివే. తల్లిదండ్రులు తమ కలలను పిల్లల మీద రుద్దకూడదు. పిల్లలు ప్రతి ఒక్కరికీ తమకంటూ కొన్ని ఆశలు, ఆశయాలు, ఆకాంక్షలు ఉంటా యి. వాటిని తల్లిదండ్రులు గౌరవించాలి.. వ్యక్తి గౌరవాన్ని, వ్యక్తిత్వాన్ని గుర్తించడానికి డబ్బు ప్రామాణికం కాదు. క్లాసులోని పిల్లల్లో కొందరు ఎక్కువ డబ్బు ఉన్న ఇంటి వాళ్లు ఉంటారు. కొందరు తక్కువ డబ్బు ఉన్న వాళ్లు ఉంటారు. అందరితో ఒకేరకంగా స్నేహంగా మెలగాలని పిల్లలకు నేర్పించాలి' అని చెబుతారు సుధామూర్తి.

## విమానం గాల్లో ఉండగా ఊడిపోయిన టైరు..

అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి బయలుదేరిన విమానం కొద్దిసేపటికే దాని టైరు ఊడిపడిపోయింది. ఈ సమయంలో పైలట్ అప్రమత్తంగా వ్యవహరించి ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేయడంతో త్రుటిలో పెను ప్రమాదం తప్పింది. గురువారం అమెరికాలోని జరిగిన ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. విమానం గాల్లో ఉండగా.. దాని టైరు ఊడిపడింది. పైలట్ చాకచక్యంగా వ్యవహరించి ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేయడంతో త్రుటిలో ప్రమాదం తప్పింది. అమెరికాకు చెందిన యునైటెడ్ ఎయిర్‌లైన్స్ విమానం బోయింగ్ 777-200 శాన్‌ఫ్రాన్సిస్కో అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి జపాన్‌లోని ఒసాకాకు బయల్దేరింది. స్థానిక కాలమానం ప్రకారం గురువారం ఉదయం ఈ విమానం టేకాఫ్ అయిన కొద్ది సేపటికే వెనుక వైపున ల్యాండింగ్ గేర్‌లోని టైరు ఊడిపోయింది. అది విమానాశ్రయంలోని పార్కింగ్ లాట్‌లో ఉన్న కారుపై బలంగా పడటంతో వాహనం ధ్వంసమైంది. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి




గాయాలు కాలేదు. టైరు ఊడిన విషయాన్ని గమనించిన పైలట్లు వెంటనే విమానాన్ని దారిమళ్లించారు. లాస్‌ఏంజిల్స్ ఎయిర్‌పోర్టులో అత్యవసరంగా ల్యాండింగ్ చేశారు. అది సురక్షితంగా ల్యాండ్ అయ్యిందని.. ప్రయాణికులను మరో విమానంలో గమ్యస్థానానికి చేర్చినట్లు ఎయిర్‌పోర్టు వర్గాలు వెల్లడించాయి. ఘటన సమయానికి విమానంలో 235 మంది ప్రయాణికులు, 14 మంది సిబ్బంది ఉన్నారు. బోయింగ్ 777 విమానాల్లో రెండు ల్యాండింగ్ గేర్‌లకు ఆరు చొప్పున టైర్లు ఉంటాయి. చక్రాలు ఊడినా, డ్యామేజ్ అయినా విమానం సురక్షితంగా ల్యాండ్ అయ్యేలా ఈ డిజైన్ చేశారు. తాజా ఘటనపై ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు దర్యాప్తు చేపట్టారు. ఎయిర్‌పోర్ట్ అధికార ప్రతినిధి డౌగ్ యాకేల్ మాట్లాడుతూ.. 'విమానం బయలుదేరిన కొద్దిసేపటికే ఎడమ వైపు మెయిన్ ల్యాండింగ్ గేర్ వద్ద ఉన్న ఆరు టైర్లలో ఒకటి విడిపోయి, పార్కింగ్ స్థలంలో కారుపై పడింది... దాని వెనుక కిటికీ పగలడం వంటి దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.. ఆపై సమీపంలోని కంచెను తాకింది.. అదృష్టవశాత్తూ ఎవరికీ ఎటువంటి గాయాలు కాలేదు' అని తెలిపారు.

# మెడ నల్లగా మారిందా..



చాలా మందికి ముఖం తెల్లగా ఉన్నా మెడ మాత్రం నల్లగా ఉంటుంది. దీనికి చాలానే కారణాలు ఉన్నాయి. మరి ఈ సమస్య తగ్గడానికి కొన్ని టిప్స్ హెల్ప్ చేస్తాయి. అవేంటో తెలుసుకోండి.

మెడ నల్లగా మారిందా.. వీటిని రాస్తే మెరిసిపోతుంది.. సెల్ఫ్ కేర్ అనేది చాలా ముఖ్యం. మన బాడీలోని ప్రతి అవయవసం అందంగా, శుభ్రంగా ఉండాలని కోరుకుంటాం. ముఖం దగ్గర్నుంచి పాదాల వరకూ ప్రతి అవయవం కూడా బ్యూటీఫుల్‌గా మెరవాలంటే కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. ఈ నేపథ్యంలో అందరూ ముఖ సౌందర్యాన్ని కాపాడుకుంటారు. కానీ, మెడ భాగాన్ని నిర్లక్ష్యం చేస్తారు. దీంతో ముఖం మెరిసినట్లుగా మెడ అందంగా ఉండదు. దీనికి కూడా కొన్ని టిప్స్ ఉన్నాయి. అవేంటో తెలుసుకోండి.

ఆపిల్ సైడర్ వెనిగర్.. చర్మంలో పీహెచ్ స్థాయిలు తక్కువగా ఉన్నప్పుడు చర్మం నల్లగా మారుతుంది. అలాంటి సమస్యకి ఆపిల్ సైడర్ వెనిగర్ చక్కగా హెల్ప్ చేస్తుంది. ఇది మీ చర్మంలోని మృతకణాలను దూరం చేసి సహజ మెరుపుని అందిస్తుంది.

దీనికోసం మీరు రెండు టేబుల్ స్పూన్ల యాపిల్ సైడర్ వెనిగర్ తీసుకుని నాలుగు టేబుల్ స్పూన్ల నీటిలో వేసి బాగా కలపాలి. తర్వాత ఓ కాటన్ బాల్ తీసుకుని అందులో ముంచి మెడ భాగంలో అప్లై చేయండి. 10 నిమిషాల పాటు అలానే ఉంచి తర్వాత క్లీన్ చేయాలి. దీంతో సమస్య తగ్గిపోతుంది.

బంగాళాదుంప.. బంగాళదుంపల్లోనూ బ్లీచింగ్ లక్షణాలు ఉన్నాయి. ఇవి మీ చర్మ రంగుని మెరిపిస్తుంది. మెడపై మచ్చలు, మొటిమలు ఉన్నా దీనిని వాడొచ్చు.

ఏం చేయాలంటే.. ముందుగా బంగాళాదుంప తీసుకుని బాగా కడిగి క్లీన్ చేయాలి. దీనిని చక్కగా తురిమి రసం తీయాలి. ఇప్పుడు కాటన్ బాల్ తీసుకుని అందులో ముంచి మెడకి అప్లై చేయాలి. తర్వాత గోరువెచ్చని నీటితో క్లీన్ చేయాలి.

# జుట్టు పెరగాలంటే ఈ ఆయిల్స్‌తో మసాజ్...



జుట్టు బలహీనంగా మారితేనే జుట్టు చిట్లిపోతుంది. అదే విధంగా స్కాల్ప్ హెల్దీగా ఉంటేనే జుట్టు పొడుగ్గా, ఆరోగ్యంగా మెరుగ్గా అవుతుంది. అయితే, జుట్టుని కొన్ని ఆయిల్స్‌తో మసాజ్ చేస్తే జుట్టు బలంగా పెరిగి హెల్దీ, షైనీగా ఉంటుంది. అలాంటి కొన్ని ఆయిల్స్ గురించి తెలుసుకుందాం.



ఉసిరి నూనె.. ఈ ఆయిల్ ఆయుర్వేద పరంగా చాలా మంచిది జుట్టుని కండీషనింగ్ చేయడంలో ఈ నూనె పని చేస్తుంది. దీంతో జుట్టు ఒత్తుగా, పొడుగ్గా పెరుగుతుంది. గ్రే హెయిర్‌ని దూరం చేయడంలో హెల్ప్ చేస్తుంది.



ఆర్గాన్ ఆయిల్.. ఆర్గాన్ ఆయిల్ ఎక్కువ ధర అయినప్పటికీ జుట్టు పెరుగుదలకి అవసరమైన పోషకాలను కలిగి ఉంటుంది. ఇందులో ఎక్కువగా విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ ఇ, యాంటీ ఆక్సిడెంట్స్, ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ ఎక్కువగా ఉన్నాయని ఇవి జుట్టు పెరుగుదలకి సహజ కండీషనర్‌గా పనిచేస్తుంది.



బాదం నూనె.. బాదం నూనె కాస్తా ధర ఎక్కువే అయినప్పటికీ.. కొబ్బరి నూనె కంటే కాస్తా మందంగా ఉంటుంది. జుట్టు పెరుగుదలని పెంచుతుంది. ఈ ఆయిల్‌లో విటమిన్స్ బి, కె, ఇలు ఉన్నాయి. జుట్టు హెల్త్‌ని కాపాడేందుకు ఈ ఆయిల్ చాలా ముఖ్యం. విటమిన్ ఇ ట్యాబ్లెట్స్ వాడేవారికి జుట్టు స్పీడ్‌గా పెరుగుతుంది. అదే విధంగా ఈ ఆయిల్ వాడినప్పటికీ మంచి బెనిఫిట్స్ ఉంటాయి.



ఆవ నూనె.. స్కాల్ప్ హెల్త్ కోసం ఆవాల నూనె బాగా హెల్ప్ చేస్తుంది. దీని వాసన అంతగా బాగోదు. ఇది చలికాలంలో చాలా బెస్ట్ అని చెప్పొచ్చు. వేడిని ప్రేరేపించి సర్క్యులేషన్ పెంచుతుంది. జుట్టుని బలంగా, ఆరోగ్యంగా మార్చగలదు.

ఆలివ్ ఆయిల్.. ఆలివ్ ఆయిల్‌లో విటమిన్ బి1, కాల్షియం, కాపర్, ఫాస్పరస్, ఐరన్, మెగ్నీషియం, జింక్‌లు పుష్కలంగా ఉంటాయి. ఇది స్కాల్ప్‌ని క్లీన్ చేసి హెయిర్‌ని సాఫ్ట్‌గా చేస్తుంది. ఇందులో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాలు ఉన్నాయి. ఇవి చుండ్రుని తగ్గిస్తాయి. వెంట్రుకల్ని మెరిసేలా చేయడంలో ఈ ఆయిల్ బాగా హెల్ప్ చేస్తుంది.



కొబ్బరినూనె.. మొదట్నుంచీ జుట్టుకి అప్లై చేసే ఆయిల్‌లో కొబ్బరినూనె ముందుంటుంది. కొబ్బరినూనెలో ఫ్యాటీ యాసిడ్ లారిక్ యాసిడ్ ఉంటుంది. ఇది జుట్టుని హెల్దీగా చేస్తుంది. దెబ్బతిన్న జుట్టుని హెల్దీగా చేస్తుంది.

ఇది మందంగా ఉండకుండా తేలిగ్గా ఉండి స్కాల్ప్‌లోకి తీసుకెళు_ంది. కాబట్టి, హెల్దీగా చేయడంలో ఈ ఆయిల్ బాగా పనిచేస్తుంది.



మసాజ్ చేయడం ఎలా.. జుట్టుకి ఆయిల్ మసాజ్ చేయడం వల్ల రక్త ప్రసరణ పెరుగుతుంది. జుట్టు పెరుగుదలని పెంచుతుంది. దీని వల్ల చుండ్రు తగ్గుతుంది. ఎలా అప్లై చేయాలంటే.. ముందుగా చిక్కులే కుండా దువ్వండి, తలకి నూనె రాయండి, మసాజ్ చేయడం వల్ల జుట్టు ఆరోగ్యానికి హెల్ప్ చేస్తుంది. తర్వాత జుట్టుకి మొత్తం అప్లై చేయండి. టవల్, షవర్ క్యాప్‌తో కవర్ చేసి 2 గంటలు, రాత్రంతా అలానే వదిలేయాలి. మరుసటి రోజు షాంపూ చేయండి.

# మార్నింగ్ తినకూడని ఫుడ్స్..













మన మార్నింగ్ ఎంత హెల్దీగా స్టార్ట్ అయితే, డే మొత్తం కూడా అంతే హెల్దీగా ఉంటుంది. అందుకోసం ఉదయాన్నే కొన్ని ఫుడ్స్‌ని అవాయిడ్ చేయడం మంచిది.

మనం ఉదయాన్నే హెల్దీ ఫుడ్ తీసుకోవాలి. అప్పుడే పనిచేయడానికి కావాల్సినంత శక్తి, పోషకాలు మనకి లభిస్తాయి. కొంతమంది కొన్ని ఫుడ్స్‌ని హెల్దీగా అనుకుంటారు. వీటిని బిస్కెట్స్, బ్రెడ్స్.. మరికొంతమంది బిస్కెట్స్, బ్రెడ్స్ తింటారు. ఇది కూడా మంచిది కాదు. దీని వల్ల శక్తి తగ్గుతుంది. దీని వల్ల డీహైడ్రేషన్ వస్తుంది. దీని వల్ల బిస్కెట్స్, బ్రెడ్స్ తింటే తలనొప్పి కూడా పెరుగుతుంది. దీని వల్ల ఉదయాన్నే శక్తి తగ్గడంతో పాటు అసిడిటీ సమస్యలొస్తాయి.

పాన్ కేక్.. కొంతమంది ఉదయాన్నే పాన్ కేక్స్ తింటారు. చాలా మంది పాన్ కేక్స్ తయారు చేస్తారు. ఎందుకంటే, అవి త్వరగా చేస్తాం. త్వరగానే జీర్ణమవుతాయి. వీటిని తింటే శక్తి తగ్గుతుంది. వీటిని తినగానే ఇంకా స్వీట్ క్రేవింగ్స్ పెరుగుతాయి. కాబట్టి, వీటిని తినకపోవడమే మంచిది.

జ్యూస్.. కొంతమంది టీ బదులు జ్యూసెస్ తాగుతారు. ఇది కూడా మంచిది పద్ధతి కాదు. జ్యూస్ చేసేటప్పుడు అందులో పీచు తగ్గిపోతుంది. ఇది రక్తంలో చక్కెర పరిమాణాన్ని పెంచుతుంది. మీరు షుగర్ వేయకపోయినా.. దీని వల్ల బాడీలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. షుగర్ పేషెంట్స్‌కి ఇది మంచిది కాదు. కాబట్టి, పండ్లని జ్యూస్ చేయకుండా అలానే తినాలి. ఇది కూడా ఏదైనా సాలిడ్ ఫుడ్ తీసుకున్నాక తినాలి.

టీ.. ఉదయాన్నే టీ తాగితే అంత మంచిది కాదు. మీరు ఉదయాన్నే టీ తాగితే పొట్టలో యాసిడ్స్ పెరుగుతాయి. ఇది బ్లడ్‌లో చక్కెర స్థాయిలను పెంచి గుండెల్లో మంటని, నొప్పి, మలబద్ధకం వంటి సమస్యల్ని తీసుకొస్తుంది. కాబట్టి, ఉదయాన్నే టీ తాగడం అంత మంచిది కాదు. ఏం తినాలంటే.. ఇప్పటివరకూ ఏం తినకూడదో చూశాం. ఇప్పుడు ఏం తినాలంటే ఫైబర్, పోషకాలు ఎక్కువగా ఉండే ఫుడ్స్ తినాలి.

# క్యాబేజి ఇలా తీసుకుంటే బాడీలోని కొలెస్ట్రాల్ కరుగుతుందట..



క్యాబేజీ తింటే ఆరోగ్యానికి చాలా మంచిది. వీటిని తినడం వల్ల బరువు తగ్గడం నుంచి అనేక సమస్యలు దూరమవుతున్నాయి. వీటిలోని విటమిన్స్, యాంటీ ఆక్సిడెంట్స్ ఎక్కువగా ఉంటాయి. ఈ క్యాబేజీని తింటే బరువు తగ్గుతారని చెబుతున్నారు నిపుణులు.



పోషకాలు.. క్యాబేజీ, కాలీ ఫ్లవర్, బ్రకోలీ వంటి కూరగాయల్లో పోషకాలు ఉన్నాయి. వీటిలో..ప్రోటీన్స్, కాల్షియం, ఐరన్, విటమిన్ సి, విటమిన్ ఎ, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ఇవన్నీ ఆరోగ్యానికి చాలా మంచిది.

అధిక బరువు..బరువు ఎక్కువగా ఉన్నవారు.. బరువు తగ్గాలంటే డైట్ చేంజ్ చేయడం వర్కౌట్ వంటివి చేయాలి. కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉండడం వల్ల బరువు పెరుగుతుంటారు. అయితే, ఇలాంటప్పుడు మనం కొన్ని ఫుడ్స్ తింటే కొలెస్ట్రాల్‌ని కరిగించడం ఈజీ అవుతుంది. అందులో క్యాబేజీ కూడా ఒకటి. చలికాలంలో సాధారణ పనులు చేయడమే చాలా కష్టమైన పని. కానీ, క్యాబేజీ, బ్రకోలీ వంటి తీసుకుంటే బరువు తగ్గుతారు.

ఇమ్యూనిటీ.. మనకి ఎలాంటి హెల్త్ ప్రాబ్లమ్స్ రాకుండా ఉండాలంటే ఇమ్యూనిటీ బలంగా ఉండాలి. క్యాబేజీ, బ్రకోలీ, పాలకూర, కాలీఫ్లవర్ తీసుకుంటే ఇమ్యూనిటీ బలంగా మారుతుంది. దీని వల్ల చాలా సమస్యలు దూరమవుతాయి.



కొలెస్ట్రాల్ కరగడం.. క్యాబేజీ, బ్రకోలీ, కాలీ ఫ్లవర్‌లో పీచు పదార్థం ఎక్కువగా ఉంటుంది. ఈ ఫైబర్ త్వరగా కరిగే ఫైబర్. ఇవి బాడీలోని చెడు కొలెస్ట్రాల్ కరిగించడంలో హెల్ప్ చేస్తుంది. ముఖ్యంగా బెల్లీ ఫ్యాట్‌ని తగ్గిస్తుంది. దీని ద్వారా ట్యాక్సిన్స్ కూడా బయటకు పంపడంలో సాయపడుతుంది.

దృష్టి సమస్యలు దూరం.. కంటి చూపుని దూరం చేయడంలో ఆకుకూరలు కీ రోల్ పోషిస్తాయి. బ్రకోలీ, క్యాబేజీలో విటమిన్ ఎ పుష్కలంగా ఉంటుంది. ఇవి దృష్టి సమస్యల్ని దూరం చేస్తుంది. కంటి ఆరోగ్యాన్ని కాపాడుతుంది.



ఎలా తీసుకోవాలి.. క్యాబేజీ, బ్రకోలీని రెగ్యులర్‌గా తీసుకుంటే బరువు తగ్గుతారు. వీటిని జ్యూస్, స్మూతీలా తీసుకోవాలి. దీని వల్ల పొట్టలోని కొవ్వు కరుగుతుంది. రుచిగా ఉండాలంటే నిమ్మరసం, పచ్చి పాలకూర, జీలకర్ర పొడిని కూడా కలపొచ్చు.

# మినీ మీల్ డైట్‌తో సులభంగా బరువు తగ్గొచ్చు..!



ఈ రోజుల్లో ఎక్కువమంది ఎదుర్కొనే సమస్య.. అధిక బరువు. ఆరోగ్యం, అందం.. కారణం ఏదైనా గానీ చాలామంది బరువు తగ్గడానికి ఎంతో ప్రయత్నిస్తూ ఉంటారు. అయితే, బరువు తగ్గాలని కఠినమైన డైట్‌లు, రుచి లేని ఆహారం తింటూ ఉంటారు. కొంతమంది ఈ ఆహారం తినలేక.. బరువు తగ్గడం అన్న మాటే వదిలేస్తారు. వెయిట్ లాస్ అంటే.. టేస్టీ ఫుడ్‌ను దూరం పెట్టడం కాదు. మినీ మీల్ అనే కాన్సెప్ట్ మీరు టార్గెట్ రీచ్ అవ్వడానికి సహాయపడుతుంది. మీరు రూచికరంగా తింటూనే.. ఎఫెక్టివ్‌గా బరువు తగ్గుతారు. మినీ మీల్స్‌లో పోషకాలు సమృద్ధిగా ఉంటాయి, కేలరీలు తక్కువగా ఉంటాయి. ఇవి వండటం కూడా ఈజీ, మిమ్మల్ని ఎక్కువసేపు నిండుగా ఉంచుతాయి. మీరు బరువు తగ్గడానికి సహాయపడే..









వెజిటబల్ ఉప్మా..

వెజిటబుల్ ఉప్మా క్యాలరీ-కాన్షియస్ మినీ మీల్, ఇది మీ వెయిట్‌లాస్ జర్నీకి ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. దీనిలో కూరగాయలు ఎక్కువగా ఉంటాయి. ఇదీ తీసుకుంటే మన శరీరానికి విటమిన్ ఎ, విటమిన్ సి, బీటా-కెరోటిన్, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా అందుతాయి. వెజిటబల్ ఉప్మా.. మధ్యాహ్నం పూట మీ ఆకలి బాధలకు గుడ్ బై చెప్తుంది. మీరు ఫిట్‌గా ఉండటానికి అవసరమైన అన్ని పోషకాలూ.. దీనిలో ఉంటాయి. ఇది క్యాలరీలను ఈజీగా బర్న్ చేస్తుంది. మీ శరీరం నుంచి కొవ్వును తొలగిస్తుంది. మీ బ్రేక్‌ఫాస్ట్‌లో ఇది తీసుకుంటే.. రోజంతా యాక్టివ్‌గా ఉంటారు. ఇది వండటం కూడా సులభమే.

టోస్ట్, ఆమ్లెట్.. వెయిట్ లాస్ డిష్‌లో ఎగ్ లేకుండా ఎలా ఉంటుంది. మీరు బరువు తగ్గాలనుకుంటే.. మీ ఆమ్లెట్‌ను హోల్‌గ్రెయిన్ టోస్ట్‌తో జత చేయండి. అంతేకాదు, ఆమ్లెట్‌లో కూరగాయల ముక్కలు ఎక్కువ ఉండేలా చూసుకోండి. గుడ్డు.. ప్రొటీన్ స్టోర్ హౌస్. ప్రొటీన్ మీ కడుపును నిండుగా ఉంచుతుంది, బరువు తగ్గడానికి సహాయపడుతుంది. అంతేకాదు ఆమ్లెట్‌లోని కూరగాయలు.. శరీరానికి అవసరమైన పోషకాలను అందిస్తాయి. మీ మినీ మీల్‌లో టోస్ట్, ఆమ్లెట్ చేర్చుకుంటే.. త్వరగా బరువు తగ్గుతారు.

పెసర మొలకలు.. బరువు తగ్గడానికి.. పెసరలు ఎఫెక్టివ్‌గా పనిచేస్తాయి. మీరు బరువు తగ్గాలనుకుంటే.. రోజు ఓ కప్పు మొలకెత్తిన పెసరలు తినండి. పెసర్లలో ప్రొటీన్, ఫైబర్ అధికంగా ఉంటుంది. రోజూ మీ డైట్ పెసర్లు చేర్చుకుంటే.. శరీరంలో కొలెస్ట్రాల్ కరుగుతుంది, రక్తంలో చక్కెర స్థాయిలు కంట్రోల్‌లో ఉంటాయి. పెసర మొలకల్లో.. మల్టీవిటమిన్లు, ఎంజైమ్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తాయి. పెసర అట్టు అంటే.. ఇష్టం ఉండని వాళ్లు ఎవరుంటారు చెప్పండి. మీరు టేస్టీ.. టేస్టీ పెసర దోశ తింటూనే, ఈజీగా బరువు తగ్గొచ్చు. ప్రొటీన్లతో నిండి ఉన్న పెసర పప్పును ఆహారంలో చేర్చుకోవడం వల్ల జీర్ణ శక్తి మెరుగుపడుతుంది. ఫైబర్‌తో పాటు పొటాషియం, మెగ్నీషియం, ఐరన్, ఫోలేట్, విటమిన్ బి6.. వంటి పోషకాలు కూడా పుష్కలంగా లభిస్తాయి.

# ఈ నూనెలతో మసాజ్ చేస్తే.. అందం చెక్కు చెదరదు



ప్రకాశవంతమై చర్మంతో.. ఎలాంటి మచ్చలు లేకుండా మెరిసిపోవాలని ప్రతి అమ్మాయి కోరుకుంటుంది. అందంగా కనిపించడం కోసం.. ఇంట్లో పాటించే చిట్కాలతో పాటు పార్లర్‌లో ఫేషియల్స్, క్లెన్సింగ్, బ్లీచింగ్ వంటి చేయించుకుంటూ ఉంటారు. హెల్తీ ఫుడ్ కూడా తింటూ ఉంటారు. మన సౌందర్యాన్ని పెంపొందించడానికి, చర్మ కాంతిని పెంచడానికి.. కొన్ని సహజ నూనెలు కూడా సహాయపడతాయి. వీటితో ముఖానికి మసాజ్ చేస్తే.. గ్లోయింగ్ స్కిన్ సొంతం చేసుకోవచ్చని నిపుణులు అంటున్నారు.

చందనం నూనె.. చందనం నూనెతో ముఖంపై ఏర్పడిన ముడతలు, గీతలను తొలగించుకోవచ్చు. అలాగే చందనంలో ఉన్న పోషకాలు చర్మాన్ని మృదువుగా మారుస్తాయి. దీన్ని కేవలం చర్మానికే కాకుండా జుట్టుకి కూడా రాసుకోవచ్చు. ఫలితంగా వెంట్రుకలు మృదువుగా మారడంతో పాటు నల్లగా నిగనిగలాడతాయి.

మునగ నూనె.. మునగ నూనెలో ఉండే యాంటీఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్‌తో పోరాడి చర్మం నవయవ్వనంగా, ఆరోగ్యంగా కనిపించేలా చేస్తాయి. అలాగే ఇందులోని విటమిన్ 'సి' కొలాజెన్ ఎక్కువగా ఉత్పత్తయ్యేలా చేసి చర్మం ముడతలు పడకుండా సంరక్షిస్తుంది. దీంతో నవయవ్వనంగా మెరిసిపోవచ్చు. మునగ నూనెలో విటమిన్ సి, ఇ సమృద్ధిగా లభిస్తాయి. ఇవి చర్మంపై ఉండే మచ్చలు పూర్తిగా తొలగిపోయేలా చేస్తాయి. మీరు మొటిమల మచ్చల కారణంగా ఇబ్బంది పడుతుంటే.. రోజూ మునగ నూనెతో ముఖానికి మసాజ్ చేస్తే చాలు.

బాదం నూనె.. స్నానం చేయడానికి ముందు శరీరానికి బాదం నూనె రాసుకొని బాగా మసాజ్ చేసుకోండి. ఇందులోని పోషకాలు చర్మానికి తేమనందిస్తాయి. చిన్న వయసులోనే వృద్ధాప్య ఛాయలు ఇబ్బంది పెట్టే వారికి బాదం నూనె మేలు చేస్తుంది. ఇందులోని పోషకాలు యాంటీ ఏజింగ్ కారకాలుగా పనిచేస్తాయి. దీన్ని తరచూ రాసుకోవడం వల్ల ముడతలు కూడా మాయమవుతాయి. దీన్ని చర్మానికి నలుగులా రాసుకుంటే మృతకణాలు తొలగిపోతాయి. చర్మం తాజాగా మారుతుంది.

అవిసె నూనె.. అవిసె నూనె.. చర్మానికి తేమ అందించి తాజాగా మెరిసిపోయేలా చేస్తుంది. తరచూ ఎండలో తిరిగేవారి చర్మం టాన్ పట్టి నిర్జీవంగా కనిపిస్తుంది. వీరు ఉలవపిండిలో కాస్త అవిసెనూనె కలిపి ఒంటికి పట్టించి నలుగు పెట్టండి. రక్త ప్రసరణ బాగా జరుగుతుంది. టాన్ తగ్గి ఒంటి ఛాయ మెరుగుపడుతుంది. మీకు డార్క్ సర్కిల్స్ ఉంటే.. అవిసె నూనె తీసుకుని కళ్ల చుట్టూ అప్లై చేయండి. సమస్య పరిష్కారం అవుతుంది.

# పీఎఫ్ అకౌంట్ నుంచి డబ్బులు తీస్తున్నారా?

ఉద్యోగం చేసే అందరికీ పీఎఫ్ అకౌంట్ ఉంటుందన్న విషయం తెలిసిందే. దీనిని ఈపీఎఫ్ఓ నిర్వహిస్తుంటుంది. అయితే దీనిపై కేంద్రం వార్షిక ప్రాతిపదికన వడ్డీ చెల్లిస్తుంటుంది. మరి చాలా మంది పీఎఫ్ అకౌంట్ నుంచి డబ్బులు విత్‌డ్రా చేసుకునేందుకు చూస్తుంటారు. అయితే ఈ సమయంలో మీరు చేసే కొన్ని మిస్టేక్స్‌తో ఆ డబ్బులు రాకపోవచ్చు.

ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ అకౌంట్.. ఉద్యోగం చేసే దాదాపు ప్రతి ఒక్కరికీ ఉంటుంది. ఈపీఎఫ్ఓ ఆధ్వర్యంలో ఇది నడుస్తుంది. ఉద్యోగుల వేతనాల్లో నుంచి 12 శాతం పీఎఫ్ అకౌంట్‌కు బదిలీ అవుతుంది. ఇదే సమయంలో యాజమాన్యం కూడా అంతే మొత్తంలో పీఎఫ్ ఖాతాలో నగదు జమ చేయాల్సి ఉంటుంది. ఇక పీఎఫ్ ఖాతాలోని నగదుపై వడ్డీ వస్తుంది. కేంద్రం ప్రస్తుతం వార్షికంగా 8.15 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది. పీఎఫ్ అకౌంట్లో నుంచి డబ్బులు విత్‌డ్రా చేసుకోవచ్చు. వేర్వేరు కారణాలతో ఫలానా దానికి ఇంత శాతం అని ఉంటుంది. దీనిని నేరుగా ఈపీఎఫ్ఓ మెంబర్స్ పోర్టల్ ద్వారా అప్లై చేసుకోవచ్చు. అయితే మీరు చేసే కొన్ని చిన్న చిన్న పొరపాట్లతో మీ అప్లికేషన్ తిరస్కరణకు గురికావొచ్చు. అవేంటో చూద్దాం.

మీరు క్లెయిమ్‌లో పేర్కొన్న సమాచారం .. ఈపీఎఫ్ డేటాబేస్‌లో ఉన్న దానితో సరిపోలకపోవచ్చు. అప్పుడు ఆ క్లెయిమ్ తిరస్కరణకు గురవుతుంది. అందుకే మీరు డీటెయిల్స్ అన్నీ ఎంటర్ చేశాక.. ఒకసారి క్రాస్ చెక్ చేసుకోవడం మంచిది. ఎక్కువగా ఇది పేరు, పుట్టిన తేదీ, జాయినింగ్ తేదీ, సంస్థను



వీడే తేదీ, బ్యాంక్ అకౌంట్ నంబర్, ఇ-కేవైసీ సరిగా లేకపోవడం వంటి కారణాలతో మీ క్లెయిమ్ తిరస్కరణకు గురవుతుందని చెప్పొచ్చు. ఈపీఎఫ్ విత్‌డ్రాయల్ క్లెయిమ్ రిజెక్ట్ అయ్యేందుకు కారణాలేంటి? వీటిని ఎలా కరెక్షన్ చేసుకోవాలో చూద్దాం. ఈపీఎఫ్ రికార్డుల్లో ఆధార్ కార్డులో ఉన్న మాదిరి పేరు ఉంటుంది. అది మీరు క్లెయిమ్‌లో సరిగా పేర్కొన్నారో లేదో తెలుసుకోవాలి. ఒకవేళ మీ పేరులో మిస్టేక్ ఉన్నట్లయితే మీరు జాయింట్ డిక్లరేషన్ సమర్పించాలి. డేట్ ఆఫ్ బర్త్‌లో మిస్‌మ్యాచ్ అయితే కూడా క్లెయిమ్ తిరస్కరిస్తుంది ఈపీఎఫ్ఓ. అప్పుడు ఈపీఎఫ్ఓ రికార్డుల్లో లేదా ఆధార్‌లో ఉన్న మాదిరిగా పుట్టిన తేదీని అప్‌డేట్ చేసుకోవడం మంచిది. ఈపీఎఫ్ఓ రికార్డుల్లో మీ కేవైసీ పూర్తి చేసుకోవాలి. అంటే మీ నో యువర్ కస్టమర్ ప్రాసెస్ పూర్తయితేనే క్లెయిమ్ యాక్సెప్ట్ చేస్తుంది. మీ భాగస్వామి కాకుండా వేరొకరితో కలిసి జాయింట్ బ్యాంక్ అకౌంట్ ఉన్న పక్షంలోనూ పీఎఫ్ క్లెయిమ్ తిరస్కరణకు గురికావొచ్చు. ఈపీఎఫ్ఓ .. ఇండివిడ్యువల్ బ్యాంక్ అకౌంట్ లేదా మీ జీవిత భాగస్వామితో కలిసి ఉన్న జాయింట్ బ్యాంక్ అకౌంట్లో డబ్బులేస్తుంది. బ్యాంక్ అకౌంట్ వివరాలు కూడా సరిగా ఉండాలి. వీటిల్లో బ్యాంక్ అకౌంట్ నంబర్, ఐఎఫ్ఎస్‌సీ కోడ్, బ్యాంక్ పేరు, బ్రాంచ్ డీటెయిల్స్ సరిపోలాలి. విలీనం కారణంగా బ్యాంక్ పేరు లేదాలో ఏదైనా మారితే క్లెయిమ్ చేయకముందే ఈపీఎఫ్ఓ రికార్డుల్లో వాటిని అప్‌డేట్ చేయాల్సి ఉంటుంది. ఆధార్ కార్డుతో ఈపీఎఫ్ఓ లింక్ చేయని పక్షంలో కూడా క్లెయిమ్ రిజెక్ట్ అవుతుంది. అందుకే ఈ ప్రక్రియ కూడా ముందే చేసుకోవడం ఉత్తమం. సంస్థలో చేరిన తేదీ.. సంస్థ నుంచి బయటికి వచ్చిన తేదీ వంటి వివరాలు కూడా సరిగా ఎంటర్ చేయాలి. వీటిల్లో ఏదైనా పొరపాట్లు ఉంటే సదరు సంస్థను సంప్రదించి వివరాలు అప్డేట్ చేసుకోవాలి. విత్‌డ్రాయల్ ఫారం కూడా సరైనది ఎంచుకోవాలి. రాంగ్ అప్లికేషన్ ఫాంతో మీ క్లెయిమ్ తిరస్కరణకు గురవుతుంది.

# 2025లో డబ్బు పరంగా తప్పులు అస్సలు చేయొద్దు..!

కొత్త ఏడాది 2024 మరికొన్ని రోజుల్లోనే ప్రారంభం కానుంది. గత ఏడాదిలోని తప్పులను సరిదిద్దుకుని కొత్త ఏడాదిలో ఆర్థికంగా ముందుగు వెళ్లాలని చాలా మంది ప్లాన్ చేసుకుంటారు. అలా మీరు కూడా ఈ కొత్త ఏడాదిలో అస్సలు చేయకూడని 6 తప్పులు ఉన్నాయి.

2023 చివరి నెల అప్పుడే సగం రోజులు అయిపోయాయి. మరో 15 రోజుల్లో 2024 కొత్త సంవత్సరంలోకి అడుగుపెడుతున్నాం. చాలా మంది కొత్త ఏడాదిలో కొత్త లక్ష్యాలు పెట్టుకుంటారు. వాటిని సాధించేందుకు ప్రణాళికలు రచిస్తుంటారు. ఆర్థికంగా గత ఏడాదిలో చేసిన తప్పులను సరిచేసుకుని ముందుకు వెళ్లాలనుకుంటారు. మరి మీరు 2023లో నిర్దేశించుకున్న ఆర్థిక లక్ష్యాలు చేరుకున్నారా? లేదా? అనేది ఓసారి పరిశీలించుకోండి. ఆర్థిక పరంగా తీసుకున్న నిర్ణయాల్లో మంచి, చెడులు విశ్లేషించుకోండి. అప్పుడే కొత్త ఏడాదిలో ఆర్థిక లక్ష్యాలను అందుకునే అవకాశాలు మెరుగవుతాయి. డబ్బుల విషయంలో 2024లో కచ్చితంగా చెక్ పెట్టాల్సిన ఈ 6 కామన్ ఫైనాన్షియల్ మిస్టేక్స్ గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం.

రుణం తీసుకోవడం అనేది ఎప్పటికీ ఒక భారమే. మీరు ఏదైనా లోన్ తీసుకుని ఉంటే 2024లో దానిని తీర్చేయాలనే లక్ష్యం పెట్టుకోండి. ఆ లోన్ క్లియర్ చేయడం వల్ల నెల వారీ ఆర్థిక భారం నుంచి విముక్తి లభిస్తుంది. సకాలంలో చేసే లోన్ రీపేమెంట్లు మీ క్రెడిట్ స్కోర్‌ను మెరుగుపరుస్తాయి. అది ఒత్తిడిని తగ్గిస్తుంది.

ఇన్సూరెన్స్ విస్మరించడం మంచిది కాదు.. ఇంటి పెద్ద దురదృష్టవశాత్తు మరణిస్తే అతనిపై ఆధారపడిన కుటుంబానికి లైఫ్ ఇన్సూరెన్స్ అనేది ఆర్థిక భరోసా కల్పిస్తుంది. హెల్త్ ఇన్సూరెన్స్ వైద్య ఖర్చులను భర్తీ చేస్తుంది. అందుకే ప్రతి ఒక్కరికీ ఈ రెండూ చాలా కీలకం. ఇప్పటి వరకు ఎలాంటి ఇన్సూరెన్స్ లేకపోతే 2024లో అయినా ఈ పాలసీలు తీసుకోండి.



ట్యాక్స్ ప్లానింగ్‌లో నిర్లక్ష్యం.. ట్యాక్స్ లు చెల్లించడం ఆలస్యమైనా, గడువులోగా చెల్లించకపోయినా పెనాల్టీలు చెల్లించాల్సి వస్తుంది. ట్యాక్సుకు సంబంధించిన పనులు ముందే ప్లాన్ చేసుకుంటే అవకాశం ఉన్న ట్యాక్స్ సేవింగ్ అవకాశాలను అందుకోవచ్చు. వాయిదా వేయడం వల్ల అవసరమైన దానికంటే ఎక్కువ పన్నులు చెల్లించాల్సి రావచ్చు.

ఎమర్జెన్సీ ఫండ్.. ఒక్కోసారి ఊహించని ఖర్చులు ఎదురవుతుంటాయి. వాటిని తీర్చేందుకు ఎమర్జెన్సీ ఫండ్‌ను తప్పనిసరిగా పక్కన పెట్టుకోవాలి. మెడికల్ బిల్లులు, కారు రిపేర్లు సహా ఉద్యోగం కోల్పోయినప్పుడు ఎమర్జెన్సీ ఫండ్ ఆదుకుంటుంది. అత్యవసర సమయంలో క్రెడిట్ కార్డ్‌లు, బ్యాంకు రుణాలపై ఆధారపడాల్సిన అవసరం ఉండదు. అందుకే 3- 6 నెలల జీవన వ్యయానికి సరిపడా మొత్తాన్ని ఆదా చేయడం లక్ష్యంగా పెట్టుకోవాలి.



గుడ్డిగా పెట్టుబడి పెట్టవద్దు..
భారీ లాభాలు పొందాలనే ఆశతో ఎలాంటి విషయాలు తెలుసుకోకుండానే గుడ్డిగా పెట్టుబడి పెట్టడం సరైన నిర్ణయం కాదు. దీనికి బదులుగా మీ లక్ష్యాలకు తగ్గట్లు సేఫ్ ఇన్వెస్ట్‌మెంట్స్ మార్గాలను ఎంపిక చేసుకోవాలి. పదవీ విరమణ కోసం, ఇంటి కొనుగోలు కోసం, పిల్లల ఉన్నత చదువులు.. ఇలాంటి అవసరాలకు ప్రత్యేకంగా మనీ సేవ్ చేయాలనుకుంటే.. టైమ్ లైన్, రిస్క్ టాలరెన్స్‌కు సరిపోయే ఇన్వెస్ట్‌మెంట్‌లను సెలక్ట్ చేసుకోవచ్చు. ఎంత త్వరగా పదవీ విరమణ కోసం పొదుపు చేయడం ప్రారంభిస్తే.. మలి వయసులో ఆర్థికంగా అంతే బలంగా ఉంటారు. చిన్న వయస్సులో ఉన్నప్పటికీ, రిటైర్‌మెంట్ ప్లానింగ్ అస్సలు వాయిదా వేయకండి. ఈ విషయంలో మీరు వేసే ప్రతి చిన్న అడుగు దీర్ఘకాలంలో ఊహించని ఫలితాలను అందిస్తుంది.

# ఫారెన్ టూర్ వెళ్తున్నారా?

విహార యాత్రలకు వెళ్తున్నారా? ఏ దేశం వెళ్లాలి, ఎన్ని రోజులు ఉండాలి అనే అన్ని ఏర్పాట్లూ చేసుకున్నారా? మరి విదేశాల్లో ఏదైనా అనుకోని కష్టం వస్తే ఆదుకునే ట్రావెల్ ఇన్సూరెన్స్ తీసుకోవడం మర్చిపోవద్దు. ప్రస్తుత రోజుల్లో విదేశీ టూర్లు వెళ్తున్న వారి సంఖ్య పెరిగింది. ఒక్కో సీజన్‌లో ఒక్కో దేశం వెళ్లి సరదాగా గడిపి వచ్చేందుకు ఇష్టపడుతున్నారు. అనుకున్నదే తడవుగా విమానం ఎక్కేస్తున్నారు. అయితే, విదేశాలకు వెళ్లినప్పుడు కొన్నిసార్లు మెడికల్ ఎమర్జెనీ ఎదురుకావచ్చు. కొన్నిసార్లు తమ విలువైన వస్తువులు పోగొట్టుకోవచ్చు. ఇలాంటి పరిస్థితుల్లో ఆదుకుని, ఆర్థిక నష్టాన్ని ట్రావెల్ ఇన్సూరెన్స్ భర్తీ చేస్తుంది. డిసెంబరు- జనవరి నెలల్లో ఈ ఇన్సూరెన్స్ అవసరం అధికంగా ఉంటుందని పలు నివేదికలు చెబుతున్నాయి. అంతే కాదు కొన్ని దేశాలకు వెళ్లాలంటే ప్రయాణ బీమా తప్పనిసరి కూడా. మరి అలాంటి ముఖ్యమైన ట్రావెల్ ఇన్సూరెన్స్ మర్చిపోవద్దు. మన దేశం నుంచి ప్రతి ఏటా వేలాదిమంది స్టూడెంట్స్, పర్యటకులు, వ్యాపారవేత్తలు విదేశాలకు వెళ్తుంటారు. వారి అవసరాలకు తగ్గట్టుగా ట్రావెల్ ఇన్సూరెన్స్ పాలసీలు అందుబాటులో ఉంటాయి. ఆరోగ్య అత్యవసర పరిస్థితి ఎప్పుడైనా రావచ్చు. అందుకు రక్షణ కల్పించే పాలసీ తీసుకోవాలి. అన్ని రకాల చికిత్సలకూ ఇది వర్తించాలి. సాధారణంగా ప్రయాణ బీమా తక్కువ ప్రీమియానికే లభిస్తాయి. ఒకేసారి కుటుంబం మొత్తానికి తీసుకోవచ్చు. ఒకే పాలసీతో ఎన్నో ప్రయాణాలకు ఉపయోగపడే విధంగానూ ఉంటాయి. ఇలాంటి పాలసీలు ముఖ్యంగా వ్యాపారవేత్తలకు సరిపోతాయని చెప్పవచ్చు. ఒకటికి మించి దేశాలకు ప్రయాణించే వారు ఆయా దేశాలన్నింటిలోనూ వర్తించేలా ఒకే పాలసీని తీసుకోవచ్చు.



ఆర్థిక భద్రత.. ప్రయాణాల్లో చాలామందికి ఎదురయ్యే అనుభవం.. సరైన సమయానికి సామగ్రి అందకపోవడం. ఇలాంటి సమయాల్లో ప్రయాణ బీమా వారికి నష్ట పరిహారం అందిస్తుంది. పర్యటకులూ తమ సామగ్రి అందకపోతే.. బీమా కంపెనీ ఇచ్చే పరిహారంతో కొత్త వాటిని కొనుగోలు చేయొచ్చు. విదేశీ ప్రయాణాలే కాకుండా, దేశీయంగా పర్యటించేటప్పుడూ ఈ బీమా పాలసీని కొనుగోలు చేయొచ్చు. ఆన్‌లైన్ ప్లాట్‌ఫాంల ద్వారా ఇన్సూరెన్స్ పాలసీలను సులభంగా కొనుగోలు చేయొచ్చు. ఇన్సూరెన్స్ కంపెనీ అధికారిక వెబ్‌సైట్‌లోకి వెళ్లి మీకు కావాల్సిన విధంగా పాలసీని ఎంపిక చేసుకోవచ్చు. ప్రయాణ వ్యవధి, ఎంత మొత్తానికి బీమా కావాలి, ప్రయాణం రద్దు, ఆరోగ్య అవసరాల్లాంటివన్నీ పాలసీలో ఉండేలా చూసుకోవాలి. ఇన్సూరెన్స్ కంపెనీలు ఆయా దేశాల్లోని కొన్ని ఆసుపత్రులతో ఒప్పందం చేసుకొని ఉంటాయి. ఆ జాబితాను ఒకసారి చెక్ చేయాలి. ప్రయాణ బీమా తీసుకునేటప్పుడు మీ పర్యటన రోజులన్నింటికీ వర్తించేలా చూసుకోవాలి. ప్రయాణం ప్రారంభమై ఇంటికి తిరిగి వచ్చేదాకా పాలసీ కొనసాగేలా ఉండాలి. మినహాయి ంపులు, పరిమితులు ముందే తెలుసుకోవాలి. ముందస్తు వ్యాధుల చికిత్సకు వర్తిస్తుందా లేదా చూసుకోండి. కొన్ని ప్రాంతాలకు వెళ్లినప్పుడు ప్రత్యేక అవసరాలు ఉండొచ్చు. వాటికీ పాలసీ వర్తించేలా చూసుకోవాలి. ఏ క్షణమైనా మీకు సేవలను అందించేలా సహాయ కేంద్రాలు పనిచేస్తాయా? మీరు వెళ్లే ప్రాంతాల్లో ఎన్ని ఆసుపత్రులతో ఒప్పందాలున్నాయి అనే విషయాన్ని ముందే తెలుసుకోవడం మంచిది.



# మహిళా జడ్జికి సీనియర్ల లైంగిక వేధింపులు..

ఆత్మహత్యకు అనుమతి కోరుతూ సీజేఐకి లేఖ
ఎవరికైనా అన్యాయం జరిగితే న్యాయం కోసం కోర్టును ఆశ్రయిస్తారు. అలాంటిది అక్కడ న్యాయపీఠంపై ఉన్న న్యాయమూర్తికే అన్యాయం జరిగింది. ఆమె తన గోడును వెళ్లబోసుకుంటే ఉన్నత న్యాయస్థానాలు పట్టించుకోలేదు. దీంతో తనకు చావే శరణ్యమని భావించిన ఆమె.. ఆత్మహత్యకు అనుమతి కోరుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి బహిరంగ లేఖ రాశారు. ఈ లేఖ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అటు, సీజేఐ కూడా తీవ్రంగా స్పందించి, తక్షణమే నివేదిక ఇవ్వాలన్నారు. పని ప్రదేశంలో సీనియర్ల నుంచి లైంగిక వేధింపులు ఎదుర్కొంటున్నానని, తనను ఆత్మహత్యకు అనుమతించాలని కోరుతూ ఓ మహిళా న్యాయమూర్తి.. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి బహిరంగంగా లేఖ రాయడం కలకలం రేగుతోంది. ఉత్తర్ ప్రదేశ్‌లో జరిగిన ఈ ఘటనపై సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ తీవ్రంగా స్పందించారు. తక్షణమే ఈ వ్యవహారంపై నివేదికను అందజేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. బాధిత న్యాయమూర్తి రాసిన లేఖ సోషల్ మీడియాలో ప్రస్తుతం వైరల్ అవుతోంది. యూపీలోని బాందా జిల్లాలో విధులు నిర్వర్తిస్తున్న ఓ మహిళా సివిల్ జడ్జి తన లేఖలో 'సామాన్యులకు న్యాయం చేసేందుకు న్యాయ వృత్తిలో చేరిన నేను.. ఇప్పుడు అదే న్యాయం కోసం ప్రతి తలుపు తట్టాల్సి వస్తోంది.. గత కొన్ని నెలలుగా జిల్లా న్యాయమూర్తి, ఆయన అనుచరులు నాపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారు. నన్ను పురుగు కంటే హీనంగా చూస్తున్నారు. రాత్రి పూట జిల్లా న్యాయమూర్తిని ఒంటరిగా కలవమంటున్నారు.. దీనిపై ఫిర్యాదు చేసినా పట్టించుకున్న పాపాన లేదు' అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

'లైంగిక వేధింపుల అంశాన్ని ఈ ఏడాది జులైలో హైకోర్టు అంతర్గత ఫిర్యాదుల కమిటీ దృష్టికి తీసుకెళ్లాను. కానీ, ఎలాంటి ఉపయోగం లేదు. ఈ కేసులో సాక్షులు ఆ జిల్లా న్యాయమూర్తి కింద పనిచేసేవారే.. వాళ్లు తమ బాస్‌కు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పగలరని నేను ఎలా నమ్మగలను? అందుకే దర్యాప్తు పూర్తయ్యేంత వరకు సదరు న్యాయమూర్తిని బదిలీ చేయాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ వేశా. కానీ, సెకన్ల వ్యవధిలో నా అభ్యర్థనను తిరస్కరించారు. ఏడాదిన్నరగా నేనో జీవచ్ఛవంలా బతుకుతున్నా.. బతికుండి ప్రయోజనం లేదు.. గౌరవప్రదంగా చనిపోయేందుకు నాకు అనుమతినివ్వండి' అంటూ ఆమె వాపోయారు.

ఈ లేఖ సోషల్ మీడియాలో వైరల్ కావడంతో సీజేఐ దృష్టికి వచ్చింది. దీనిపై స్పందించిన జస్టిస్ చంద్రచూడ్ చర్యలు చేపట్టారు. తక్షణమే తనకు నివేదిక సమర్పించాలని సుప్రీంకోర్టు సెక్రటరీ జనరల్ అతుల్ ఎం కుర్హేకర్‌ను ఆదేశించారు. దీంతో ఆ మహిళా జడ్జ్ ఫిర్యాదు, దానిపై విచారణకు సంబంధించిన మొత్తం వివరాలను సమర్పించాలని అలహాబాద్ హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్‌కు కుర్హేకర్ లేఖ రాశారు. ఈ బహిరంగ లేఖను హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి దృష్టికి తీసుకెళ్లినట్లు గురువారం రాత్రి సెక్రటరీ జనరల్ ఫోన్‌లో సమాచారం అందించారు. ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. న్యాయమూర్తికే ఇలా జరిగితే.. సామాన్యుల పరిస్థితి ఏంటని మండిపడుతున్నారు.

# 14 దేశాల జాతీయ అవార్డులు అందుకున్న విశ్వగురు!

ప్రధాని నరేంద్ర మోదీ ఛరిష్మా, ఖ్యాతి, ఆయన ఫాలోయింగ్ గురించి కొత్తగా చెప్పాల్సిన పని లేదు. కేవలం మన దేశంలోనే కాకుండా ప్రపంచంలోని అన్ని దేశాల్లో కూడా ప్రధాని నరేంద్ర మోదీ పేరు మారుమోగిపోతూ ఉంటుంది. ఈ క్రమంలోనే ఎన్నో దేశాలు ప్రధాని మోదీని అవార్డులతో సన్మానించాయి. ఈ క్రమంలోనే ఈ పదేళ్లలో 14 దేశాలు జాతీయ అవార్డులు అందుకున్నట్లు తాజాగా కేంద్రం వెల్లడించింది.

నరేంద్ర మోదీ. ఇప్పుడు ఈ పేరు వింటే కేవలం భారత దేశంలోనే కాదు ప్రపంచ దేశాల్లో కూడా ఒక బ్రాండ్. 2014 లో తొలిసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన నరేంద్ర మోదీ.. ఆ తర్వాత జరిగిన 2019 ఎన్నికల్లో మరోసారి గెలిచి రెండోసారి ప్రధానిగా ఎన్నికయ్యారు. ఇప్పుడు 2024 సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించి హ్యాట్రిక్ కొట్టాలని అటు నరేంద్ర మోదీ, ఇటు బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి ఎదురుచూస్తున్నారు. అయితే ప్రధానిగా పాలన సాగించిన ఈ 10 ఏళ్లలో భారత్‌లోనే కాకుండా అంతర్జాతీయంగా కూడా ఎంతో ఖ్యాతిని గడించారు. ఈ క్రమంలోనే చాలా దేశాలు తమ దేశ అత్యున్నత జాతీయ పురస్కారాలను ప్రధాని నరేంద్ర మోదీకి బహూకరించాయి. ద్వైపాక్షిక, ప్రాంతీయ, గ్లోబల్‌తో సహా వివిధ స్థాయిల్లో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వానికి గుర్తింపుగా వివిధ దేశాలు ఆయనకు అత్యున్నత జాతీయ అవార్డులను అందుకున్నారు. 2014 లో ప్రధాని నరేంద్ర మోదీ బాధ్యతలు స్వీకరించి నప్పటి నుంచి 14 దేశాల అత్యున్నత జాతీయ అవార్డులను అందుకున్నారని కేంద్ర ప్రభుత్వం రాజ్యసభకు వెల్లడించింది. విదేశాంగ శాఖ సహాయమంత్రి వి మురళీధరన్ ఒక ప్రశ్నకు సమాధానమి చ్చారు. 2018లో ఐక్యరాజ్యస మితి అత్యున్నత పర్యావరణ అవార్డును ప్రధాని మోదీ అందుకున్నారని మురళీధరన్ వెల్లడించారు. ఇక భారత ప్రధానికి వివిధ దేశాలు అత్యున్నత పురస్కారాలను అందిం చడం అనేది ద్వైపాక్షిక, ప్రాంతీయ, ప్రపంచ స్థాయిలో నరేంద్ర మోదీ చూపించిన రాజనీ తిజ్ఞత, నాయకత్వానికి స్పష్టమైన గుర్తింపు అని పేర్కొన్నారు. ఇది అంతర్జాతీయ వేదికపై గ్లోబల్ సౌత్‌కు మద్దతివ్వడం.. ప్రపంచం ఎదుర్కొంటున్న సమస్యలను చేరుకోవడంతో సహా ప్రధానమంత్రి నాయకత్వంలో భారత్ గుర్తింపును ప్రతిబింబిస్తుందని కేంద్ర మంత్రి వి మురళీధరన్ తెలిపారు.



2014 లో అధికారంలోకి వచ్చిన తర్వాత నరేంద్రమోదీ అందుకున్న అవార్డులు- ఇచ్చిన దేశాలు.. 2016 లో ఆఫ్ఘనిస్తాన్ స్టేట్ ఆర్డర్ ఆఫ్ ఘాజీ అమీర్ అమానుల్లా ఖాన్ అవార్డు 2018 ఫిబ్రవరిలో పాలస్తీనా నుంచి గ్రాండ్ కాలర్ పాలస్తీనా.. 2018 అక్టోబర్లో ఐక్యరాజ్యసమితి నుంచి యూఎన్ ఛాంపియన్ ఆఫ్ ది ఎర్త్ అవార్డు.. 2019 ఏప్రిల్‌లో యూఏఈ నుంచి ఆర్డర్ ఆఫ్ జాయెద్ 2019 ఏప్రిల్‌లో రష్యా నుంచి ఆర్డర్ ఆఫ్ సెయింట్ ఆండ్రూ.. 2019 జూన్‌లో మాల్దీవులు నుంచి ఆర్డర్ ఆఫ్ ది డిస్టింగ్విష్డ్ రూల్ ఆఫ్ ఇజుద్దీన్.. 2019 ఆగస్ట్‌లో బహ్రెయిన్ నుంచి కింగ్ హమద్ ఆర్డర్ ఆఫ్ ది రినైసెన్స్.. 2020 డిసెంబర్‌లో సంయుక్త రాష్ట్రాలు నుంచి లెజియన్ ఆఫ్ మెరిట్ 2021 డిసెంబర్‌లో భూటాన్ నుంచి ఆర్డర్ ఆఫ్ ది డ్రాగన్ కింగ్.. 023 మేలో ఫిజీ నుంచి ఆర్డర్ ఆఫ్ ఫిజీ.. 2023 మేలో పాపువా న్యూ గినియా నుంచి ఆర్డర్ ఆఫ్ లోగోహు.. 2023 జూన్‌లో ఈజిప్ట్ నుంచి ఆర్డర్ ఆఫ్ ది నైలు.. 2023 జూలైలో ఫ్రాన్స్ నుంచి గ్రాండ్ క్రాస్ ఆఫ్ ది లెజియన్ ఆఫ్ ఆనర్.. 2023 ఆగస్ట్‌లో గ్రీస్ నుంచి గ్రాండ్ క్రాస్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ఆనర్

# నిందితులను మళ్లీ పార్లమెంటుకు తీసుకురానున్న పోలీసులు

అత్యంత కట్టుదిట్టమైన భద్రతా వలయంలో ఉండే పార్లమెంటులోకి దుండగులు చొరబడటం.. ఏకంగా లోక్‌సభలోకే వెళ్లి స్మోక్ దాడి చేయడం.. దేశవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాం శంగా మారింది. అయితే ఈ ఘటనకు సంబంధించి నిందితులను అరెస్ట్ చేసిన ఢిల్లీ పోలీసులు.. ఈ వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు చేస్తున్నారు. ఈ క్రమంలో జరిగిన భద్రతా వైఫల్యాన్ని సీన్ రీక్రియేషన్ చేయాలని భావిస్తున్నారు.

పార్లమెంటుపై బుధవారం జరిగిన దాడి యావత్ దేశాన్ని తీవ్ర కలవరపాటుకు గురి చేసింది. అత్యంత భద్రత గల పార్లమెంటులోకి చొరబడిన ఆగంతకులు స్మోక్ దాడి చేసి నినాదాలు చేయడంతో తీవ్ర భద్రతా ఉల్లంఘన చోటు చేసుకుంది. ఈ ఘటనలో ఇప్పటివరకు ఆరుగురు నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు విచారణ జరుపుతున్నారు. ఈ కేసు దర్యాప్తులో భాగంగా పార్లమెంటు ఆవరణ, లోక్‌సభలో జరిగిన స్మోక్ దాడిని రీ క్రియేషన్ చేయాలని ఢిల్లీ పోలీసులు యోచిస్తున్నారు. అయితే ఘటన జరిగిన రోజే చేయాలని భావించినా అప్పుడు పార్లమెంటు శీతాకాల సమావేశాలు జరుగుతుండటంతో భద్రత దృష్ట్యా ఆ ప్రయత్నాన్ని విరమించుకున్నారు. అయితే శని, ఆది వారాల్లో పార్లమెంటు సమావేశాలు లేనందున ఆ రోజుల్లో సీన్ రీక్రియేషన్ చేయాలని ఢిల్లీ పోలీసులు భావిస్తున్నారు.

పార్లమెంట్ లోపల, బయట కలర్ స్మోక్ వదిలిన ఘటనకు సంబంధించి.. ఈ దాడికి మాస్టర్ మైండ్‌గా భావిస్తున్న లలిత్ ఝూ సహా ఆరుగురు నిందితులను ఇప్పటికే ఢిల్లీ పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసు దర్యాప్తు సందర్భంగా లలిత్ ఝూను పోలీసులు విచారణ జరుపుతున్నారు. ఇక సాగర్ శర్మ, మనోరంజన్, నీలం కౌర్, అమోల్ షిండే ఢిల్లీ పోలీసుల కస్టడీలో ఉన్నారు. అయితే డిసెంబర్ 13 వ తేదీన పార్లమెంటులో జరిగిన కలర్ స్మోక్ ఘటనను రీక్రియేట్ చేయాలని ఢిల్లీ పోలీసులు యోచిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాలు శుక్రవారం వెల్లడించాయి. లలిత్ ఝూతో పాటు సాగర్ శర్మ, నీలం కౌర్, మనోరంజన్, అమోల్ షిండేలను శని లేదా ఆది వారాల్లో పార్లమెంట్ వద్దకు తీసుకెళ్లి సీన్ రీక్రియేషన్ చేయనున్నట్లు తెలుస్తోంది.

4 అంచెల భద్రత, ఫుల్ బాడీ స్కానర్‌లను తప్పించుకొని నిందితులు కలర్ స్మోక్‌ను లోక్‌సభలోకి ఎలా తీసుకెళ్లరు.. లోక్‌సభలో తమ ప్రణాళికను ఎలా అమలు చేశారనే విషయాలను తెలుసుకునేందుకు ఈ సీన్ రీక్రియేషన్ ఉపయోగపడుతుందని ఢిల్లీ స్పెషల్ సెల్ పోలీసులు పేర్కొన్నారు. అయితే బుధవారమే ఈ సీన్ రీక్రియేషన్ చేపట్టాలని ఢిల్లీ పోలీసులు భావించినప్పటికీ.. సభా కార్యకలాపాలు కొనసాగడం వల్ల అది సాధ్యం కాలేదు. శని, ఆదివారాల్లో పార్లమెంట్ సమావేశాలు లేకపోవ డంతో ఆ రోజుల్లో సీన్ రీక్రియేషన్ చేపట్టాలని పోలీసులు యోచిస్తున్నరు. ఈ సీన్ రీక్రియేష న్‌తో పాటు నిందితుల నుంచి మరిన్ని విష యాలు రాబట్టేందుకు ఢిల్లీ పోలీసులు అన్నిరకాల ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందులో భాగంగానే దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన నిందితులు.. సోషల్ మీడియాలో పరిచయం చేసుకుని.. గురుగ్రామ్‌లో వారు కలుసుకున్న ఫ్లాట్‌కు తీసుకెళ్లనున్నారు. అయితే పార్లమెంటుపై దాడి చేయడానికి ఆ ఫ్లాట్‌లోనే వారు ప్లాన్ రూపొందించినట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. మరోవైపు నిందితులు గత 15 రోజుల్లో ఎవరెవరికి ఫోన్ చేశారన్న జాబితాను కూడా పోలీసులు తయారు చేశారు. ఆ కాంటాక్ట్ లిస్ట్‌లో ఉన్న వారందరికీ ఫోన్లు చేసి విచారించ నున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనకు కుట్ర పన్నింది ఆరుగురేనా.. లేకా వీరి వెనుక ఇంకె వరైనా పెద్ద వ్యక్తులు ఉన్నారా అనే కోణంలోనూ ఢిల్లీ పోలీసుల దర్యాప్తు కొనసాగు తోంది. పార్లమెంటుపై దాడి చేసిన ఘటనలో ముందు ఐదుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఆ తర్వాత ఈ కుట్రకు మాస్టర్ మైండ్ అని భావిస్తున్న ఆరో నిందితుడు లలిత్ ఝూ గురువారం రాత్రి పోలీసుల ఎదుట లొంగిపో యాడు. దీంతో అతడిని పోలీసులు అరెస్టు చేశారు. మరోవైపు పార్లమెంట్‌లో అలజడి సృష్టించిన నలుగురు నిందితులకు ఎన్ఐఏ ప్రత్యేక కోర్టు ఏడు రోజుల కస్టడీ విధించింది.

# వరుస హిట్లతో దూసుకుపోతున్న రష్మిక

కుబేరలో అద్భుత నటన అంటూ నాగ్, చిరుల పొగడ్తలు

నేషనల్ క్రష్ రష్మిక ఈ మధ్య వరుస హిట్స్ కొడుతూ గోల్డెన్ లెగ్‌గా మారింది. ఆమె ఇటీవలి కాలంలో నటించిన అన్ని చిత్రాలు మంచి విజయాలు సాధించాయి. రీసెంట్‌గా వచ్చిన కుబేర చిత్రం కూడా పెద్ద విజయం సాధించింది. కుబేర చిత్రం శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తెరకెక్కగా, ఇందులో ధనుష్, రష్మిక, నాగార్జున ప్రధాన పాత్రలు పోషించారు. జూన్ 20న విడుదలైన ఈ చిత్రం మంచి విజయం సాధించింది. తమిళంలో కంటే తెలుగులోనే ఈ చిత్రం ఎక్కువగా ఆడేస్తోంది. తెలుగు, ఓవర్సీస్‌లో మాత్రం కుబేర దుమ్ముదులిపేస్తోంది. ఇప్పటికే అరవై కోట్లకు పైగా గ్రాస్ సాధించినట్టుగా సమాచారం.కుబేరా' చిత్రం బ్లాక్‌బస్టర్ టాక్ తెచ్చుకోవడంతో తాజాగా సక్సెస్ మీట్ నిర్వహించారు. ఈ సక్సెస్‌మీట్‌కి మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా దర్శకుడు శేఖర్ కమ్ముల, నటులు నాగార్జున, ధనుష్‌లపై చిరంజీవి ప్రశంసల వర్షం కురిపించారు. అయితే ఈ ఈవెంట్‌లో రష్మిక మందన్నపై చిరంజీవి, నాగార్జున చేసిన కామెంట్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. నాగార్జున మాట్లాడుతూ, 'శేఖర్ కమ్ముల ఇచ్చిన ఈ పాత్ర మొదట ఇబ్బందిగా అనిపించినా, నా పెర్ఫార్మెన్స్‌కి మంచి స్పందన రావడంతో చాలా సంతృప్తిగా ఉంది. ఆ క్రెడిట్ పూర్తిగా శేఖర్‌కే చెందుతుంది' అన్నారు. ఇక రష్మిక గురించి మాట్లాడుతూ.. ఆమెను అందరూ నేషనల్ క్రష్ అంటారు, ఇప్పటి నుండి నాకు క్రష్. క్షణక్షణంలో శ్రీదేవి ఎలా కనిపించారో, రష్మిక ఈ సినిమాలో అలా కనిపించింది అని వ్యాఖ్యానించారు. ఆయన మాటలపై రష్మిక ఎంతో సంతోషపడింది. ఇక మెగాస్టార్ చిరంజీవి కూడా రష్మికపై ప్రశంసలు కురిపిస్తూ

' నేను చెప్పాల్సింది నువ్వే చెప్పేశావ్ నాగ్. రష్మిక నేషనల్ క్రష్ మాత్రమే కాదు.. నా క్రష్ కూడా. నీ మొదటి సినిమా ఈవెంట్‌కి కూడా నేనే గెస్ట్‌గా వచ్చాను.


అప్పటి నుంచి నీ అభినయాన్ని గమనిస్తున్నా .

సినిమా సినిమాకి నీ ఇమేజ్ పెరుగుతూనే ఉంది. కుబేరా చిత్రంలో రష్మిక మొదట్లో మోసపోయే సీన్ చూస్తే నాలో సౌందర్యని గుర్తుకు తెచ్చింది. క్లైమాక్స్ ముందు చిన్న పిల్లాడిని చేతిలో పట్టుకున్నప్పుడు నీ యాక్టింగ్ అసాధారణంగా ఉంది. స్క్రీన్ మీద నువ్వు కనిపిస్తే నీ కళ్లకే అట్టిపడిపోతాం. నువ్వు కళ్లతోనే నటించగలవు. నువ్వు నేషనల్ క్రష్ కాదు? ఇంటర్నేషనల్ క్రష్' అంటూ చిరంజీవి రష్మికపై ప్రశంసలు కురిపించారు.






# అతిపెద్ద డిజాస్టర్ మూవీ థగ్‌లైఫ్




ఫెయిల్యూర్ ఆశించలేదు...క్షమించండి ప్రేక్షకులకు మణిరత్నం వినతి భారీ అంచనాల మధ్య థియేటర్లలో అడుగుపెట్టిన అనేక పాన్ ఇండియా సినిమాలు, బాక్సాఫీస్ వద్ద చతికిలపడిన విషయం తెలిసిందే. వాటిలో అత్యంత విఫలమైన సినిమాగా కమల్ హాసన్, మణిరత్నం కాంబినేషన్‌లో వచ్చిన 'థగ్ లైఫ్' నిలిచింది. సుమారు రూ.200 కోట్ల భారీ బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ సినిమా, బాక్సాఫీస్ వద్ద కేవలం పదుల కోట్ల వసూళ్లకే పరిమితమైంది. ఈ ఫెయిల్యూర్‌తో నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు కలిపి రూ.150 కోట్లకు పైగా నష్టాలను ఎదుర్కొన్నారు. ఈ మూవీ జూన్ 5న ప్రపంచ వ్యాప్తంగా 4917 స్క్రీన్లలో విడుదల అయ్యింది. కమల్ హాసన్ అభిమానుల్లో భారీ హైప్ ఉన్నప్పటికీ, మొదటి రోజు వసూళ్లు కేవలం రూ.15.5 కోట్లు మాత్రమే వసూలు అయ్యాయి. ఇక కమల్ హాసన్ తన 70 ఏళ్ల వయసులోనూ శక్తివేల్ పాత్రలో అద్భుతంగా నటించారని విమర్శకులు ప్రశంసించాగా. శింబు కూడా యాక్టింగ్‌లో అస్సలు తగ్గలేదు. కానీ అతని పాత్రకు స్క్రీన్ టైమ్, డెప్త్ లేకపోవడంతో పూర్తిగా ప్రభావం చూపలేకపోయాడు. ఏ.ఆర్. రెహమాన్ మ్యూజిక్, రవి కె. చంద్రన్ సినిమాటోగ్రఫీ, శ్రీకర్ ప్రసాద్ ఎడిటింగ్ వంటి టెక్నికల్ యాస్పెక్ట్స్ ఉన్నా, స్టోరీలో బలం లేకపోవడం వాటన్నింటినీ వెనక్కి నెట్టింది. ఆరు రోజుల్లో సగానికి పైగా స్క్రీన్స్ తగ్గిపోయాయి. థియేటర్లలో ఈ సినిమా ఎనిమిది వారాలు ఆడాలని ప్లాన్ చేసినప్పటికీ, నాలుగు వారాల్లోనే ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్‌లో రిలీజ్ కాబోతుంది. ముఖ్యంగా కర్ణాటకలో రిలీజ్ అవ్వకపోవడం మరో మైనస్. అలా మొత్తంగా 'థగ్ లైఫ్' బాక్సాఫీస్ ఫెయిల్యూర్ నిర్మాతలకు రూ.150 కోట్లకు పైగా నష్టాన్ని మిగిల్చింది.

తన దర్శకత్వంలో వచ్చిన 'థగ్ లైఫ్'ప్రేక్షకుల అంచనాలను అందుకోలేకపోయిందని దర్శకుడు మణిరత్నం ఆవేదన చెందారు. ఈ విషయంలో ఆడియన్స్‌కు క్షమాపణలు చెప్పారు. ప్రేక్షకులు మరో క్లాసిక్‌ను ఆశించారని అన్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో 'థగ్ లైఫ్' మూవీ ఫెయిల్యూర్‌పై స్పందించారు. 'మా ఇద్దరి నుంచి మరో 'నాయకుడు'ను ఆశించిన వారికి నేను చెప్పగలిగేది ఒక్కటే. మమ్మల్ని క్షమించండి. ఆ సినిమా కంటే తక్కువ దాన్ని చేయడం మా ఉద్దేశం కాదు. అలాంటి ఆలోచన మాకెప్పుడూ లేదు. అలా ఎలా చేయాలనుకుంటాం. మేం పూర్తిగా భిన్నమైనదాన్ని అందించాలనుకున్నాం. ఎక్కువ అంచనా వేయడంతో మేం అనుకోని ఫలితాన్ని అందుకున్నాం. మేము అందించిన దానికంటే ఆడియన్స్ భిన్నంగా కోరుకున్నారని అర్థం చేసుకున్నా' అని మణిరత్నం అన్నారు. వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన 'నాయకుడు' అప్పట్లో సంచలనం సృష్టించింది. దాదాపు 37 ఏళ్ల తర్వాత వీరిద్దరి కాంబోలో తెరకెక్కిన చిత్రమే 'థగ్ లైఫ్'.

# చిత్ర పరిశ్రమకు ధైర్యాన్ని ఇచ్చినశేఖర్ కమ్ముల

సక్సెస్ మీట్‌లో చిరంజీవి ప్రశంసలు

'ప్రేక్షకుల్ని థియేటర్లకు రప్పించడం కష్టమైన ఈరోజుల్లో.. 'కుబేర' లాంటి కథా బలమున్న ఎమోషనల్ సినిమాతో చిత్ర పరిశ్రమకు గొప్ప ధైర్యాన్ని, భరోసాని అందించారు దర్శకుడు శేఖర్ కమ్ముల' అని కథానాయకుడు చిరంజీవి అన్నారు. ధనుష్, నాగార్జున, రష్మిక ప్రధాన పాత్రధారులుగా శేఖర్ కమ్ముల తెరకెక్కించిన చిత్రమే 'కుబేర'. ఇటీవల విడుదలైన నేపథ్యంలో ఆదివారం రాత్రి హైదరాబాద్‌లో సక్సెస్‌మీట్ ఏర్పాటు చేశారు. దీనికి చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ఈ చిత్రంలో నా మనసుకు హత్తుకున్న పాత్ర దేవానే. ఓ స్టార్ ఇమేజ్ ఉండి ఇలాంటి భిన్నమైన పాత్రలు చేయగల ఒకే ఒక్క నటుడు భారతీయ చిత్రసీమలో ధనుష్ మాత్రమే. శేఖర్ కేవలం తనని దృష్టిలో పెట్టుకునే ఈ కథ సిద్ధం చేసుకున్నాడేమో అనిపిస్తుంది. ఒకవేళ ఇలాంటి పాత్రను నన్ను చేయమన్నా నా వల్ల అయ్యేది కాదేమో. ఈ దేవా పాత్రను ధనుష్ అంత సహజంగా ఇంకెవ్వరూ చేయలేరు. ఈ సినిమాతో ఆయన కచ్చితంగా మరో జాతీయ అవార్డు అందుకుంటారని నమ్ముతున్నా. శేఖర్ కమ్ముల ఈ 25ఏళ్లలో తాను అనుకున్న కథలు, పాత్రలతో పది లోపే చిత్రాలే చేశారు.

కానీ, వాటినే ఒక్కో ఆణిముత్యంగా చేసుకుంటూ ప్రేక్షకుల మదిలో సుస్థిర స్థానాన్ని ఏర్పరచుకున్నారు. ఈ సినిమాతో నాగార్జునకు ఓ కొత్త దారి తెరుచుకున్నట్లయింది. తనకి ఇక నుంచి ఇలాంటి వైవిధ్యభరితమైన పాత్రలు మరిన్ని వస్తాయి. నేను కూడా తన పంథాలోనే సమంగా ముందుకొచ్చేస్తానని నమ్ముతున్నా. ఈ సినిమాతో రష్మిక నేషనల్ క్రష్ నుంచి ఇంటర్నేషనల్ క్రష్‌గా మారిపోయింది. నటుడు ధనుష్ మాట్లాడుతూ.. 'ఇది నాకు ఆ మహాదేవుడు ఇచ్చిన సినిమా. యాక్షన్ చిత్రాలకు తప్ప ఇలాంటి సినిమాల కోసం ప్రేక్షకులు థియేటర్లకు రావట్లేదనే అపోహను ఈ 'కుబేర'తో పటాపంచలు చేశారు దర్శకుడు శేఖర్ కమ్ముల' అన్నారు.

'ఈ చిత్రానికి ప్రేక్షకులు తమ మదిలో గొప్ప స్థానమిచ్చారు. ఇలాంటి సినిమాలు మరిన్ని తీయడానికి నాకు కావాల్సినంత ధైర్యాన్నిచ్చారు' అన్నారు దర్శకుడు శేఖర్ కమ్ముల. 'ఇది పూర్తిగా శేఖర్ కమ్ముల సినిమా. ఇందులో నేను, ధనుష్, రష్మిక.. ప్రతి ఒక్కరం పాత్రలమే' అన్నారు హీరో నాగార్జున. ఈ కార్యక్రమంలో రష్మిక, సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్‌మోహన్ రావు, జాన్వి నారంగ్, దేవిశ్రీ ప్రసాద్, తోట తరణి, నికేత్ బొమ్మి, చైతన్య పింగళి, భాస్కర






# సితారే జమీన్ పర్..ఓ మంచి సినిమా



ఎక్స్ వేదికగా మహేశ్‌బాబు ప్రశంసలుఆమిర్ ఖాన్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన చిత్రం 'సితారే జమీన్ పర్' ఇటీవల ప్రేక్షకుల ముందుకువచ్చి ఈ అందరి హృదయాలను కదిలించేస్తోంది. ఇప్పటికే నెట్టింట ప్రశంసలు అందుకున్న ఈ సినిమాకు మహేశ్ బాబు కూడా ఫిదా అయ్యారు. ఎక్స్ వేదికగా దీనిపై పోస్ట్ పెట్టారు. 'అద్భుతమైన సినిమా. ఆమిర్ ఖాన్ ఇతర క్లాసిక్ సినిమాల్లాగానే 'సితారే జమీన్ పర్' కూడా మిమ్మల్ని నవ్విస్తుంది, ఏడిపిస్తుంది, చప్పట్లు కొట్టేలా చేస్తుంది. 'సితారే జమీన్ పర్' చూశాక కచ్చితంగా చిరునవ్వుతో బయటకు వస్తారు' అంటూ చిత్రబృందాన్ని అభినందించారు. ఈనెల 20న ప్రేక్షకుల ముందుకువచ్చిన 'సితారే జమీన్ పర్' సామాన్యుల నుంచి సెలబ్రిటీల వరకూ అందరి మనసులను దోచుకుంటోంది.




# దేవిశ్రీప్రసాద్ వ్యాఖ్యల దుమారం



టాలీవుడ్‌లో ఉన్నది ఉన్నట్లు బయటకు మాట్లాడే వ్యక్తుల్లో సంగీత దర్శకుడు దేవిశ్రీప్రసాద్ ఒకరు. తన వర్క్ గురించి, లేదా సినిమాకి సంబంధించిన ఏదైనా విషయంలో. దర్శక నిర్మాతలు మాట్లాడిన మాటలు నచ్చకపోతే.. సినిమా వేదికపైనే వారికి నిరభ్యంతరంగా సమాధానమిస్తాడు. అలాంటి దేవిశ్రీప్రసాద్ తాజాగా రెమ్యూనరేషన్ గురించి చేసిన హాట్ టాపిక్ గా మారాయి. జూన్ 20న విడుదలైన 'కుబేర' మూవీ మంచి కలెక్షన్లు సాధించగా, ఈ సందర్భంగా జరిగిన సక్సెస్ మీట్ లో చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ ఈవెంట్‌లో దేవిశ్రీ ప్రసాద్ చేసిన కామెంట్లు విపరీతంగా వైరల్ అవుతున్నాయి. 'కుబేర నిర్మాత సునీల్ నారంగ్ గారు నా రెమ్యూనరేషన్ పూర్తిగా సినిమా విడుదలకు ముందే క్లియర్ చేశారు. సినిమా బ్లాక్ బస్టర్ అయింది. టైం కి పేమెంట్ కూడా వచ్చేసింది. మ్యూజిక్ బాగుందని పొగిడారు కూడా. అంతకంటే ఇంకేం కావాలి?' అని ఆనందం వ్యక్తం చేశారు. ఇకపోతే

'పేమెంట్ ఇస్తానని బాకీ పెట్టడం కంటే, మాట్లాడతానని బాకీ పెట్టడం మంచిదే' అని వ్యాఖ్యానించారు. ఇక ఈ మాటలు వినగానే అందరికీ అనుమానాలు మొదలయ్యాయి. పేమెంట్ బాకీ పెట్టిన వారు ఎవరు? ఆయన మాటలు పరోక్షంగా మైత్రి మూవీ మేకర్స్ గురించా.. అనే చర్చ మొదలైంది. ఎందుకంటే 'పుష్ప 2' సమయంలో దేవిశ్రీ,మైత్రి మధ్య కొంత దూరం ఏర్పడినట్లు టాక్ వినిపించింది. ఆ నేపథ్యంలో ఇప్పుడు ఆ-ఖాఖ చేసిన వ్యాఖ్యలు పరోక్షంగా అల్లు అర్జున్-సుకుమార్ టీమ్‌కి సంకేతంగా అనిపిస్తున్నాయి. అయితే, ఆయన స్పష్టంగా ఎవరి పేరు చెప్పలేదు. కానీ టాలీవుడ్ వర్గాల్లో మాత్రం ఈ కామెంట్స్ ఊపందుకున్నాయి.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,